ప్రతి అక్షరం ప్రజల కోసం

www.prajapaksham.in

ప్రజాపక్షం

సిటీ

సంపుటి 29, సంచిక: 121 | మంగళవారం | 20-10-2026 | హైదరాబాద్ Published from: **Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar** పేజీలు: 20 | వెల రూ. 5.00

ప్రజాపక్షం దినపత్రిక
యాజమాన్యానికి,
ఉద్యోగస్తులకు, పాఠకులకు

8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మరియు

చెడుపై మంచి.. అధర్మంపై ధర్మం సాధించిన
విజయానికి ప్రతీక విజయదశమి.
మీ జీవితాల్లో సుఖసంతోషాలు,
విజయాలు నిండాలని కోరుకుంటూ..

దసరా శుభాకాంక్షలు

VARKS ENGINEERS PVT. LTD.
Visista,3rd -floor,Lumbini Avenue,
Gachibowli, Hyderabad

న్యాయం ఆలస్యమైతే స్వేచ్ఛకు సంకెళ్లే!

ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత స్వేచ్ఛకు ఉన్న విలువను కొలవాలంటే, నేరం రుజువు కాకముందే ఒక వ్యక్తి ఎంతకాలం జైలులో గడపాల్సి వస్తోందో చూడాలి. నేరాన్ని నిరూపించాల్సిన వ్యవస్థే, తన జాప్యంతో నిందితుడికి శిక్ష విధిస్తే అది న్యాయమెలా అవుతుంది? అరెస్టు చట్టబద్ధమైనదా? కాదా? అన్న దానితోపాటు, నిర్బంధం ఎంతకాలం కొనసాగాలి, బెయిల్ ప్రక్రియ ఎందుకు ఆలస్యమవుతోంది అనే ప్రశ్నలకూ సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా అరెస్టు ఈ చర్చకు తాజా ఉదాహరణ. జంతర్ మంతర్‌ను నిరసనల కోసం కేటాయించిన స్థలంగా కొనసాగించకూడదనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, తాళం వేసిన గేట్లు ఎక్కి లోపలికి ప్రవేశించారనే ఆరోపణలతో వారిని ఈనెల 13న అదుపులోకి తీసుకున్నారు. మరుసటి రోజు ఐదు రోజుల న్యాయ నిర్బంధానికి పంపారు. తాము జాతీయ జెండాను ఎగురవేసి నినాదాలు చేశామని వారు చెబుతున్నారు. తమ నేతల విడుదలను అధికారులు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారన్నది సిజెపి ఆరోపణ. బెయిల్ హామీదారుల పత్రాలను అస్పష్టమైన కారణాలతో తిరస్కరించారని, విచారణలు ఆలస్యమయ్యాయని, మేజిస్ట్రేట్‌కు వచ్చినట్లు చెబుతున్న బెదిరింపు సందేశం అసలు అంశాన్ని పక్కదారి పట్టించేందుకు ఉపయోగపడుతున్నదన్న విమర్శలున్నాయి. ఈ బెదిరింపులపై పోలీసులు గుర్తుతెలియని వ్యక్తులపై నాన్‌కాగ్నిజబుల్ రిపోర్టు నమోదు చేసినట్లు సమాచారం. ఈ ఆరోపణలు నిర్ధారిత వాస్తవాలు కావు. వాటి నిజానిజాలను న్యాయస్థానమే తేల్చాలి. అయితే, ఈ ఘటన లేవనెత్తుతున్న విస్తృతమైన సమస్యను విస్మరించలేం. బెయిల్ ప్రక్రియలో జాప్యానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమా, చట్టపరమైన అడ్డంకులున్నాయా, లేక వ్యవస్థాగత లోపాలే సమస్యను జటిలం చేస్తున్నాయా అన్నది నిష్పాక్షికంగా పరిశీలించాలి. భారత రాజ్యాంగంలోని 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కల్పిస్తుంది. 22వ అధికరణం అరెస్టు, నిర్బంధానికి సంబంధించిన ముఖ్యమైన హక్కులను నిర్దేశిస్తుంది. నేరం నిరూపించేవరకు నిర్దోషిగా పరిగణించాలనే న్యాయసూత్రం ఈ రాజ్యాంగ విలువలకు అనుగుణమైనది. అయితే, ఈ సూత్రం ప్రతి సందర్భంలో బెయిల్ ఇవ్వాలనే అర్థం కాదు. నేర తీవ్రత, సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశం, పరారయ్యే ప్రమాదం వంటి అంశాలను కోర్టులు పరిగణనలోకి తీసుకోవాలి. కానీ నిర్బంధం అవసరానికి మించి కొనసాగితే, అది విచారణకు ముందే శిక్షగా మారుతుంది. ముఖ్యంగా, కేసు విచారణ ప్రారంభం కాకుండానే నిందితులు సంవత్సరాల తరబడి జైలులో ఉండాల్సి రావడం న్యాయవ్యవస్థ పనితీరుపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతుంది. మూడేళ్లు, నాలుగేళ్లు జైలులో గడిపిన తరువాత తగిన ఆధారాలు లేవని కోర్టు విడుదల చేసిన సంఘటనలు ఎన్నో. అలాంటి బాధితులు కోల్పోయిన జీవితాన్ని ఎవరు తిరిగి ఇస్తారు? ఉద్యోగం, ఆదాయం, కుటుంబంతో గడపాల్సిన సమయం, సామాజిక గౌరవం వీటికి జరిగిన నష్టాన్ని ఎలా పూడుస్తారు? బెయిల్‌పై విడుదల కావడం నిర్దోషిగా తేలినట్లుకాదు. అయితే, ఆ మాత్రం న్యాయం కూడా ఆలస్యం కావడానికి కారణాలు కోకొల్లలు. అధికారుల అలసత్వం, దర్యాప్తులో నిర్లక్ష్యం, అభియోగపత్రాలు దాఖలు చేయడంలో ఆలస్యం, ప్రభుత్వ న్యాయవాదుల గైర్హాజరు, హామీదారుల ధ్రువీకరణలో అడ్డంకులు, కోర్టుల్లో ఖాళీలు, న్యాయమూర్తులపై పని భారం, పడేపదే వాయిదాలు ఇవన్నీ కలిసి న్యాయప్రక్రియను ఆలస్యం చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో రాజకీయ జోక్యం ఉందనే ఆరోపణలూ వస్తున్నాయి. అధికారాన్ని ప్రశ్నించే వ్యక్తులపై చట్టాన్ని ఎంపిక చేసి ప్రయోగిస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో ఏర్పడితే, రాజ్యాంగ సంస్థల విశ్వసనీయత దెబ్బతింటుంది. ప్రతి జాప్యాన్నీ రాజకీయ కుట్రగా భావించడం సరికాదు. కానీ పరిపాలనా వైఫల్యాల వెనుక ఉద్దేశపూర్వక అడ్డంకులున్నాయనే ఆరోపణలను పరిశీలించకుండా వదిలేయడమూ తగదు. మేజిస్ట్రేట్‌కు బెదిరింపు సందేశం వచ్చినట్లు ఆరోపణ ఉంటే, దానిపై చట్టప్రకారం దర్యాప్తు జరగాలి. న్యాయాధికారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. అయితే ఆ వ్యవహారం మరో కేసులో బెయిల్ విచారణను అనవసరంగా నిలిపివేయడానికి కారణం కాకూడదు. ఒక అంశంపై దర్యాప్తు, మరో అంశంపై న్యాయప్రక్రియ సమాంతరంగా సాగేందుకు వీలుండాలి. పత్రాలను తిరస్కరిస్తే స్పష్టమైన కారణాలు నమోదు చేయాలి. విచారణ వాయిదా పడితే దానికి సమర్థన ఉండాలి. పారదర్శకత, జవాబుదారీతనం ఉంటేనే అధికార దుర్వినియోగంపై అనుమానాలకు ఆస్కారం తగ్గుతుంది. అదే విధంగా, విచారణకు ముందే దీర్ఘకాలంగా జైలులో ఉన్నవారి కేసులను దేశవ్యాప్తంగా సమీక్షించాలి. నేర స్వభావం, నిర్బంధ కాలం, విచారణ పురోగతి, బెయిల్ అర్హతలను పరిశీలించి, చట్టపరంగా విడుదలకు అర్హులైన వారికి సత్వర ఉపశమనం కల్పించాలి. అవసరమైతే ప్రత్యేక బెయిల్ బెంచ్‌లు లేదా విచారణ రోజులను పెంచాలి. బెయిల్ మంజూరైన తరువాత విడుదల ప్రక్రియలో జాప్యాన్ని అరికట్టాలి. హామీదారుల ధ్రువీకరణ, పత్రాల పరిశీలనకు స్పష్టమైన కాలపరిమితులు విధించాలి. నిందితుడి ఆర్థిక పరిస్థితికి మించిన పూచీకత్తులు కోరడం వల్ల పేదలకు బెయిల్ అందని ద్రాక్షగా మారకూడదు. సిజెపి నేతల విషయంలో ఎవరి వాదన సరైనదో న్యాయస్థానమే నిర్ణయించాలి. కానీ ఈ వివాదాన్ని ఒక పార్టీకి, ఇద్దరు నేతలకు మాత్రమే పరిమితం చేయకూడదు. రాజకీయ అనుబంధం, ఆర్థిక స్థితి, సామాజిక హోదా, అధికారాన్ని ప్రశ్నించే స్వభావం వంటి అంశాల ప్రాతిపదికగా, వ్యక్తికి లభించాల్సిన న్యాయ రక్షణను నిర్ధారించడానికి వీల్లేదు. న్యాయం అందించడంలో జాప్యం జరిగిన ప్రతిసారీ, ఒక వ్యక్తి స్వేచ్ఛతోపాటు న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసమూ దెబ్బతింటుంది. అందుకే దీర్ఘకాల నిర్బంధ కేసుల సమీక్ష, వేగవంతమైన బెయిల్ ప్రక్రియ, కోర్టుల సామర్థ్య విస్తరణ, అధికారుల జవాబుదారీతనం వంటి సంస్కరణలు యుద్ధప్రాతిపదికన అమలు కావాలి. నేరాన్ని నిరూపించడమే న్యాయవ్యవస్థ లక్ష్యం కావాలి. నిర్బంధాన్ని కొనసాగించడం కాకుండా, విచారణకు ముందు నిర్బంధం అవసరానికి, చట్టానికి, సముచిత కాలపరిమితికి లోబడి ఉండాలి. ఒక వ్యక్తి స్వేచ్ఛను అనవసరంగా హరించిన ప్రతి రోజు అతని జీవితానికే కాదు, రాజ్యాంగ విలువలకూ నష్టం. ఆ నష్టాన్ని నివారించడం ప్రభుత్వానికీ, న్యాయవ్యవస్థకీ, ప్రజాస్వామ్య సమాజానికీ సంబంధించిన విషయం. బెయిల్ దరఖాస్తు నుంచి పూచీకత్తుల సమర్పణ వరకు ఎదురయ్యే అడ్డంకులను కింది స్థాయి న్యాయ సేవాధికార సంస్థలు గుర్తించి పరిష్కరించాలి. ఉద్దేశపూర్వకంగా నిర్బంధాన్ని పొడిగించినట్లు నిరూపితమైతే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలి. అక్రమ నిర్బంధం వల్ల తీవ్రమైన నష్టం జరిగిన సందర్భాల్లో పరిహారం అందించే విధానాలను కూడా సమర్థంగా అమలు చేయాలి. అప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుంది. రాజ్యాంగ వ్యవస్థలపై నమ్మకం పెరుగుతుంది.

కక్షపూరితంగా విపక్షాల ఓట్ల తొలగింపు

ఎన్నికల్లో గెలిచేందుకు బిజెపి కుట్రపూరితంగా ఓటర్ల జాబితాను తారుమారు చేస్తోంది. దొంగ ఓట్లను చేర్పించడంతోపాటు ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్లను తొలగిస్తోంది. పోలింగ్ బూత్‌ల వద్ద పార్టీ కార్యకర్తలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఏవైనా అవకతవకలు గుర్తిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలి. ఇటీవలే వేల కోట్లు ఖర్చుపెట్టి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పూర్తిచేసిన తర్వాత మళ్లీ ఇప్పుడు ఎస్ఎస్ఆర్ అవసరం ఏమొచ్చింది. ఇది కేవలం బిజెపికి అనుకూలంగా జాబితాను మార్చేందుకే...

– ఎస్‌పి అధినేత అఖిలేశ్ యాదవ్

ఫ్రాన్స్ ఎన్నికలపై విద్యార్థి నిరసనల ప్రభావం

డెన్నిస్ బ్రోయి

ఫ్రాన్స్‌లోని రెండవ అతిపెద్ద, అత్యంత వైవిధ్యభరిత మైన నగరమైన సెయింట్ డెన్నిస్‌ను కేంద్రంగా చేసుకుని జరుగుతున్న పాఠశాల విద్యార్థుల నిరసన రోజురోజుకూ వేడెక్కుతుండడంతో పాటు, మొదట్లో వేసిన పాశ్చాత్య కార్పొరేట్ మీడియా, కొన్నిసార్లు తమ వైఖరిని సరిదిద్దుకోవలసి వచ్చేలా ఒత్తిడి తెస్తోంది.

కొత్త బ్యారక్‌లలోకి దూసుకెళ్తున్న విద్యార్థుల బృందాలను, వారి పాఠశాలల చుట్టూ దిగ్బంధనాలను చిత్రీకరించడానికి బదులుగా, 'ది న్యూయార్క్ టైమ్స్' మొదట్లో ఈ సమీకరణకు చిహ్నంగా మండుతున్న చెత్త బుట్ట వీడియోను ఉత్సాహంగా ప్రచురించింది. తద్వారా నిరసనకారులను హింసాత్మక ఉగ్రవాదులుగా ఆపాదించింది.

సెకండరీ పాఠశాలల్లో మొదలైన ఈ నిరసనలు ఇప్పుడు విశ్వవిద్యాలయాలకు కూడా వ్యాపించాయి. ఇవి కేవలం విద్యార్థులనే కాకుండా, యూనియన్‌లు, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు, తాతలు, నానమ్మ, అమ్మమ్మలను కూడా చుట్టుముట్టాయి. వీరందరూ కేవలం నిరసనలకు మద్దతు ఇవ్వడానికే కాకుండా, అసలైన ఉగ్రవాదులైన ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ పోలీసుల నుంచి తమ పిల్లలను, మనమలను కాపాడుకోవడానికి కూడా ముందుకు వచ్చారు. విద్యార్థులు ఏమి కోరుకుంటున్నారో, దేనికి ప్రతిస్పందిస్తున్నారో అనే విషయాలను అంతటా కనిపిస్తున్న బ్యానర్లు తెలియజేస్తున్నాయి. పదవీ విరమణ చేసిన లేదా ఒత్తిడిని తట్టుకోలేని ఉపాధ్యాయుల స్థానంలో కొత్త ఉపాధ్యాయులు రాకపోవడంతో పాఠశాలలు కిటకిట లాడుతున్నాయి. 'పని ఒత్తిడితో అలసిపోయిన కొంతమంది ఉపాధ్యాయుల స్థానంలో మా అమ్మ వస్తోంది, కానీ మా అమ్మ స్థానంలోకి ఎవరు వస్తారు?'. నిధుల కొరత సమస్య పరిష్కారాన్ని ప్రభుత్వం నిరసనకారుల ను అణచివేయడం ద్వారా కాకుండా, ఇతర మార్గాల ద్వారా చూడాలి. 'ఫ్రిక్ నాన్ ఫ్లిక్', అంటే పోలీసులకు కాదు, విద్యకు డబ్బు కావాలి. పారిస్, సెంట్రల్ సిటీ వెలుపల ఉన్నవారికి నిధుల కొరత మరింత తీవ్రంగా ఉండటంతో, ఖర్చుచేసే నిధులలో అసమానతలు కనపడుతున్నాయి.

అమెరికా సామాజిక, కార్పొరేట్ మీడియాలో విస్తృతంగా కనిపిస్తున్న చెత్తను తగలబెడుతున్న దృశ్యాలు... మాక్రాన్ తొమ్మిదేళ్ల పొదుపు బడ్జెట్‌ల తర్వాత నిధుల కొరత కారణంగా తమ భవిష్యత్తును నాశనం చేస్తూ, అదే సమయంలో అత్యంత ధనవంతులకు భారీ పన్ను రాయితీలు కల్పిస్తున్నందుకు విద్యార్థులు చేస్తున్న నిరసనకు ప్రధాన ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.

వాస్తవ నిరసనలకు, వాటిని ప్రసారం చేస్తున్న తీరుకు మధ్య ఉన్న వ్యత్యాసం, అసలు ఫ్రెంచ్ విప్లవాన్ని బూర్జువా మీడియా ఎలా చూసిందో అనే విషయాన్ని కూడా గుర్తు చేస్తుంది. దానిని ప్రజల విముక్తికి చేసిన తొలి ప్రయత్నంగా కాకుండా, 'భయోత్పాతం' అని పిలవ బడిన దానిగా అది దిగజారిపోయినట్లుగా చిత్రీకరించారు. చార్లెస్ డికెన్స్ రచించిన 'ఎ ఎ ఆఫ్ టూ సిటీస్' నవలలో యువ మనసుల్లో బలంగా నాటుకుపోయిన ఈ చిహ్నాలు, నేటి బూర్జువా మీడియాలో మళ్ళీ వినిపిస్తున్నాయి. ఇక్కడ ఆస్తి, చివరికి చెత్తబుట్టలు కూడా పవిత్రమైనవిగా పరిగణించబడుతున్నాయి. మరోవైపు నిరసనకారులు, ఫ్రెంచ్ రచయిత ఫ్రాధూన్ చెప్పిన 'ఆస్తి దొంగతనం' అనే మాటను పునరుద్ఘాటిస్తున్నారు.

నిజానికి, 1789 విప్లవానికి ఆరంభ స్థలమైన బాస్టిల్ వద్ద గతవారం అతిపెద్ద నిరసన జరిగింది. ఇందులో వేలాదిమంది విద్యార్థులు చొరస్తాను ముట్టడించారు.

విప్లవానికి జన్మస్థలమైన ఇక్కడే, విద్యార్థులు 'లే మార్సెయిలీస్' గీతాన్ని ఆలపించి ఈ వారసత్వాన్ని గుర్తించారు. పారిస్ వీధి తిరుగుబాటులో కలవడానికి కార్మిక మిలీషియాలు మార్సెయిల్ నుండి పారిస్‌కు కవాతు చేస్తున్నప్పుడు ఈ గీతాన్ని ఆశువుగా పాడారు.

ట్రంప్ ఈ నిరసనలను కమ్యూనిస్టు, ముస్లిం ప్రేరేపితమైనవిగా అభివర్ణించారు. ఈ రెండు శక్తులే అమెరికాను లోపలి నుంచే కూల్చివేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇది ఒక అద్భుతమైన, ఆశ్చర్యకరమైన చిత్రీకరణ. ఎందుకంటే అమెరికాను లోపలి నుంచి కూల్చివేయగల అసలైన శక్తి, అంటే నిజమైన ఐదవ దళం, ట్రంప్ కుటుంబం, ట్రంపిస్టులు(ట్రంప్‌వాదులు).

ఆ వారంలో నిరసనలు ఒక అప్రతిహత ఉద్యమంగా మారడంతో 'ది టైమ్స్' వాటిని కొంత నిష్పక్షపాతంగా కవర్ చేసింది. కానీ వారి కవరేజీకి పైన, ఫ్రాన్స్ అధిక అప్పుల కారణంగా ఫ్రెంచ్ బాండ్ల ధరల పెరుగుదలను వేగవంతం చేస్తున్నాయని, ప్రభుత్వానికి రుణా లు తీసుకోవడాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయని తెలిపే మరో కథనాన్ని చేర్చింది. ప్రజలు ఏమన్నప్పటికీ, పొదుపు చర్యలు తప్ప మరో మార్గం లేదనేది ఆ కథనంలోని సారాంశం.

వచ్చే ఏప్రిల్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికలలో నేతృత్వం వహించనున్న మారిన్ లూ పెన్ మంగళవారం మధ్యాహ్నం తన సొంత ప్రతిపాదిత బడ్జెట్‌ను ఆవిష్కరించారు. ఇది అత్యంత సంపన్న కార్పొరేషన్‌లకు పూర్తిగా వరాలు ఇచ్చేలా ఉంది. ఎందుకంటే ఆమె ఫ్రెంచ్ ప్రభుత్వం నుంచి సుమారు $154 బిలియన్లు (116.4 బిలియన్‌ల పౌండ్లు) ఆ మొత్తాన్ని తగ్గించాలని ప్రతిపాదించారు.

ఫ్రాన్స్ సామాజిక సేవలను నిర్వహించడానికి అత్యంత సంపన్నులపై 2 శాతం పన్ను విధించాలని తరచుగా ముందుకు తీసుకువచ్చి, అంతే వేగంగా విరమించుకున్న ప్రత్యామ్నాయానికి ఇది విరుద్ధం.

నిరసనకారులలో అధికశాతం మంది సెకండరీ పాఠశాల విద్యార్థులే కావడంతో, తమ ప్రభుత్వం సంపదను పైకి బదిలీ చేయడం వల్ల తలెత్తిన అశాంతిని అణచివేయడానికి మాక్రాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్దిష్ట వ్యూహంపై వారు దృష్టిని సారించారు. ఆ వ్యూహం ఏమిటంటే, భీకరమైన పోలీసు హింసను ప్రయోగించడం.

పేలుడు ధాటికి ఒక 15 ఏళ్ల బాలుడి చేయి తెగిపోగా, 16 ఏళ్ల బాలుడు ఒక కన్ను కోల్పోయాడు. బహుశా ఎల్‌బిడి (లాస్సర్ డి బాల్స్ డి డిఫెన్స్) అనే అల్లర్ల నిరోధక గన్‌తో కొట్టినందుకే ఇలా జరిగి ఉండవచ్చు. 5,000 మందికి పైగా విద్యార్థులను అరెస్ట్ చేశారు. వీరిలో అధికశాతం సెకండరీ పాఠశాల విద్యార్థులే. చాలా మందిని నిర్బంధంలో ఉంచారు. మాక్రాన్ మరో 'ప్రభావవంతమైన ఆవిష్కరణ' పట్ల కూడా విద్యార్థులు అసంతృప్తిగా ఉన్నారు. అది పార్కోర్సప్ అనే పేరుతో ఎలాన్ మస్క్ తరహా కంప్యూటర్ అప్లికేషన్‌ను ఏర్పాటు చేయడం. ఇది ఇప్పుడు విశ్వవిద్యాలయ దరఖాస్తులను నిర్వహిస్తూ, క్రమబద్ధీకరిస్తుందని భావిస్తున్నారు.

విద్యార్థులను చేర్చుకునేందుకు అంగీకరించారా లేదా తిరస్కరించారా అనే విషయాన్ని వారికి తిరిగి తెలియజేయడంలో ఈ వ్యవస్థ నెమ్మదిగా వ్యవహరిస్తోంది. అంతేకాకుండా, అత్యంత సంపన్న, పలుకుబడి గల పాఠశాలల విద్యార్థులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని కూడా దీనిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవస్థలోని అపారదర్శకత వల్ల ఈ సమస్య మరింత తీవ్రమవుతోంది. ఫ్రాన్స్‌లోని ఒక విద్యార్థి జీవిత భవిష్యత్తును నిర్ణయించడంలో అత్యంత కీలకమైన ఈ ఎంపిక ప్రక్రియలో ఎలాంటి ప్రమాణాలను ఉపయోగిస్తారో ఎవరికీ తెలియదు.

ఈ నిరసనలు, అత్యంత ప్రజాదరణ పొందిన వామపక్ష పార్టీ అయిన లా ఫ్రాన్స్ ఎన్‌సూమీజ్ (ఎల్ఎఫ్ఐ) పై కూడా ఆరోపణలకు దారితీశాయి. ఆ పార్టీ, దాని నాయకుడు, అధ్యక్ష అభ్యర్థి అయిన జాన్‌లుక్ మెలాన్‌షోన్ ఈ తిరుగుబాటును ప్రేరేపించారని ఆరోపణలు వచ్చాయి. వచ్చే ఎన్నికల రెండవ రౌండ్‌లో పచ్చి మితవాద పక్షానికి చెందిన లూ పెన్, ఎల్ఎఫ్ఐకి చెందిన మెలాన్‌షోన్‌తో తలపడతారనే భయంతో, మధ్యేవాద, మితవాద పక్షాలలో ఈ ఆరోపణ విస్తృతంగా వ్యాపించింది.

ఈ ఆరోపణను మెలాన్‌షోన్‌కు ఏమాత్రం మిత్రుడు కాని మధ్యేవాద పత్రిక 'లూ మాండ్' కూడా ఖండించింది. దీని మూలాలపై రాసిన ఒక వ్యాసంలో, ఇది ఆకస్మికంగా జరిగిన తిరుగుబాటు అని ఆ పత్రిక పేర్కొంది. నిరసనకారులకు భద్రత కల్పించడంలోనే ఎల్ఎఫ్ఐ కీలక పాత్ర పోషించింది. వచ్చే ఏప్రిల్‌లో ఈ విద్యార్థులలో చాలా మంది ఓటు వేసే వయస్సుకు చేరుకున్నప్పుడు, ఈ పార్టీ గణనీయంగా లబ్ధి పొందవచ్చు.

(సౌజన్యం : మార్నింగ్ స్టార్)

పిల్లల్లో సహితం ఎముకల సంబంధ రుగ్మతలు

నేటి డిజిటల్ యుగంలో పిల్లలు, కౌమార యువతలో అతి సాధారణంగా మస్కులోస్కెలిటల్ అనారోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎముకలు విరగడం, టెండినిటిస్, తుంటి అభివృద్ధి క్షీణత, మస్కులార్ డిస్ట్రోఫీ, ఆస్టియోపొరోసిస్ లాంటి రుగ్మతలు పిల్లల్లో కూడా కనిపించడం ఒక ప్రమాదకర హెచ్చరికగా తీసుకోవాలి. స్థూలకాయ సమస్యలు ఉన్న పిల్లల్లో ఈ రుగ్మతలు మరింత పెరగడం గమనించారు. ప్రతి వెయ్యిమంది పిల్లల్లో ఒక్కరికి ఎముకలు, కీళ్ల సమస్యలు ఉండటం గమనించారు. మస్తిలోస్కెలిటల్ సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు జీవితకాల శాపంగా ఈ రుగ్మతలు మారుతున్నాయి. సరైన సమయంలో చికిత్స అందించని పక్షంలో జీవితాంతం వాటితో బలవంతపు సంసారం చేయాల్సి వస్తుంది.

వరల్డ్ పెడియాట్రిక్ బోన్ అండ్ జాయింట్ డే:

శిశువులు, పిల్లలు, టీనేజ్ యువత బోన్, జాయింట్ ఇన్ఫెక్షన్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ రుగ్మతలు ఉన్న వారిలో 52శాతం ఆర్థరైటిస్, 44 శాతం ఆస్టిసోమైలిటిస్, 16 శాతం సూక్ష్మ జీవులతో సంక్రమించే సమస్యలు, 13 శాతం ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తేలింది. జువెనైల్ ఇడియోపథిక్ ఆర్థరైటిస్ సమస్య పిల్లలను అధికంగా వేధిస్తోంది. ఈ సమస్యతో ఎముకలు, కీళ్ల అభివృద్ధి కుంటుపడుతున్నది. దీనివల్ల వాపులు, కంటి సమస్యలు కూడా రావడం జరగవచ్చు. ఇలాంటి ప్రమాదకర అనారోగ్య సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ఏట 19 అక్టోబర్ రోజు ప్రపంచ పిల్లల ఎముకలు, కీళ్ల దినం (వరల్డ్ పెడియాట్రిక్ బోన్ అండ్ జాయింట్ డే) పాటించడం 2012 నుంచి ఆనవాయితీగా మారింది. ఈ దినోత్సవ వేదికగా దృఢమైన ఎముకలతో ఉజ్వల భవిష్యత్తు (స్ట్రాంగ్ బోన్స్ స్ట్రాంగ్ ఫ్యూచర్) లాంటి ఇతివృత్తంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పిల్లల్లో ఎముకలు, కీళ్ల సంబంధిత రుగ్మతలను నివారించడానికి లేదా తగ్గించడానికి సరైన పోషకాహారం, ప్రతి రోజు శారీరక వ్యాయామం, కూల్ డ్రింక్స్ మానేయడం, ప్రోటీన్ ఆధారిత ఆహారాన్ని తీసుకోవడం, విటమిన్ డి, కెలను అదనంగా ఇవ్వడం, శరీర బరువును నియంత్రించడం లాంటి సరైన జీవనశైలి చర్యలను తీసుకోవాలి.

(19 అక్టోబర్ ప్రపంచ పిల్లల ఎముకలు, కీళ్ల రుగ్మతల దినం సందర్భంగా)

అశోకుని ధమ్మవిజయమే భారత రాజ్యాంగం

భారతీయ సంస్కృతిలో విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ. ఇది అన్యాయంపై న్యాయం, అజ్ఞానంపై జ్ఞానం, అణచివేతపై విముక్తి సాధించిన విజయానికి సంకేతంగా చూస్తారు. అయితే అఖండ భారతదేశాన్ని పరిపాలించిన మౌర్య చక్రవర్తి సామ్రాట్ అశోకుడు. ఆయన కళింగ యుద్ధం అనంతరం బౌద్ధ ధమ్మాన్ని స్వీకరించి, హింసను వీడి ధమ్మవిజయానికి ప్రాధాన్యమిచ్చాడు. ఈ చారిత్రక స్ఫూర్తితో బహుజనులు జరుపుకునే పండగే అశోక విజయదశమి. ఆధునిక భారత చరిత్రలో విజయదశమి రోజున డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగ్‌పూర్ దీక్ష భూమిలో ఐదు లక్షల మంది అనుచరులతో కలిసి బౌద్ధ ధమ్మాన్ని స్వీకరిస్తారు. అందుకే ఈ రోజును 'అశోక విజయదశమి'గా పిలుస్తారు. ఇది భారత సామాజిక చరిత్రలో ఒక మహత్తర పరివర్తనకు సంకేతంగా నిలిచింది.

ఈ ధమ్మవిప్లవం నేడు అట్టడుగు, అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సామాజిక సమానత్వానికి స్ఫూర్తిగా నిలుస్తోంది. బౌద్ధ దర్మం కులం ఆధారంగా మానవ గౌరవాన్ని నిరాకరించే సంప్రదాయ వర్ణాధిపత్య భావజాలానికి ప్రత్యామ్నాయంగా కరుణ, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి భారత రాజ్యాంగ విలువలకు ప్రతీక. రాజ్యాంగ సమానత్వ, ప్రజాస్వామ్య, గణతంత్ర విలువలకు మార్గనిర్దేశాన్ని ఇస్తుంది.

ఈ దేశ చాతుర్వర్ణ వ్యవస్థలో శూద్ర కమ్యూనిటీ రాజు సామ్రాట్ అశోక మహారాజ్. అతడు పాలించిన మౌర్య సామ్రాజ్యం అఖండ భారతదేశంగా వెలుగొందింది. అశోకుని తరువాత ఏ రాజు కూడా అంత విశాలమైన అఖండ భారతాన్ని నిర్మించ నేలేదు. బుద్ధుని ధమ్మ ప్రేరణతో అశోకుడు తన పాలనలో ధర్మం, అహింస, ప్రజా సంక్షేమానికి శ్రీకారం చుట్టాడు. శోకంలేని రాజ్యాన్ని నిర్మించాడు. కళింగ యుద్ధం అనంతరం ఆయన ధమ్మవిజయ భావన మానవత్వం, సహనం, అహింస, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చింది. బౌద్ధ ధర్మాన్ని ప్రపంచానికి వ్యాపిస్తూ భారత ఔన్నత్యాన్ని చాటా డు. కానీ అశోకుడి చరిత్రను కేవలం చెట్ల నాటకం, రహదారుల వెంట బావుల తవ్వకం, సత్రాల నిర్మాణం వంటి ప్రజాహిత కార్యక్రమాలకే పరిమితం చేస్తూ, ఆయన ధమ్మవిజయ పరిపాలన స్ఫూర్తిని విస్మరించడం గమనార్హం. బుద్ధుడు, అశోక చక్రవర్తి వారసత్వంగా అంబేద్కర్ కులం నిర్ణయించే వ్యవస్థకు బదులుగా సమానత్వం, మానవత్వం పునాదులుగా ఉండే సమాజానికి బీజం వేశారు. రాజ్యాంగం ద్వారా పౌర హక్కుల కు పునాది వేస్తూ, ధమ్మం ద్వారా సామాజిక నైతికత లో మార్పును ఆకాంక్షించారు. నేటికి బహుజనులు బౌద్ధ ధర్మాన్ని స్వీకరించినా, స్వీకరించకపోయినా, వారి ఆలోచనలు, ఆచరణ, జీవన విధానం, ప్రశ్నించే తత్వం బౌద్ధ ధమ్మ సూత్రాలకు దగ్గరగా ఉంటాయి. మరో వైపు ఉన్నత కులాల్లోని ప్రజాస్వామిక వాదులు సైతం బౌద్ధ ధర్మం పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగి ఉంటా రు. ప్రపంచంలో మొట్టమొదట సమానత్వాన్ని బోధించిన మతం బౌద్ధం అయితే, ఇది భారతదేశంలో పుట్టడం మన గర్వకారణం. అందుకే ప్రజాస్వామ్య హిందుత్వంలో మానవత్వంతో కూడిన బౌద్ధ ధర్మం అంతర్భాగం.

బుద్ధిని బోధనలు, అశోకుని పాలనే భారత రాజ్యాంగం

భారతదేశంలో వేల ఏళ్లుగా కొనసాగిన సామాజిక అసమానతలకు ప్రత్యామ్నాయంగా బౌద్ధం సమానత్వం, కరుణ, మానవ గౌరవం అనే విలువలను ముందుకు తెచ్చింది. చారిత్రకంగా వర్ణాధిపత్య భావజాలం అంటరానితనం, అస్పృశ్యతతో అణగారిన వర్గాలకు గుడి, బడి ప్రవేశం, తాగునీటి హక్కులను నిరాకరించింది. ఈ నేపథ్యంలోనే అంబేద్కర్ మహద్ సత్యాగ్రహం, కాలారామ్ ఆలయ ప్రవేశ ఉద్యమాలు భారతదేశంలో గొప్ప మానవ హక్కుల పోరాటాలుగా నిలిచాయి.

బుద్ధుడు బోధించిన కరుణ, సమానత్వం, అహింస, సౌభ్రాతృత్వం మానవతా సమాజానికి పునాదులు. అశోకుడి బుద్ధుని ధమ్మ స్ఫూర్తి యుద్ధ విజయాల కంటే ధమ్మవిజయానికి ప్రాధాన్యత నిస్తూ, ప్రజల సంక్షే మం, నైతిక విలువలు, సహనం వంటి ఆదర్శాలను ప్రోత్సహించింది. బుద్ధుడి బోధనలు, సామ్రాట్ అశోక చక్రవర్తి సమానత్వ పాలన ఆధునిక భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పొందుపరిచారు. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో విజయదశమి అంటే అందరికీ సమానంగా అవకాశాలను పంచే ప్రజాస్వామ్య విజయం సాధించాలి. జనాభా నిష్పత్తి ప్రకారం భూమి సంపద, అధికారంలో సమానవాటా దక్కినప్పుడే నిజమైన సామాజిక విజయం. రాజ్యాంగ స్ఫూర్త

ప్రతి అక్షరం ప్రజల కోసం

www.prajapaksham.in

ప్రజాపక్షం

సంపుటి 29, సంచిక: 121 | మంగళవారం | 20-10-2026 | హైదరాబాద్ Published from: **Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar** పేజీలు: 20 | వెల రూ. 5.00

ప్రజాపక్షం దిన పత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

గాజెంగి నందయ్య
అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ, జగిత్యాల జిల్లా

అయిల్నేని సాగర్ రావు
అధ్యక్షులు, వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల

కొలుగూరి దామోదర్ రావు
చైర్మన్, పి.ఎ.సి.ఎస్. జగిత్యాల

తంగెల్ల రమేష్
చైర్మన్, పి.ఎ.సి.ఎస్. అల్లీపూర్, మం॥ రాయికల్

ALPHORES 30 YEARS ENRICHMENT
An ISO 9001 - 2015 Certified Institution
The Pride of Telangana
ALPHORES
Group of Schools & Colleges
Dr.V. Narender Reddy
Chairman

విజయదశమి శుభాకాంక్షలు

SRI GODA RANGANADHA
ASSOCIATES
Real Estate Developers
HMDA & DTCP Layouts | Land Development

Dokur Bharath Bhushan Reddy
Managing Partner
9000018773
srigodaranganadhaassociat@gmail.com
Hyderabad

OUR SERVICES
- HMDA & DTCP Layouts
- Open Plots
- Land Development
- Real Estate Consultancy
- Documentation Assistance

SRI GODA RANGANADHA
ASSOCIATES
Trust • Transparency • Growth



Hyderabad, Telangana, India

ప్రతి అక్షరం ప్రజల కోసం

ప్రజాపక్షం

www.prajapaksham.in

PRAJAPAKSHAM సిటీ

తప్పదోవ పట్టించే కంటెంట్ అదుపు చేయండి 11

● శాంతి భద్రతల ఆడియో, విజువల్స్‌పై జాగ్రత్త వహించాలి ● ఫేస్‌బుక్–ఇన్‌స్టాగ్రామ్ యాజమాన్యానికి కేంద్రం అడ్వైజరీ ● ఒకేరకం కంటెంట్‌కు ప్రాధాన్యత ఇవ్వకుండా చూడాలి ● ఐటి నిబంధనలు పాటించి తీసుకున్న చర్యలేంటో చెప్పాలని హుకుం

సంపుటి 29, సంచిక: 121 | మంగళవారం | 20-10-2026 | హైదరాబాద్ Published from: **Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar** పేజీలు: 20 | వెల రూ. 5.00

శుభాకాంక్షలు

పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 'ప్రజాపక్షం' విజయ దశమి శుభాకాంక్షలు

సెలవు

విజయ దశమి (దసరా) సందర్భంగా 'ప్రజాపక్షం' కార్యాలయానికి మంగళవారం సెలవు. బుధవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం గురువారం.

– ఎడిటర్

ఎల్ నినో పరిస్థితులపై

మంత్రి వర్గ ఉపసంఘం

ఉపముఖ్యమంత్రి భట్టి అధ్యక్షతన ఐదుగురు మంత్రులతో కమిటీ ఏర్పాటు

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ఐదుగురు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్‌గా మల్లు భట్టి విక్రమార్క, సభ్యులుగా రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దనసరిఅనసూయ సీతక్క, తుమ్మల నాగేశ్వర్ రావు, వాకిటి శ్రీహరిని నియమించారు. ఈ కమిటీకి ప్రత్యేక ఆహ్వానితునిగా సిఎం సలహాదారుగా కె.రామకృష్ణారావు, కన్వీనర్‌గా ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్‌ను నియమించారు.ఇటీవల మంత్రులతో సిఎంతో జరిగిన సమావేశంలో ఎల్‌నినో నేపథ్యంలో మంత్రుల ఉప తరువాయి 8లో

భారత్ ఫ్యూచర్ సిటీలో పోలీస్ కమిషనరేట్

● ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ● ఎన్ఐయుఎం నూతన ప్రాంగణానికి శంకుస్థాపన ● రూ.200 కోట్లతో 20 ఎకరాల్లో ఎన్ఐయుఎం నిర్మాణం.. 2028 జూన్ 2 నాటికి పూర్తి చేయాలని లక్ష్యం

ప్రజాపక్షం/రంగారెడ్డి

భారత్ ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయూఎం) నూతన ప్రాంగణ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నగర అభివృద్ధికి అవసరమైన భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు పట్టణ పాలన, పరిశోధన,అధికారుల సామర్థ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చేలా ఈ కార్యక్రమాలు చేపట్టారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషిని వేదమంత్రాల మధ్య కుర్చీలో ఆశీనులను చేసిన ముఖ్యమంత్రి, అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి తరువాయి 8లో

డిండి ఎత్తిపోతల పథకంపై

దుష్ప్రచారం చేయొద్దు

రాజకీయ ప్రయోజనాల కోసం జిల్లాల మధ్య చిచ్చు పెట్టొద్దు

● కేబినెట్ తీసుకున్న నిర్ణయం మేరకు ఏడుల రిజర్వాయర్ నుంచి నీటిని అందించే పనులను వెంటనే చేపట్టాలి ● రాష్ట్రాలను ఒకేలా చూడాల్సిన సమయంలో ఏ జిల్లా నీళ్లు ఆ జిల్లాకే అనే వాదనలు ప్రాంతీయ విభేదాలకు దారితీస్తాయి ● మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

ప్రజాపక్షం/హైదరాబాద్

రాజకీయ ప్రయోజనాల కోసం జిల్లాల మధ్య నీటి వివాదాలను రాజేసి, ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల ప్రజల సాగు, తాగునీటి అవసరాలను పణంగా పెట్టవద్దని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు నీరందించే డిండి ఎత్తిపోతల పథకంపై దుష్ప్రచారం చేయడం సరైందికాదని, రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో ఇప్పటికే తీసుకున్న నిర్ణయం మేరకు ఏడుల రిజర్వాయర్ నుంచి నీటిని అందించే పనులను వెంటనే ప్రారంభించి ఏడాదిలో పూర్తిచేయలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ అంతటినీ ఒకే రాష్ట్రంగా చూడాల్సిన సమయంలో 'ఏ జిల్లా నీళ్లు ఆ జిల్లాకే' అనే వాదనలు ప్రాంతీయ విభేదాలకు దారితీస్తాయని వారు హెచ్చరించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు డిపిఆర్‌లో మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించే అంశాన్ని పొందుపర్చారని పల్లా వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం నీటిని ఎక్కడి నుంచి తీసుకురావాలనే అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రాజెక్టు ఆలస్యమైందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గం 2024 సెప్టెంబర్ 22న ఏడుల రిజర్వాయర్ నుంచి డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని అందించాలని ఏకగ్రీవంగా ఆమోదించడంతో పాటు 2025 జనవరి 22న రూ. 1,800 కోట్లతో పరిపాలనా అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. టెండర్ల ప్రక్రియ కూడా పూరైన నేపథ్యం లో పనులు ప్రారంభించడంలో జాప్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు. నాగార్జునసాగర్ నుంచి హైదరాబాద్‌కు నీటిని తరలిస్తున్నప్పుడు నల్లగొండ ప్రజలు ప్రాంతీయ వాదంతో అభ్యంతరాలు వ్యక్తం తరువాయి 8లో

యెమెన్‌పై హౌతీల భీకర దాడి

08

● సైనిక శిబిరమే లక్ష్యంగా మూడు బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం ● 53 మంది సైనికులు మృతి ● మరో 200 మందికి పైగా గాయాలు

దాస్, అశుతోష్ రంకాలకు

జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు

న్యూఢిల్లీ: కాక్రోచ్ జనతాపార్టీ (సిజెపి) నాయకులు సౌరవ్‌దాస్,అశుతోష్ రంకాలకు జ్యుడీషియల్ రిమాండ్ పొడిగించారు.న్యూఢిల్లీ మందిర్‌మార్గ్ పోలీస్ స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యనిర్వాహక మెజిస్ట్రేట్ ఎదుట వారిద్దరినీ హాజరుపరిచిన తర్వాత సోమవారం మరో రెండు రోజులు వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.సిజెపి సహ–సమన్వయకర్తలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న దాస్, అశుతోష్ రంకాల విడుదలను జాప్యం చేసి ఉద్యమాన్ని తరువాయి 8లో

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు...

వినియోగంలో జాప్యం వద్దు

- ఆర్థిక సంస్కరణలు, వనరుల సమీకరణ, రుణాల పునర్వ్యవస్థీకరణపై ప్రత్యేక దృష్టి
- నిధుల వినియోగ పురోగతిపై శాఖల వారీగా సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ప్రజాపక్షం/హైదరాబాద్

ఎస్‌సి, ఎస్‌టివర్గాల అభ్యున్నతికి బడ్జెట్‌లో కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించడానికి వేగం పెంచాలని రాష్ట్రఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధిత అధికారులను ఆదేశించారు. నిధుల కేటాయింపులకు అనుగుణంగా నిధుల వ్యయాన్ని వేగవంతం చేయడంతో పాటు, నిధుల వినియోగంలో వెనుకబడిన శాఖలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మరోవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ఆర్థిక శాఖలో సంస్కరణలు, ఆదాయ వనరుల సమీకరణ, రుణాల పునర్వ్యవస్థీకరణపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భట్టి విక్రమార్క ఎస్‌సి, ఎస్‌టి ప్రోగ్రెస్ సబ్‌ప్లాన్ అమలు, శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు, ఇప్పటివరకు జరిగిన వ్యయం, రాష్ట్ర ఆర్థిక నిర్వహణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. కేటాయించిన నిధులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ఖర్చయ్యేలా సంబంధిత శాఖలు బాధ్యతో వ్యవహరించాలని డిప్యూటీ సిఎం సూచించారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గాల సంక్షేమం, సామాజిక, ఆర్థిక సాధికారత కోసం కేటాయించిన నిధుల వినియోగంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులు ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సమర్థవంతంగా ఉపయోగపడేలా శాఖలవారీగా వ్యయ ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు. చట్ట నిబంధనలు, బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా సాధారణ తరువాయి 8లో

రేషన్ ద్వారా గోధుమపిండి, నిత్యావసరాల పంపిణీ!

- పరిశీలిస్తాం : పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- 14 నెలల అవసరాలకు సరిపడా ఆహార ధాన్యాలను సమకూర్చుతాం
- ఎల్ నినో ప్రభావం : 3.42 కోట్ల మందికి ఆహార భద్రతే లక్ష్యం

ప్రజాపక్షం/హైదరాబాద్

ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం, పంట నష్టాలు, ఆహార ధరల పెరుగుదల సంభవించే అవకాశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలకు సిద్ధమవుతోంది. ప్రజాపంపిణీ వ్యవస్థపై ఆధారపడిన 3.42 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించేలా ధాన్యం నిల్వలను బలోపేతం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు 14 నెలల అవసరాలకు సరిపడా ఆహార ధాన్యాలను సమకూర్చుకునే ప్రణాళికలపై దృష్టి సారించినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో సోమవారం పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ రాబోయే వ్యవసాయ సీజన్లలో వర్షపాతం తగ్గినా రేషన్ సరఫరాలకు ఆటంకం కలగకుండా ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. వరి దిగుబడిపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజాపంపిణీ వ్యవస్థ, సంక్షేమ పథకాలు, మధ్యాహ్న భోజనం తదితర అవసరాలకు రాష్ట్రంలో నెలకు సుమారు 2.38 లక్షల మెట్రిక్ టన్నుల తరువాయి 8లో

పల్లెల్లో దసరా సందడి!

నవరాత్రి పూజలు, బతుకమ్మ ఆట.. పాటలు, అత్మీయుల పలకరింపులతో గ్రామాలకు పండగ శోభ

ప్రజాపక్షం/హైదరాబాద్

పది రోజుల దసరా వేడుకలు ముగింపు దశకు చేరుకున్నాయి. బతుకమ్మ ఆటపాటలు.. అమ్మవారి పూజలు.. సొంతూళ్లకు లక్షలాదిగా నగర, పట్టణవాసులు పయనం.. కిటకిటలాడిన బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పెద్దల ఆశీర్వాదాలు, కుటుంబ సభ్యుల ఆత్మీయ పలకరింపులతో పల్లెల్లో పడగ శోభ సంతరించుకోగా.. ఉద్యోగాలు, ఉపాధి, చదువుల కోసం పట్టణాల్లో స్థిరపడినవారు సొంతూళ్లకు చేరుకోవడంతో సందడి నెలకొంది. తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పే బతుకమ్మ సంబరాలు, విజయానికి ప్రతీకగా భావించే విజయదశమి వేడుకలు ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపనున్నాయి. దసరా వేడుకల్లో భాగంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ దుస్తుల్లో ఆటపాటలతో సందడి చేశారు. తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి జానపద గీతాలు తరువాయి 8లో

యుద్ధం ఆపడం జెలెన్‌స్కీకి ఇష్టం లేదు

- ఇంధన ధరల పెరుగుదల పాపం ఆయనదే!
- శాంతి ఒప్పందం కోసం కృషి చేస్తున్నా : ట్రంప్

వాషింగ్టన్/కీవ్: రష్యాతో యుద్ధం ముగించడం ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి ఇష్టం లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విమర్శించారు. ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ఒక పోస్టింగ్ పెడుతూ, రష్యా–ఉక్రేన్ మధ్య శాంతి ఒప్పంద సాధనకు తాను కృషి చేస్తున్నానని, ఈ విషయంలో గొప్ప పురోగతి సాధించానని, ఐనాగానీ జెలెన్‌స్కీ పట్టించుకోవడంలేదని,దాదులు కొనసాగిస్తున్నారని విమర్శించారు. 'నిక్కచ్చిగా చెప్పాలంటే యూరప్ ఆయనకు అపారమైన ధనాన్ని సమకూరుస్తోంది, అందువల్ల ఆయన శాంతిని తరువాయి 8లో

అమ్మాయిల పేరుతో హనీట్రాప్

- రూ.25.16 లక్షలు వసూలు!
- నకిలీ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలతో సైబర్ బ్లాక్‌మెయిలింగ్
- 82 మంది నగ్న చిత్రాలు, వీడియోలతో బెదిరింపులు..

ప్రజాపక్షం/హైదరాబాద్

అమ్మాయిల పేర్లతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించడం యువతుల మాదిరిగా పరిచయాలు పెంచుకుని లైంగిక సంభాషణలకు ప్రేరేపించడం.. బాధితుల నుంచి నగ్న చిత్రాలు, వీడియోలు సేకరించి వాటితో బెదిరింపులకు పాల్పడటం.. ఇలా హనీట్రాప్, సైబర్ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్న యువకుడిని సైదాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు కొండభత్తుల పవన్ కుమార్ (23) ఇప్పటివరకు బెదిరింపుల ద్వారా రూ.18 లక్షలు, మోసం ద్వారా మరో రూ.7.16 లక్షలు కలిపి మొత్తం రూ. 25.16 లక్షలు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అతడి నకిలీ ఖాతాల ద్వారా వెయ్యి మందికిపైగా వ్యక్తులతో పరిచయాలు ఏర్పడగా, 82 మంది తమ నగ్న చిత్రాలు, వీడియోలను పంపినట్లు దర్యాప్తులో వెల్లడైంది.పోలీసుల వివరాల ప్రకారం.. నిందితుడు అమ్మాయిల ఫొటోలతో నకిలీ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలు సృష్టించి పలువురికి ఫ్రెండ్, ఫాలో రిక్వెస్టులు పంపేవాడు. వాటిని అంగీకరించిన వారితో అమ్మాయిలా చాటింగ్ చేస్తూ క్రమంగా లైంగిక సంభాషణల వైపు మళ్లించేవాడు. ఇతరుల నగ్న చిత్రాలను పంపి, ప్రతిగా బాధితుల నుంచి కూడా అలాంటి ఫొటోలు, వీడియోలు సేకరించేవాడు. వాటిని తరువాయి 8లో

రాజీవ్ ఆశయాలే దేశ ఐక్యతకు మార్గం

- రాహుల్ నాయకత్వంలో దేశవ్యాప్తంగా నిశ్శబ్ద విప్లవం
- రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవంలో టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్: దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. దేశాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి, తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన సోమవారం చార్మినార్ వద్ద నిర్వహించిన స్మారక దినోత్సవం, రాజీవ్ సద్భావనా పురస్కార ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదేనని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. నేడు దేశవ్యాప్తంగా మొబైల్ ఫోన్లు, ఆధునిక సమాచార సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా వినియోగంలోకి రావడానికి ఆయన దూరదృష్టి పునాది వేసిందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, యువత సాధికారత వంటి రంగాల్లో రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర త్యాగాలతో ముడిపడి ఉందని, దేశం కోసం ప్రతి రక్తపు బొట్టును ధార పోస్తానన్న ఇందిరాగాంధీ, ప్రధానమంత్రి పదవిని సైతం త్యాగం చేసిన సోనియాగాంధీ వంటి నాయకులు పార్టీకి ఆదర్శమని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామ్యం లేని బిజెపి నేడు దేశభక్తి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా నిశ్శబ్ద విప్లవం సాగుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బిజెపి, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యామ్నాయం కోసం ప్రజలు చూస్తున్నారని, కాంగ్రెస్, రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజామద్దతు దేశంలో రాజకీయ మార్పు పట్ల ఉన్న ఆకాంక్షకు నిదర్శనమని పేర్కొన్నారు. బిజెపిని ఓడించి, లౌకికవాదం, ప్రజాస్వామ్యం, జాతీయ సమైక్యతను బలోపేతం చేసే పోరాటంలో పార్టీ కార్యకర్తలు రాహుల్ గాంధీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న హైదరాబాద్‌లోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సి. మల్లికార్జునను ఈ సందర్భంగా సద్భావనా పురస్కారంతో సత్కరించారు. మతసామరస్యం, జాతీయ సమైక్యత సందేశంతో రాజీవ్ గాంధీ చేపట్టిన సద్భావనా యాత్ర స్ఫూర్తిని కొనసాగిస్తూ 1990 నుంచి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, రాజీవ్ సద్భావనా పురస్కార కమిటీని మహేష్‌కుమార్ గౌడ్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి కార్యదర్శి సచిన్ ఎం.సావంత్, మాజీ మంత్రి గీతారెడ్డి, ఎంపి అనిల్‌కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు అంజన్‌కుమార్ యాదవ్, ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సమర్థమైన చర్చలకు వేదికగా
ఎఐపిసిని తీర్చిదిద్దాలి

- ఎఐపిసి బలోపేతానికి తన వంతు కృషి చేస్తా : సిఎం రేవంత్ రెడ్డి
- సిఎం రేవంత్ రెడ్డితో ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఎఐపిసి) చైర్మన్ మధుయాష్కీ గౌడ్ భేటీ

ప్రజాపక్షం/హైదరాబాద్ : వివిధ రంగాలకు చెందిన వృత్తి నిపుణులను భాగస్వాములను చేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై సమర్థమైన చర్చలకు వేదికగా ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఎఐపిసి) ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఎఐపిసి బలోపేత చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని సిఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎఐపిసి చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎంసిహెచ్ ఆర్‌డిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎఐపిసి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మధుయాష్కీ గౌడ్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ఎఐపిసిని రాష్ట్రంలో బలోపేతం చేయడంపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్స్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ప్రభుత్వంలో చేసిన సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పులపై వడ్డీ భారం తదితర అంశాలపై ఈ సందర్భంగా ఇరువురు చర్చించినట్లు సమాచారం. వివిధ రంగాల్లో నిపుణులను ఎఐపిసి ద్వారా ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై వారు సమగ్రమైన నివేదికలు ఇవ్వడానికి అస్కారం ఉంటుందని సిఎం అన్నారు. ప్రభుత్వం గానీ, కాంగ్రెస్ పార్టీ గాని ప్రొఫెషనల్స్ సేవలను సద్వినియోగం చేసుకుని నూతన విధానాల రూపకల్పనలో భాగస్వామ్యం చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని సిఎం, మధుయాష్కి గౌడ్ అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి త్వరలో మూడేళ్లు పూర్తికానున్న నేపథ్యంలో, ఇప్పటి వరకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరంపై సిఎం రేవంత్ రెడ్డి, మధుయాష్కీ గౌడ్ మధ్య చర్చ జరిగింది. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి కూడా ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు, గృహ వినియోగదారులకు ఉచిత కరెంటు, దేశంలో ఎక్కడా లేని విధంగా సబ్సిడీ ధరకే గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500 బోనస్, ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ఉపాధి కల్పన, మరీ ముఖ్యంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో నూతన కంపెనీలను ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉపాధి కల్పన తదితర సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వం సాధించిన పురోగతిని ప్రజలకు వివరించాలనే అంశాలపై వారు చర్చించారు. సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షలు నిర్వహిస్తూ తదనుగుణంగా ముందుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. ఇతర సంస్థలు, కార్యక్రమాల పనితీరును సమీక్షించేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ప్రోగ్రెస్ రిపోర్టులు తీసుకుంటున్న తరహాలోనే, ప్రభుత్వ శాఖలు, పథకాల అమలుపైనా క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి నివేదికలు తీసుకోవాలనే అంశం చర్చకు వచ్చింది.

బాధ్యతల నుంచి తప్పించుకునేందుకే మంత్రివర్గ ఉప సంఘం : దాసోజు

ప్రజాపక్షం/హైదరాబాద్: ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం కేవలం బాధ్యతల నుంచి తప్పించుకునేందుకు వేసిన ఒక కాలయాపన ఎత్తుగడ మాత్రమేనని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. భారత వాతావరణ శాఖ ఏప్రిల్ రెండో వారంలోనే ఎల్ నినో ముప్పు పొంచి ఉందని, వర్షపాతం లోటు ఉంటుందని హెచ్చరిస్తే, అక్టోబర్‌లో మంత్రివర్గ సబ్ కమిటీ ఏర్పాటుచేశారని, ఆరు నెలల పాటు ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర పోయిందన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎల్‌నినో మంత్రివర్గ ఉప సంఘం సభ్యులకు దాసోజు శ్రవణ్ సోమవారం బహిరంగ లేఖ రాశారు. వర్షాకాలం ముగిసి 19 రోజులు గడిచిన తర్వాత 18 జిల్లాల్లో తీవ్ర వర్షపాత లోటు నమోదై, రిజర్వాయర్లు అడుగంటి, రైతులు పెట్టిన ఖరీఫ్ పంటలు చేతికి రాక ఎండిపోతుంటే, ఇప్పుడు తీరిగ్గా మంత్రివర్గ ఉపసంఘం వేయడం ప్రభుత్వ పాలకుల దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. కంటితుడుపు చర్యగా జీవో జారీ చేశారని, క్షేత్రస్థాయిలో కరువు నివారణకు ఖర్చు చేసేందుకు ఆ కమిటీకి ఒక్క రూపాయి బడ్జెట్‌ను కూడా కేటాయించలేదని, నిధులు లేని కమిటీ ఇచ్చే ఆదేశాలకు విలువ ఎక్కడుంటుందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌లో తీవ్ర తాగునీటి ముప్పు పొంచి ఉందని తెలిసినప్పటికీ ఈ కమిటీలో మున్సిపల్ పరిపాలనా శాఖకు, జలమండలికి కనీస ప్రాతినిధ్యం కల్పించకపోవడం గర్హనీయమన్నారు. జూలైలోనే నిపుణుల కమిటీ ఇచ్చిన రూ. 817 కోట్ల అత్యవసర సిఫార్సులను (విత్తన రాయితీ, సూక్ష్మ సేద్యం, పశు (గ్రాసం) బుట్టదాఖలు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు కొత్త కమిటీతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని రూ. 20 వేల కోట్ల ప్యాకేజీ అడగడం సమర్థనీయమేనని, కానీ రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధి నుండి ఇప్పటి వరకు విడుదల చేసిన నిధులు ఎన్ని సమాధానం చెప్పాలన్నారు. మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు కోసం విడుదల చేసిన జీవోను తక్షణమే సవరించి, కేబినెట్ సబ్ కమిటీకి 15 రోజుల నిర్దిష్ట గడువు విధించాలని, కమిటీకి స్వతంత్ర అత్యవసర బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో కరువు పరిస్థితులపై సమగ్రంగా చర్చించేందుకు తక్షణమే శాసనసభ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయాలని దాసోజు తెలిపారు.

కాఫర్ డ్యాంతో నీటిని మళ్లించాలి

- లేదంటే కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద ఆందోళన
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం : ప్రాణహిత నది నుంచి వృథాగా పోతున్న నీటిని వినియోగించుకునేందుకు కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద 93 మీటర్లకు పైన కాఫర్ డ్యాం నిర్మించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రభుత్వానికి సూచించారు. నవంబర్ నెలాఖరులోగా పనులు చేపట్టకపోతే కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. పార్టీ నాయకులతో కలిసి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కన్నెపల్లి పంప్ హౌస్ ను, ప్రాణహిత నది ప్రవాహాన్ని ఆమె పరిశీలించారు. అక్కడే కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులు కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్నారని, గోదావరి, కృష్ణా జలాలను సమర్థంగా వినియోగించుకుంటే కరువు సమస్యను కొంతవరకు అధిగమించవచ్చన్నారు. ప్రాణహిత నుంచి రోజుకు రెండు టీఎంసీల నీరు ప్రవహిస్తున్నప్పటికీ వాటిని వినియోగించుకోవడం లేదని పేర్కొన్నారు. సుమారు రూ.25 కోట్లతో నెలన్నర రోజుల్లో కాఫర్ డ్యాం నిర్మాణం పూర్తి చేయవచ్చని, దీనివల్ల మేడిగడ్డతో సంబంధం లేకుండా అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు నీటిని ఎత్తిపోసి జలాశయాలను రీఛార్జ్ చేసుకోవచ్చని వివరించారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం తమ ప్రతిపాదనను పరిశీలించాలని, అవసరమైన సాంకేతిక వివరాలను కూడా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులను కూడా వెంటనే ప్రారంభించాలని కోరారు. సాగు చివరి దశలో ఉన్నందున రైతులకు నీరు, విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సూచనలను పట్టించుకోకపోతే రైతుల పక్షాన ఆందోళన చేపడతామని కవిత స్పష్టం చేశారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నమ్మెకు కల్వకుంట్ల కవిత సంఘీభావం

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిరక్ష్యం తగదని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు కల్వకుంట్ల కవిత సంఘీభావం తెలిపారు. అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రొఫసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ నేత, నాయకులు బుర్ర వినోద్ గౌడ్ గోవర్ధన్ పటేల్, సిద్ధిక్, విగ్నేష్ సన్నీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చెరువుల ఆక్రమణలపై ఉక్కుపాదం

- కబ్జాకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించం
- శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/సుజాతనగర్ : చెరువుల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతామని, కబ్జాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. సుజాతనగర్ మండల పరిధిలోని సర్వారం కోయగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రూ. 2 కోట్ల నిధులతో నిర్మించనున్న డార్మిటరీ బ్లాక్, కిచెన్ షెడ్ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన శంకుస్థాపన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు, రైతులకు జీవనాధారమైన సహజ జల వనరులు, చెరువు భూములను కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దర్జాగా ఆక్రమించుకోవడం గర్హనీయమన్నారు. నియోజకవర్గంలో ఆక్రమణలకు గురైన చెరువుల భూములను గుర్తించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి సమగ్ర సర్వే నిర్వహించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ప్రతి చెరువుకు పక్కాగా హద్దులు నిర్ణయించి, కబ్జాలను తొలగించి జల వనరులను కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. చెరువుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి, విద్యా వ్యాప్తికి పెద్దపీట వేస్తున్నామని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వారి పరిస్కారంకోసం కృషిచేస్తున్నామన్నారు. సుజాతనగర్ మండలానికి ఇంటర్ వరకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయించడం జారింది గుర్తుచేశారు. సర్వారం కోయగూడెం ఆశ్రమ పాఠశాల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మేయర్ మూడ గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లాలొసింగ్, సొసైటీ చైర్మన్ మండే హన్మంతరావు, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, ఐటిడిఏ ఈఈ మధుకర్, ఏఈఈ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, సర్పంచ్ రామనాధం, నాయకులు భూక్య దస్రు, సిపిఐ మిత్రపక్షాల నాయకులు కోమారి హన్మంతరావు, జక్కుల రాములు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

హక్కులను కాలరాస్తే సహించేది లేదు



సంఘం రాష్ట్ర కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్

- 70వ వార్షికోత్సవ సభలో రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్

హైదరాబాద్ : గీత పనివారల సంఘం నేతృత్వంలో 69 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమాలు పోరాటాలతో సాధించిన గీత వృత్తిదారుల హక్కులను కాలరాస్తే, అమలులో వివక్షత చూపితే సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయం ధర్మ బిక్షం భవన్‌లో సోమవారం గీత పనివారల సంఘం 69వ వార్షికోత్సవం సందర్భంగా సంఘం పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం బొమ్మగాని ప్రభాకర్ ప్రసంగిస్తూ గీత పనివారల సంఘం ఏర్పడి 69 సంవత్సరాలు పూర్తయి, 70వ ఏట అడుగుపెట్టిందని, రాష్ట్ర వ్యాప్తంగా గీత పనివారల సంఘం 70వ వార్షికోత్సవాలను నేటి నుంచి ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా సంఘం పోరాటాలు, విజయాలు, భవిష్యత్తు పోరాటాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని తెలిపారు. గీత పనివారల సంఘం ప్రఖ్యాత వ్యవస్థాపకులు స్వాతంత్ర్య సమరయోధుడు ధర్మ బిక్షం నేతృత్వంలో కల్లు గీత వృత్తిదారులకు హక్కులు విధానం రద్దు చేయడం, సహకార సంఘాలు, టిఎఫ్‌టిలు, వృత్తిని నిర్వహించడం లాంటివి సాధించిందన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిల్ గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో భూముల విలువలు పెరిగినందున వనం ధ్వంసం అవుతుందని, అన్ని సొసైటీలకు వన పెంపకం కోసం భూములు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సంఘం సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం మాట్లాడుతూ ఇప్పటికే గీత వృత్తిదారులు అనేకచోట్ల లైసెన్స్ కార్డులను పొందకపోవడం, అలాగే సేఫ్టీ కిట్స్ పూర్తిస్థాయిలో అందించకపోవడం, భూములు అందించకపోవడం లాంటివి కొనసాగుతున్నవని అన్నారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు కెవి ఎల్, మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్, శ్రీశైలం గౌడ్, బొమ్మగాని శ్రీనివాస్, ఉడతల మల్లేశం, బోలగాని రవికుమార్ తదితరులు మాట్లాడుతూ ధర్మ బిక్షం గారి నేతృత్వంలో సంఘం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గీత వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి అంకితమవుదామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వారి మేనిఫెస్టోలో పెట్టిన ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచకపోవడం, పెన్షన్‌ను 5000కు పెంచకపోవడం గీత వృత్తిదారులను అసహనానికి గురి చేస్తున్నదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గీత పనివారల సంఘం 70వ వార్షికోత్సవాలు ప్రారంభమై వందలాదిమంది కార్యక్రమంలో పాల్గొంటూ గీత వృత్తిదారుల సంక్షేమం, వృత్తి రక్షణకు అంకితమవుతామని ప్రతినబూనారు.

సంఘం పుట్టిన గార్లలో ఉత్సవాలు

గీత పనివారల సంఘం ఆవిర్భవించిన మహబూబాబాద్ జిల్లా గార్ల గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో 69వ వార్షికోత్సవాల ముగింపు కార్యక్రమం, 70వ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా

సంఘం ఆవిర్భవించిన గార్ల గ్రామంలో జెండాను ఆవిష్కరించిన 103 సంవత్సరాల వృవస్థాపక నాయకులు తోడేటి కొమరయ్య

1957లో గీత పనివారల సంఘం ఆవిర్భావ మహాసభలో పాల్గొన్న, 103 ఏళ్ళ స్వాతంత్ర సమరయోధులు తోడేటి కొమరయ్య గౌడ్ గీత పనివాల సంఘం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు.ఈకార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు దొంతు రామ్మూర్తి గౌడ్ జిల్లా కోశాధికారి నక్క నాగార్జున గౌడ్ మాట్లాడుతూ గీత వృత్తినే నమ్ముకొని బ్రతుకుతున్న గీత వృత్తిదారులను ప్రభుత్వాలు ఆదుకోవాలని, వారికి ప్రభుత్వ ప్రయోజనాలను అమలు చేయాలన్నారు. ఈ సభలో మంగ వెంకన్న గౌడ్, రాస మల్ల పెద్ద వెంకన్న గౌడ్, బొమ్మకంటి ఎల్లయ్య గౌడ్ ,తోడేటి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : లింగయ్య

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు రేగటి లింగయ్య డిమాండ్ చేశారు. సంఘం ఆవిర్భవించి 69 సంవత్సరాలు పూర్తయి 70వ వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిన సందర్భంగా సోమవారం ధర్మభిక్షం భవన్ ఎదుట జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. బొమ్మగాని ధర్మభిక్షం గీత కార్మికుల కష్టాలు చూసి గీత పనివారల సంఘం 1957లో అక్టోబర్ 19న అప్పటి వరంగల్ జిల్లా గార్లలో మొదటి మహాసభ జరిపిన ఘనత అయినదన్నారు. అప్పటి నుండి నేటి వరకు గీత కార్మికుల కోసం పెన్షన్లు, ఎక్స్‌గ్రేషియా, సొసైటీలు ఏర్పాటు చేయడం, ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని కేటాయింప చేయించడం, ఇలా అనేక పోరాటాలు చేసి గీత కార్మికులు సాధించి పెట్టింది బొమ్మగాని ధర్మభిక్షమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు దోరెపల్లి శంకర్, బండారు లక్ష్మయ్య, రేగటి సాంబయ్య, రెడ్డిమల్ల శ్రీనివాస్, అయితగాని కామేష్, పెద్ది వెంకన్న పాల్గొన్నారు.

ప్రజలు, ప్రభుత్వం కలిసికట్టుగా ఎల్ నినోను ఎదుర్కోవాలి

- రైతులు ఆచితూచి పంటలు సాగు చేయాలి : మల్లు రవి

ప్రజలకు దసరా పండుగ శుభకాంక్షలు



ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రజలంతా సంతోషంగా దసరా పండుగను జరుపుకోవాలని, ఎల్ నినో ప్రభావాన్ని ప్రజలు, ప్రభుత్వం కలిసికట్టుగా ఎదుర్కోవాలని కాంగ్రెస్ ఎంపి మల్లు రవి పిలుపునిచ్చారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రకృతి సంబంధమైన పరిణామమని, ఇది ప్రభుత్వం సృష్టించింది కాదని పేర్కొన్నారు. ఇప్పటివరకు 18 సార్లు ఎల్ నినో సంభవించిందని, సుమారు 150 ఏళ్ల క్రితం ఇలాంటి సూపర్ ఎల్ నినో పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగు విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై స్పందిస్తూ.. ఈ ప్రక్రియలో సుమారు 13 కోట్ల మంది పేర్లను తొలగించారని ఆరోపించారు. ఇందుకోసం పెద్ద సంఖ్యలో అధికారులను నియమించారని పేర్కొన్నారు. ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ అసలు ఉద్దేశమని, అయితే బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లనే లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారని విమర్శించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులంతా తమ ఓటును నమోదు చేసుకోవాలని మల్లు రవి కోరారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాగల మూడు రోజులు వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను ఆవర్తనం, అరేబియా మహాసముద్రంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావంతో ఈ వారం దక్షిణాది రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. సోమవారం గురువారం వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండగా, అనంతరం గురువారం నుంచి నుంచి సోమవారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం కొనసాగుతుందని చెప్పారు. మొదటి మూడు రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల

పకడ్బందీగా, పారదర్శకంగా టిజిపిఎస్‌సి పరీక్షలు

టిజిపిఎస్‌సి చైర్మన్ బుర్రా వెంకటేశం

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో ఉద్యోగ నియామకాల కోసం టిజిపిఎస్‌సి ఆధ్వర్యంలో నిర్వహించనున్న పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని టిజిపిఎస్‌సి చైర్మన్ బుర్రా వెంకటేశం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అక్టోబర్ 24, 26 తేదీల్లో నిర్వహించనున్న పరీక్షలకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, అభ్యర్థుల తనిఖీలు, సాంకేతిక సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక వసతులపై టిజిపిఎస్‌సి చైర్మన్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. టిజిపిఎస్‌సి చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ, సుమారు ఏడాదిన్నర విరామం అనంతరం ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలు మళ్లీ ప్రాధాన్యత సంతరించుకున్నాయని, ఇకపై వరుసగా పలు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలకు దేశవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత ఉందని, చిన్నపాటి పొరపాటు జరిగినా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరిధిలో అక్టోబర్ 24, 2026న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్–II) , అక్టోబర్ 26, 2026న అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలను ఎంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తామో, ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలను కూడా అంతే బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో జిల్లా కలెక్టర్లదే కీలక బాధ్యత అని, ప్రతి అధికారి తనకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో చిన్నపాటి లోపం జరిగినా అది మొత్తం యంత్రాంగం వైఫల్యంగా పరిగణించబడుతుందని తెలిపారు.

అభ్యర్థుల తనిఖీలకు ప్రత్యేక ఏర్పాట్లు

పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల తనిఖీలకు అవసరమైన సిబ్బందిని నియమించాలని చైర్మన్ సూచించారు. మహిళా అభ్యర్థుల తనిఖీల కోసం మహిళా పోలీసులను ప్రత్యేకంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫ్రిస్కింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, అనుమతి లేని వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి అవసరమైన రవాణా ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

కేంద్రాల పరిసరాల్లో ర్యాలీలు, ధర్నాలకు అనుమతి లేదు

పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ధర్నాలు, ర్యాలీలు, రాజకీయ, ప్రాంతీయ లేదా ఇతర సభలకు అనుమతులు ఇవ్వకూడదని చైర్మన్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం నియామక పరీక్షల పారదర్శక నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిందని, అభ్యర్థుల్లో టీజీపీఎస్సీపై నమ్మకం పెరిగేలా పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని తెలిపారు.

సిఎం, డిప్యూటీ సిఎం దసరా శుభాకాంక్షలు

ప్రజాపక్షం/హైదరాబాద్: చెడుపై మంచి సాధించిన గెలుపు, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. దసరా పండుగ ధైర్యం, ధర్మం, సత్యం, ఐకమత్యం, ఆత్మవిశ్వాసం వంటి గొప్ప విలువలను బోధిస్తుందని సిఎం ఒక సందేశంలో పేర్కొన్నారు. మనలోని అహంకారం, అసూయ, ద్వేషం, అన్యాయం వంటి చెడు లక్షణాలను తొలగించుకుని, ప్రేమ, కరుణ, సోదరభావం, మానవత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ పండుగ సందేశమిస్తోందని అన్నారు. ఈ విజయదశమి ప్రతి ఇంటా ఆనందాల పూలు పూయించాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, విజయాలు చేకూరాలని సిఎం అన్నారు. తెలంగాణలో దసరా సందర్భంగా జమ్మిచెట్టుకు పూజలు చేయడం, జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దలకు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకోవడం ప్రత్యేక సంప్రదాయమని గుర్తు చేశారు. ఈ ఆచారం ప్రకృతిని ప్రేమించాలని, పెద్దలను గౌరవించాలని చాటిచెబుతుందని సిఎం అన్నారు.

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. దసరా పండుగ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, పరస్పర సహకార స్ఫూర్తిని మరింత బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

భూవివాదాలకు శాశ్వత పరిష్కారం

పారదర్శక రెవెన్యూ సేవలే లక్ష్యం

రైతులకు చట్టబద్ధమైన హక్కులు కల్పిస్తాం

రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : భూ వివాదాల శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన రెవెన్యూ సేవలు అందించడంతో పాటు రైతులకు చట్టబద్ధమైన భూ హక్కులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పునర్ నిర్మిస్తోందన్నారు. గత ప్రభుత్వ పెద్దల నిర్లక్ష్యం, స్వార్థపూరిత నిర్ణయాల వల్ల దశాబ్ద కాలంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. భూవివాదాలు లేని తెలంగాణను నిర్మించేందుకు తెచ్చిన చారిత్రాత్మక భూభారతి చట్టం అమలులోకి వచ్చిన ఏప్రిల్ 14, 2025 నుంచి ఇప్పటివరకు 5,68,858 పాస్ బుక్కులు జారీ చేశామన్నారు. ఈ చట్టానికి ముందు ఇచ్చిన వాటితో కలిపి గడిచిన 34 నెలల్లో మొత్తం 12,40,366 పట్టాదారు పాస్ బుక్కులను రైతులకు అందజేశామన్నారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నా రికార్డుల్లో హక్కులు లేక సంక్షేమ పథకాలకు దూరమైన రైతులకు రీసర్వే ద్వారా శాశ్వత పరిష్కారం చూపుతున్నామన్నారు. ఇప్పటికే మహబూబాబాద్ జిల్లా నారాయణపురంలో 906 మందికి 1,600 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలోని 15 గ్రామాల్లో 2,400 మందికి 3,450 ఎకరాలకు పట్టాలు ఇచ్చామని, ప్రస్తుతం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో రీసర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. జనగామ జిల్లాలో ఫుడ్ పార్క్ ఏర్పాటుపై కలెక్టర్‌తో చర్చించిన మంత్రి, ప్రభుత్వ నిర్ణయాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతు, జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు.

నకిలీ నంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

8 నెలల్లో 100 క్రిమినల్ కేసులు నమోదు..
100 వాహనాలు సీజ్

ప్రజాపక్షం/హైదరాబాద్: నకిలీ నంబర్ ప్లేట్లతో పోలీసుల కళ్లు గప్పుతూ చలాన్ల నుంచి తప్పించుకోవాలని చూస్తున్న వాహనదారులపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. నకిలీ, ఫోర్జరీ, మార్పులు చేసిన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ల వినియోగాన్ని అరికట్టేందుకు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో గత ఎనిమిది నెలల్లో 100 క్రిమినల్ కేసులు నమోదు చేసి, 100 వాహనాలను సీజ్ చేశారు. సీజ్ చేసిన వాహనాల్లో 88 ద్విచక్ర వాహనాలు, 12 నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయి. వాహనాల అసలు గుర్తింపును దాచడం, ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకోవడం, చట్టపరమైన బాధ్యతల నుంచి బయటపడేందుకు కొందరు నకిలీ నంబర్ ప్లేట్లను వినియోగిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. నంబర్ ప్లేట్లపై అంకెలను మార్చడం, అనధికార ఫాంట్లు, అలంకార అక్షరాలు, స్టిక్కర్లు ఉపయోగించడం, అసలు రిజిస్ట్రేషన్ నంబర్ స్పష్టంగా కనిపించకుండా చేయడం వంటి ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తున్నారు. మోటారు వాహనాల చట్టం–1988, కేంద్ర మోటారు వాహనాల నిబంధనలు–1989 ప్రకారం ప్రతి వాహనదారుడు నిబంధనలకు అనుగుణంగా నంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. నకిలీ నంబర్ ప్లేట్ల వల్ల ట్రాఫిక్ నిర్వహణతో పాటు నేరాల దర్యాప్తులోనూ ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నగరవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలను నిరంతరం కొనసాగించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు తమ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు అసలైనవిగా, స్పష్టంగా కనిపించేలా, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని పోలీసులు సూచించారు. నకిలీ నంబర్ ప్లేట్ల వినియోగంపై అనుమానం ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల జాయింట్ కమిషనర్ డి. జోయల్ డేవిస్ వెల్లడించారు.



కుటుంబం ఆత్మహత్య

నర్మదాపురం: మధ్యప్రదేశ్‌లో రెవెన్యూ అధికారి కుటుంబం ఆత్మహత్య కలకలం రేపింది. నర్మదాపురం జిల్లాలో ఓ రెవిన్యూ అధికారి రైలు పట్టాలపై తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. రైలు పట్టాల సమీపంలో ఓ కారులో అతని ఇద్దరు కుమారుల మృతదేహాలు లభ్యమయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం..అజయ్ ధకడ్ అనే వ్యక్తి రైసెన్ జిల్లాలోని ఉదయ్‌పురాలో రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్నాడు. అతడు ఆదివారం మధ్యాహ్నం పిపారియా రైల్వే స్టేషన్ సమీపంలో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
జోగులాంబ గద్వాల జిల్లా.

ఫారం -VII

రూడి ప్రకటన (వల్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము- 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25 (1) ననుసరించి)

జిల్లా కలెక్టర్, జోగులాంబ గద్వాల
ప్రొసీడింగ్ నెం. G/467/2026 **తేదీ: 29.09.2026**

ప్రత్యేక ఉపకలెక్టర్ (భూ.సే) జే.ఎల్.ఐ.పి,
లెఖ నెం. E/45/2023 **తేదీ: 28.09.2026**

జిల్లా రాజపత్రం నెం. 60/2026

ఈ దిగువ నిర్దిష్ట పరిచిన జోగులాంబ గద్వాల జిల్లా, కె.టి. దొడ్డి మండలము అప్పనకొండనహళ్లి గ్రామము విస్తీర్ణము **Ac. 14.325 Cts** ప్రజా ప్రయోజనం నిమిత్తము అనగా నలసోమనాద్రి గట్టు ఎత్తిపోతుల పథకము యొక్క ఎడమ ప్రధాన కాలువ నిర్మాణ నిమిత్తము, అవసరమై ఉన్నదని భావించనైనది.

కావున జోగులాంబగద్వాల జిల్లా, కె.టి. దొడ్డి మండలము అప్పనకొండనహళ్లి గ్రామము విస్తీర్ణము **Ac. 14.325 Cts** గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్ట్ నిర్మాణమునకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

ఎ. నెం.	సర్వే నెం.	భూమి విధం (పట్టా/ప్రభుత్వ/జాగా మొ.)	భూమి రకం (మెట్ట / తరి మొ.)	భూసేకరణకు అవసరమయ్యే విస్తీర్ణం ఎ. సెం.లు	పేరు / చిరునామా (భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు)	చెట్లు, వస్తువులు, కట్టడాలు రకం, విస్తీర్ణం, వగైరాలలో
1	2	3	4	5	6	7
1	10	పట్టా	మెట్ట	1.20	1) Hr. ఆంజనేయులు S/o పల్లె భీమయ్య 2) నర్సింహులు S/o రంగప్ప 3) ఎం.సంజీవులు S/o రంగప్ప 4) కంగారు పాగంట S/o ఎల్లప్ప 5) కంగారు గోపి S/o ఎల్లప్ప 6) కె. సురేష్ S/o కె. మహదేవ్ 7) దొడ్డయోళ్ల రామలింగమ్మ W/o పాగంటప్ప 8) Md. చంద్ పాషా S/o మహిబూబ్ సాహెబ్ 9) కమర్తి వాణి W/o కమర్తి వేణుగోపాల్ 10) కుర్వ మహదేవ్ S/o కుర్వ నారాయణ **అనుభవదారులు:-** 1) రామలింగం S/o పాగంట 2) మహదేవ్ S/o నారాయణ 3) సురేష్ S/o మహదేవ్ 4) Md. చాంద్ బాషా S/o మహబూబ్ సబ్ 5) నర్సింహులు S/o రంగప్ప	ట్యాంక్, పైపులైన్
2	15	పట్టా	మెట్ట	0.875	1) హరిజన దావీదు S/o బాబు 2) రామయ్య S/o బాబు 3) సంతోషమ్మ W/o రామయ్య 4) గీతమ్మ W/o దావీదు **అనుభవదారులు:-** 1.H.రామయ్య S/o బాబు	(95) మామిడి చెట్లు, (58) టేకు చెట్లు
3	30	ప్రభుత్వ భూమి	మెట్ట	2.55	1) Hr. ఖాజమ్మ W/o H.గోకరప్ప 2) లత W/o మునిస్వామి 3) మణెమ్మ W/o చిన్న మల్లయ్య 4) నరేంద్ర S/o పెద్ద మల్లయ్య 5) నవీష్ S/O జంగీలయ్య 6) కవిత W/o వెంకటేష్ **అనుభవదారులు:-** 1) మీసాల బోలబండి S/o పెద్ద తిమ్మయ్య 2) లక్ష్మి W/o కాశీమయ్య 3) భాజమ్మ W/o గోర్కరప్ప 4)లత W/o మునిస్వామి	(144) మామిడి చెట్లు, (02) కొబ్బరి చెట్లు
4	46	ప్రభుత్వ భూమి	మెట్ట	1.45	1) లక్ష్మి W/o కాశీమయ్య 2) బైని తిప్పయ్య S/o భీమయ్య 3) కుర్వ పెద్దతాయప్ప S/o కాశీమన్న 4)Hr. పద్మమ్మ W/o శివప్ప 5) కుర్వ నర్సింహ S/o చిన్న నర్సయ్య 6) కె.నర్సమ్మ W/o తాయప్ప 7) పెద్ద నర్సయ్య S/o దస్తగిరి 8) Hr. బుడ్డన్న S/o నర్సయ్య 9) నవరప్ప S/o పెద్దకుర్వ నర్సింహులు 10)హరిజన నాగప్ప S/o భీమయ్య 11) నర్సమ్మ W/o కుర్వ బజరెప్ప 12) వీరమ్మ W/o ఉమేష్ 13) చాకలి శాంతమ్మ W/o తిమ్మప్ప 14) కుర్వ చిన్న తాయప్ప S/o కాశీమన్న 15) తిమ్మప్ప S/o పెద్ద నర్సయ్య 16) కోమిటి వెంకటేశ్వర్లు S/o హనుమంతయ్య 17) తెలుగు అంజనమ్మ W/o జంబయ్య 18)మీసాల బోలుబండి S/o తిమ్మయ్య 19) తిమ్మప్ప S/o నర్సప్ప 20) పెద్ద తాయమ్మ W/o నర్సప్ప 21) చిన్నా తాయమ్మ W/o నర్సప్ప 22) శివమ్మ W/o Hr.నాగప్ప 23) T.యెల్లప్ప S/o T.నవరప్ప **అనుభవదారులు:-** 1) లక్ష్మి W/o కాశీమయ్య 2) భాజమ్మ W/o గోకరప్ప 3)లత W/o మునిస్వామి	
5	62	పట్టా	మెట్ట	1.25	1) Hr. రమేష్ S/o కర్రయ్య 2)హరిజన ప్రకాష్ S/o నర్సన్న 3) తిమ్మప్ప S/o సాంబయ్య 4) ఈగల యెల్లప్ప S/o బొడ్డన్న 5) ఈగల తిమ్మప్ప S/o నవరన్న 6) ఈగల గాలెప్ప S/o తిక్కన్న 7) పార్వతి W/o కర్రెప్ప 8) Hr.దావీదు S/o ముసు హనుమంతు 9) ఈగల నవరప్ప S/o నర్సప్ప 10) ఈగల భీమయ్య S/o కర్రయ్య 11) శకిళ S/o అంజప్ప 12)జయరాజు S/o హరిజన తిక్కన్న 13) బత్తిని మార్కండేయ S/o హరిజన తిక్కన్న **అనుభవదారులు:-** 1) ప్రకాష్ S/o నర్సప్ప 2) సామేలు S/o నర్సప్ప 3) దవీదు S/o ఊసా హనుమంతు 4) నవరప్ప S/o పెద్ద నర్సప్ప 5) యల్లప్ప S/o నర్సప్ప 6) గాలప్ప S/o తిక్కప్ప	(02) పైపులైన్లు, (01) దానిమ్మ చెట్లు, (01) నేరేడు చెట్లు, (02) సేవ చెట్లు, (01) నిమ్మ చెట్లు, (01) కొట్టం, 3×4 పైపులైన్
6	64	ప్రభుత్వ భూమి	మెట్ట	3.775	16)హరిజన రూతమ్మ W/o భీమయ్య 17) హరిజన్ రాజమ్మ W/o సామేలు 18) Hr. తాయమ్మ W/o తిమ్మప్ప 19) గగుపదప్పు S/o పరప్ప 20) హరిజన్ నడిపెన్న S/o పెద్ద నర్సయ్య 21) కుర్వ ఉమేష్ S/o బజరప్ప 22) ఉలిగిప్ప S/o హరిజన బసయ్య 23) ఉలిగమ్మ W/o హరిజన తిమ్మప్ప 24) నర్సిములు S/o నర్సప్ప 25) వడ్డె నాగమ్మ W/o బోయ నర్సింహులు 26)ప్రభు S/o హరిజన్ ప్రకాష్ 27) కె.పాపమ్మ W/o హరిజన్ ఈరన్న 28) తిములమ్మ W/o తిమ్మాయి 29) కటిక రాజు S/o కటిక శంకర్‌జీ 30) గోపనమోని ప్రకాష్ S/o గోపనమోని వెంకటేష్ 31) దన్నాడ ఐలమ్మ W/o దన్నాడ జంగీలయ్య 32) దాసరి శ్రీశైలం S/o దివంగత మల్లేష్ 33) కె. నరేష్ కుమార్ S/o కంటెకర్ ఆనంద్ 34) గోపనమోని చంద్రశేఖర్ S/o దివంగత నారాయణ 35) గోపనమోని మల్లేష్ S/o గోపనమోని పాండు 36) దన్నాడ జంగయ్య S/o పోచయ్య 37) అక్కలదేవ్ రాహుల్ S/o అక్కలదేవ్ లింగమయ్య 38) బండారు రవి కుమార్ S/o బండారు యాదయ్య 39) అక్కలదేవ్ రాకేష్ S/o అక్కలదేవ్ లింగమయ్య 40) శేరి హరి శంకర్ S/o శేరి పెంటయ్య 41) సారా అనిత W/o సారా బాలోజీ 42) కటికి మహేష్ S/o కటికే కిషన్ 43) కటికే వనజ W/o కాటికే మహేష్ 44) కటిక సునీత W/o కటిక రాజు 45) కరిక రమేష్ S/o కటిక వెంకటేష్ 46) కటిక శ్యామలాల్ S/o కటిక వెంకటేష్ 47) బయ్యకర్ నర్సింగ్ రావు @ కటిక నర్సింగ్ రావు S/o కిషన్ 48) బయ్యకర్ రాజు @ కటిక రాజు S/O కటిక వెంకటేష్ 49) కె.మారుతమ్మ W/o కె. పాగంటప్ప 50)జయమ్మ W/o హరిజన నల్లన్న 51) బెళం పెద్ద ఈరన్న S/o హరిజన నర్సయ్య 52) మీసాల మారెప్ప S/o హరిజన నర్సయ్య 53) బెల్లం మరియమ్మ W/o నర్సింహులు 54) బెల్లం సూరయ్య S/O హరిజన్ నర్సయ్య 55) H. గోవిందు S/o చిన్న నర్సయ్య 56) గల్లా శ్రీకాంత్ S/o గల్లా నర్సింహ **అనుభవదారులు:-** 1) ఉమేష్ S/o నర్సప్ప 2) గురుపాద S/o పరిచయ 3) రమేష్ S/o ఈగల కర్రెప్ప 4)రూతమ్మ W/o భీమయ్య 5)తిమ్మప్ప S/o ఈగల సవరప్ప 6) గాలప్ప S/o తిక్కప్ప 7) యల్లప్ప S/o నర్సప్ప 8) లక్ష్మ య్య S/o పెద్ద నర్సప్ప	బావి (02) పైపులైన్
7	94	పట్టా	మెట్ట	1.05	1) పగిడి అచ్యుతమ్మ W/o పగిడి కృష్ణారెడ్డి 2) పగిడి సుజని / పగిడి రవీందర్ 3) కుర్వ ఉమేష్ S/o బజరప్ప 4) కృష్ణవర్ధన్ రెడ్డి S/O ధర్మారెడ్డి 5) రిల్లి రమేష్ S/o రిల్లి ఆంజనేయులు 6) టి.చంద్రకళ W/O టి. పురేందర్‌రెడ్డి 7) జి.శకిళ W/o గౌపుళ్ల చిన్నహనుమంతు **అనుభవదారులు:-** 1) Existing BT రోడ్డు 2)అచ్యుతమ్మ W/o కృష్ణా రెడ్డి 3) సుజని W/o రవి 4) రవి S/o కృష్ణా రెడ్డి	
8	95	పట్టా	మెట్ట	2.175	1) P. రవీందర్ S/o కృష్ణా రెడ్డి 2) కుర్వ ఉమేష్ S/o బజరప్ప 3) తోక దేవదాస్ S/o హనుమంతు 4) తోక జములమ్మ W/o చిన్న హనుమంతు 5) తోక భాగ్యమ్మ W/o తోక నర్సింలు **అనుభవదారులు:-** 1) అచ్యుతమ్మ W/o కృష్ణా రెడ్డి 2) సుజని W/o రవి 3) రవి S/o కృష్ణా రెడ్డి 4) భాగ్యమ్మ W/o నర్సింహులు 5) తోక ములమ్మ W/o తోక హనుమంతు 6) ఉమేష్ S/o నర్సప్ప	(90) మామిడి చెట్లు, బోరువెల్, పైపులైన్

విస్తీర్ణం : 14.325

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన(డిక్లరేషన్) జారీ చేయనైనది. ఇట్టి భూసేకరణ వలన ఎవ్వరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధి కోల్పోలేదు. కావున పునరావాసంమరియు పునరూపాధి కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

విస్తీర్ణము 14.325సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన(డిక్లరేషన్) జారీ చేయనైనది.ఇట్టి భూసేకరణ వలన ఎవ్వరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధి కోల్పోలేదు. కావున పునరావాసంమరియు పునరూపాధి కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు. భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదాకొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటినిస్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, గద్వాల గారి కార్యాలయములో పరిశీలించుకొనునిమిత్తము అందుబాటులో ఉండును.

సెప్షల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, గద్వాల — **అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జోగులాంబ గద్వాల జిల్లా** — **కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా**

DIPR RO NO. 1059/LA/PP/Advt/Pub/2026-27

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
జోగులాంబ గద్వాల జిల్లా.

ఫారం -VII

రూడి ప్రకటన (వల్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము - 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25 (1) ననుసరించి)

జిల్లా కలెక్టర్, జోగులాంబ గద్వాల
ప్రొసీడింగ్ నెం. G/466/2026 **తేదీ: 05.10.2026**

ప్రత్యేక ఉపకలెక్టర్ (భూ.సే) జే.ఎల్.ఐ.పి,
లెఖ నెం. E/46/2023 **తేదీ: 28.09.2026**

జిల్లా రాజపత్రం నెం. 64/2026

ఈ దిగువ నిర్దిష్ట పరిచిన జోగులాంబ గద్వాల జిల్లా, గట్టు మండలము మాచర్ల గ్రామము విస్తీర్ణము **Ac.23.225 Cts** ప్రజాప్రయోజనం నిమిత్తము అనగా నలసోమనాద్రి గట్టు ఎత్తిపోతుల పథకము యొక్క ఎడమ ప్రధాన కాలువ నిర్మాణ నిమిత్తము, అవసరమైఉన్నదని భావించనైనది.

కావున జోగులాంబగద్వాల జిల్లా, గట్టు మండలము మాచర్ల గ్రామము విస్తీర్ణము **Ac.23.225 Cts** గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్ట్ నిర్మాణమునకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

ఎ. నెం.	సర్వే నెం.	భూమి విధం (పట్టా/ప్రభుత్వ/జాగా మొ.)	భూమి రకం (మెట్ట / తరి మొ.)	భూసేకరణకు అవసరమయ్యే విస్తీర్ణం ఎ. సెం.లు	పేరు / చిరునామా (భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు)	చెట్లు, వస్తువులు, కట్టడాలు రకం, విస్తీర్ణం, వగైరాలలో
1	2	3	4	5	6	7
1	448	పట్టా	మెట్ట	1.55	1) బోయ అంజనమ్మ W/o ఓరుగు చిన్న తిమ్మప్ప 2) వరుగు నర్సప్ప S/o నాగ 3) వ

కోలిండియా తరహాలో సింగరేణి అధికారులకు వేతనాలు

కొత్త వేతనాల ప్రకారం అధికారుల బేసిక్ వేతనాలు :

క్యాడర్	పాత బేసిక్	కొత్త బేసిక్ వేతనం
ఈ1	రూ.40,000	రూ.60,000
ఈ2	రూ.50,000	రూ.70,000
ఈ3	రూ.60,000	రూ.80,000
ఈ4	రూ.70,000	రూ.90,000
ఈ5	రూ.80,000	రూ.1,00,000
ఈ6	రూ.90,000	రూ.1,20,000
ఈ7	రూ.1,00,000	రూ.1,20,000

ప్రజాపక్షం/హైదరాబాద్: కోలిండియా తరహాలో వేతనాలను అమలు చేస్తూ సింగరేణి యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకుంది. తద్వారా ఎగ్జిక్యూటివ్ క్యాడర్1 నుంచి ఎగ్జిక్యూటివ్ క్యాడర్7 వరకు ఉన్న సుమారు 18వందల మంది అధికారులకు ప్రయోజనం చేకూరనుంది. సవరించిన బేసిక్ వేతనాలు 2017 జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయి. అయితే సింగరేణి బోర్డు ఆమోదం తెలిపిన సెప్టెంబర్ 25, 2026 నుంచి వర్తిస్తాయి. ఈ పెరిగిన వేతనాలను అక్టోబరు నెల జీతాల నుంచి చెల్లించనున్నారు. సవరించిన వేతనాల అమలుకు సంబంధించి సంస్థ డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పోట్రు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

కోలిండియాలో వేతన అసమానతల నేపథ్యంలో, మహారత్న సంస్థల వేతన విధానాన్ని తమకు అమలు చేయాలని కోలిండియా అధికారులు కోరారు. ఆ ప్రతిపాదనకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, కోలిండియా యాజమాన్యం ఆమోదం తెలిపాయి. అదే విధానాన్ని సింగరేణి సంస్థలోనూ అమలు చేయాలని సంస్థ అధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను విజ్ఞప్తి చేశారు. ఇందుకు భట్టి విక్రమార్క స్పందిస్తూ దసరాలోపు అధికారులకు శుభవార్త అందేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ అంశంపైన సింగరేణి యాజమాన్యం ఒక కమిటీని ఏర్పాటు చేసి, దాని నివేదిక ఆధారంగా బోర్డు ఆమోదంతో వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకున్నారు. తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు సింగరేణి అధికారుల సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఇటీవలే దసరా సందర్భంగా సింగరేణిలోని దాదాపు 39 వేల మంది కార్మికులకు, ఉద్యోగులకు ప్రజా ప్రభుత్వం తీపి కబురుగా రూ 596 కోట్లను బోనస్ అందించిన విషయం తెలిసిందే. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణిలోని కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించి వారికి రూ.5,500ల చొప్పున బోనస్ ను ప్రకటించారు.

బహుముఖ పోరాట వ్యవస్థగా నావికాదళం

వైస్–చీఫ్ అజయ్ కొచ్చార్ వెల్లడి

న్యూఢిల్లీ: ఆకాశం–సముద్రం మొదలు కృత్రిమ మేధస్సు,క్వాంటం టెక్నాలజీ వరకూ భారత నావికాదళం ఒక బహుముఖ పోరాట వ్యవస్థగా రూపుదాల్చడానికి చురుగ్గా ప్రయత్నాలు జరుగుతున్నాయని నౌకాదళం ఉప ప్రధానాధిపతి (విసిఎన్ఎస్) వైస్ అడ్మిరల్ అజయ్ కొచ్చార్ చెప్పారు. న్యూఢిల్లీలో సోమవారం ఆయన పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ,కేవలం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నావికాదళం అందిపుచ్చుకుని నైపుణ్యం సంపాదించడమేకాకుండా, యుద్ధరంగంలో నిర్వహణాపరమైన సామర్థ్యాలను కూడా సాధించేందుకు కృషి జరుగుతోందని చెప్పారు. భారత నావికాదళం బహుముఖ పోరాట వ్యవస్థగా రూపుదాల్చడానికి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నామన్నారు.

పశ్చిమాసియాలో ప్రస్తుతం కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు, రూపుదిద్దుకుంటున్న సంఘర్షణల నుండి సముద్ర సరిహద్దులను సంరక్షించుకోవడంలో నావికాదళం పాత్ర గురించి పాత్రికేయులు ప్రశ్నించారు. అటు ఆలోచనాత్మకంగానూ, ఇటు నైపుణ్య ప్రయోగంతో సైనిక మోహరింపు విషయాలపై నావికాదళం దృష్టి కేంద్రీకరించేలా ప్రస్తుత సంక్షోభం పురిగొల్పిందన్నారు. ఆపరేషన్ ఊర్జా సురక్షా గురించి కూడా ఆయన ప్రస్తావించారు. కీలకమైన సముద్ర మార్గాలలో పోరాటంమధ్య చిక్కుకున్న భారత నావికులను కాపాడి సురక్షితంగా తీరానికి చేర్చేందుకు ఆపరేషన్ ఊర్జాను ప్రారంభించారు. ఇటీవలి పరిణామాలన్నీ భారత నావికాదళంలో భారీ మార్పులు సాధించడానికి దోహదం చేశాయన్నారు.

స్టార్ గేజింగ్ 'ఎక్స్‌ప్లోరా 2.0' అద్భుతం!

భద్రకాళి ట్యాంక్‌బండ్‌పై ఖగోళ విజ్ఞాన సందడి..

కుటుంబ సమేతంగా విచ్చేసి శశాంక్ భూపతిని అభినందించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : ఆకాశంలోని గ్రహాలు, నక్షత్రాలను దగ్గరగా చూడాలనుకుంటున్నారా? అంతరిక్షంలో విహరిస్తున్న అనుభూతిని ప్రత్యక్షంగా పొందాలనుకుంటున్నారా? అయితే వరంగల్‌లోని భద్రకాళి ట్యాంక్‌బండ్‌కు వెళ్లాల్సిందే! ఒకవైపు భారీ టెలిస్కోపులతో గ్రహ నక్షత్రాల వీక్షణ.. మరోవైపు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వైజ్ఞానిక ప్రదర్శనలు.. ఇంకోవైపు వర్చువల్ రియాలిటీ (విఆర్) సాంకేతికతతో అంతరిక్ష యానం అనుభూతి! ఇలా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందిస్తూ, కుటుంబ సభ్యులకు సరికొత్త అనుభవాన్ని అందిస్తూ వరంగల్‌లో 'స్టార్ గేజింగ్ 2.0' కార్యక్రమం విశేష ఆదరణ పొందుతోంది.ఈ కార్యక్రమానికి రోజురోజుకూ సందర్శకుల తాకిడి పెరుగుతోంది. ముఖ్యంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో భద్రకాళి ట్యాంక్‌బండ్ సందడిగా మారుతోంది. ఈ క్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ నిన్న సాయంత్రం కుటుంబ సమేతంగా కార్యక్రమానికి విచ్చేసి, టెలిస్కోపుల ద్వారా అంతరిక్ష వీక్షణను ఆస్వాదించారు. కార్యక్రమ నిర్వహణను, విద్యార్థుల్లో విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించే ప్రయత్నాన్ని అభినందిస్తూ శశాంక్ భూపతిని ప్రశంసించారు.

విఆర్ తో అంతరిక్షంలో విహరిస్తున్న అనుభూతి!

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న వర్చువల్ రియాలిటీ (విఆర్) సెట్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సాంకేతిక పరికరం ద్వారా తాము నిజంగానే అంతరిక్షంలో విహరిస్తున్నట్లుగా అనిపిస్తోందని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పుస్తకాల్లో చదివే అంతరిక్ష విశేషాలను ఆధునిక సాంకేతికత ద్వారా అనుభూతి చెందే అవకాశం లభించడం విద్యార్థులకు సరికొత్త అనుభవంగా మారుతోంది.

చిన్నారులను ఆకట్టుకుంటున్న వైజ్ఞానిక బొమ్మలు

టెలిస్కోపుల ద్వారా గ్రహ నక్షత్రాల వీక్షణతో పాటు ఇక్కడ ఏర్పాటు చేసిన వైజ్ఞానిక స్టాల్స్ కూడా సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా విద్యార్థుల కోసం కార్డ్‌బోర్డులతో రూపొందించిన రోబోటిక్ మినియేచర్స్, సోలార్ కార్లు, హైడ్రాలిక్ లిఫ్టులు, అయస్కాంత శక్తితో పనిచేసే వివిధ రకాల నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించే ఈ నమూనాలు పిల్లల్లో సృజనాత్మకతను, ప్రయోగాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు దోహదపడుతున్నాయి. మరో విశేషమేమిటంటే, ఇలాంటి వైజ్ఞానిక నమూనాలు కేవలం రూ.200 నుంచి రూ.500 లోపు ధరలకే అందుబాటులో ఉండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు.

పలు జిల్లాల నుంచి విద్యార్థుల రాక

ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు, విజ్ఞానాభిమానులు తరలివస్తున్నారు. ఖగోళ శాస్త్రం, అంతరిక్ష పరిశోధనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి ఉన్నవారికి ఈ కార్యక్రమం ఒక చక్కని వేదికగా నిలుస్తోంది. ముఖ్యంగా విద్యార్థులు ప్రత్యక్షంగా చూసి, ప్రశ్నించి, తెలుసుకునే అవకాశం ఉండటం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొస్తోంది.

ఈ నెల 28 వరకు స్టార్ గేజింగ్

ఇస్రో స్పేస్ ట్యూటర్,ఎటిడిఆర్ ఎల్ వ్యవస్థాపకుడు, హనుమకొండకు చెందిన శశాంక్ భూపతి ఆధ్వర్యంలో, కుడా సౌజన్యంతో ఈ నెల 11న భద్రకాళి ట్యాంక్‌బండ్‌పై ప్రారంభమైన భారీ టెలిస్కోపులతో స్టార్ గేజింగ్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమం ఈ నెల 28వ తేదీ వరకు కొనసాగుతుందని శశాంక్ భూపతి తెలిపారు.

అంగారక గ్రహానికి నేడు జపాన్ వ్యోమనౌక

2031లో నమూనాలతో తిరిగి రాక



టోక్యో: అంగారక గ్రహం చుట్టూ తిరుగుతున్న చంద్రుళ్ళ గుట్టు తెలుసుకునేందుకు జపాన్‌కు చెందిన మార్స్ మూన్ ఎక్స్‌ప్లొరేషన్(ఎంఎంఎక్స్)పేరుతో అంతరిక్ష వ్యోమనౌక మంగళవారం బయలుదేరనున్నది. తనెగాషిమా అంతరిక్ష కేంద్రం నుండి మంగళవారం తెల్లవారుజామున 4.41 గంటలకు ఈ నౌక బయలుదేరుతుంది. ఈ నౌక సంబంధిత గ్రహ నమూనాలను సేకరించి 2031లో భూమికి తిరిగి వస్తుంది.ఆ సమయంలో దక్షిణ ఆస్ట్రేలియాలోని ఊమెరా ప్రాంతంలో ఈ నౌక దిగుతుందని అంచనావేశారు.ఈ అంతరిక్ష నౌక దాదాపు 10నెలల పాటు ప్రయాణం చేసి 2027 ఆగస్టునెలలో అంగారక గ్రహ కక్ష్యలోకి ప్రవేశించి తన కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. దీర్ఘకాలంగా శాస్త్రవేత్తలకు పెద్ద ప్రశ్నార్థకంగా మారిన అంగారక గ్రహ చంద్రుళ్ళు ఫోబోస్, డైమోస్‌ల గురించి న రహస్యాలను బయటపెట్టే సమాచారం లభిస్తుందని విశ్వసిస్తున్నారు.ఈ అంతరిక్ష నౌక మొదట డైమోస్‌ను చేరుకుని అధ్యయనం చేసి నమూనాలు సేకరిస్తుంది. ఆ తర్వాత ఫోబోస్‌పైపు దృష్టిసారిస్తుంది.అంగారకుడి చుట్టూ తిరుగుతున్న ధూళి, రాళ్ళను సేకరిస్తుంది. అంగారకుడికి ఉపగ్రహాలుగా దాని కక్ష్యలో తిరుగుతున్న ఈ చిన్న చిన్న ఉపగ్రహ చంద్రుళ్ళపైకి ఇప్పటివరకూ ఏ దేశమూ రోవర్‌లను ల్యాండింగ్ చేయలేదు. ఇదే మొట్టమొదటి ప్రయోగం. ఎందుకంటే వీటి ఉపరితలంపైన రోవర్లను ల్యాండింగ్ చేయ డం అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ. ఆకర్షణశక్తి కి సంబంధించిన అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి.ఈ అంతరిక్ష నౌకలో ఉండే రోబోటిక్ చేతులు ఈ చంద్రుళ్ళ నమూనాలను సేకరిస్తాయి. 10 గ్రాముల ధూళిని ఇది సేకరిస్తుంది.ఈ మిషన్ విజయవంతంగా పూర్తి చేయడంకోసం జపాన్ అంతరిక్ష సంస్థకు నాసా సహా పలుదేశాలు సాంకేతిక సహాయం అందజేస్తున్నాయి. అంగారక గ్రహం చుట్టూ తిరుగుతున్న ఈ రెండు చంద్రుళ్ళు గతంలో ఈ గ్రహంలో అంతర్భాగంగానే ఉండి ఉంటాయని,కొన్ని వందల కోట్ల సంవత్సరాలక్రితం ఏదో గ్రహశకలం ఢీకున్నందువల్ల విడిపోయిన ధూళి, రాళ్ళు రెండు సహజసిద్ధ ఉపగ్రహాలుగా రూపుదాల్చి దాని కక్ష్యలోనే తిరుగుతున్నాయని ప్రస్తుతానికి శాస్త్రవేత్తలు అంచనావేస్తున్నారు. ఈ విధంగా మొదటిసారి అంగారక గ్రహానికి సంబంధించిన నమూనాలను భూమికి తీసుకువచ్చి పరిశోధనలు చేసే ఉద్దేశంతో ప్రయోగిస్తున్న మొట్టమొదటి అంతరిక్ష నౌక ఇదే.ఈ లక్ష్యని ర్దేశం చేసుకున్న జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లొరేషన్ ఏజన్సీ(జెఎఇఎ) ఈ ఎంఎంఎక్స్ సాహస ప్రయోగానికి తెరలేపింది.

కాంగ్రెస్ నేతలకు బిఆర్ఎస్ లీగల్ సెల్ నోటీసులు

ప్రజాపక్షం/హైదరాబాద్: బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కొండపోచమ్మ సాగర్ నీటిని కెసిఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు బిఆర్ఎస్ లీగల్ సెల్ నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, లీగల్ సెల్ ఇన్‌చార్జ్ సోమ భరత్ కుమార్ నోటీసులను పంపించారు. తమ సోషల్ మీడియా ఖాతాల్లో చేసిన సంబంధిత పోస్టులను తక్షణమే బేషరతుగా తొలగించి, తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టులపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని, నోటీసులకు స్పందించకపోతే పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని బిఆర్ఎస్ స్పష్టం చేసింది.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ)
ఫారం - VI
(ప్రాథమిక నోటిఫికేషన్)

పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైనపరిహారాన్ని పొందే హక్కు చట్టం, భూసేకరణ పునరుపాధి- 2013, కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్ (1) ను అనుసరించి.

కలెక్టర్ ఫైల్ నం.G1/445/2022 తేది: 17.10.2026
రెవెన్యూ డివిజనల్ అధికారి ఫైల్ నం.B/22/2026 తేది: 17.10.2026
గెజిట్ ఫైల్ నం. 85/2026 తేది: 17.10.2026

తెలంగాణ ప్రభుత్వము/ జిల్లా కలెక్టర్, సిద్ధిపేట గారు దిగువ నిర్దిష్ట పరచిన సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలము తపాస్ పల్లి గ్రామములో ఉన్న భూమి సుమారు **ఎకరములు 44.00 గుంటలు** ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా శ్రీ కొమురవెల్లి మల్లన్న సాగర్ నుండి తపాస్ పల్లి రిజర్వాయర్ వరకు ఫీడర్ కాలువ నిర్మాణ నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని సేకరించుటకు నిర్ణయించి భూసేకరణ పునరుపాధి. పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము G.O. Ms No.35, I&CAD (LA.R&R/A2) Dept., dt. 30.06.2017 ద్వారా నీటిపారుదల మరియు కమాండ్ ఏరియ డెవలప్‌మెంట్ శాఖా వారు 10-A అనుసరించి సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ మరియు ఆహార భద్రతను మినహాయింపు ఇవ్వనైనది.

జిల్లా కలెక్టర్, సిద్ధిపేట గారు RFCTLARR చట్టం, 2013 లోని 43 (1)& 3(V) నిబంధనల ప్రకారం పునరావాస మరియు పునరుపాధి విధులను నిర్వహించడానికి సిద్ధిపేట జిల్లాలోని వివిధ ప్రాజెక్టులలో భూములను సేకరించడానికి అధనపు కలెక్టర్ (రెవెన్యూ) సిద్ధిపేట గారిని ప్రాజెక్ట్ పాలనాధికారిగా నియమించినారు.

పై ప్రాజెక్టుకు సంబందించిన భూసేకరణ పనులను చేపట్టుటకు చట్టంలోని నిబంధనలననుసరించి జిల్లా కలెక్టర్, సిద్ధిపేట గారు ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ, యూనిట్-1, కాళేశ్వరం ప్రాజెక్ట్ సిద్ధిపేట గారిని భూ సేకరణ అధికారిగా నియమించనైనది.

కావున సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలము తపాస్ పల్లి గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణము **ఎకరములు 44.00 గుంటలు** గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారికి భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం, ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేయనైనది.

షెడ్యూల్ - I

గ్రామము: తపాస్‌పల్లి మండలము: కొమురవెల్లి జిల్లా: సిద్ధిపేట

క్రమ సంఖ్య	సర్వే నెం. / సబ్ డివిజన్ నెం.	భూమి రకం	విస్తీర్ణం (హె.ఏ.లో)	పట్టాదారు పేరు	అనుభవదారు	సరిహద్దులు: తూర్పు	దక్షిణం	పశ్చిమం	ఉత్తరం	నిర్మాణాలు వృక్షములు ఇతర నిర్మాణాలు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	53/D	పట్టా	0.00 1/2	1.ములుగు లక్ష్మి భర్త: ఎర్రమల్లయ్య	1.ములుగు లక్ష్మి భర్త: ఎర్రమల్లయ్య	59	93	52	54	
2	53/F	పట్టా	0.00 1/2	2.ములుగు శ్రవణ్ తండ్రి: నర్సయ్య	2.ములుగు శ్రవణ్ తండ్రి: నర్సయ్య	59	93	52	54	
3	53/N	పట్టా	0.00 1/2	3.పుట్ట మల్లమ్మ భర్త:యాదయ్య	3.ములుగు బాలకిష్టయ్య తండ్రి:కిష్టయ్య	59	93	52	54	
4	53/M	పట్టా	0.00 1/2	4.ములుగు బాబు తండ్రి: నర్సయ్య	4.ములుగు బాబు తండ్రి: నర్సయ్య	59	93	52	54	
5	53/H	పట్టా	0.00 1/2	5.ములుగు యాదగిరి తండ్రి: బాలయ్య	5. ములుగు యాదగిరి తండ్రి: బాల నర్సయ్య	59	93	52	54	
6	53/I	పట్టా	0.00 1/2	6.ములుగు పెద్దనర్సయ్య తండ్రి: సాయులు	6.ములుగు పెద్దనర్సయ్య తండ్రి: సాయులు	59	93	52	54	
7	53/K	పట్టా	0.00 1/2	7.ములుగు వజ్రమ్మ భర్త: రామయ్య	7.ములుగు వజ్రమ్మ భర్త: రామయ్య	59	93	52	54	
8	53/J	పట్టా	0.00 1/2	8.ములుగు లచ్చమ్మ భర్త:చిన్న నర్సయ్య	8.ములుగు లచ్చమ్మ భర్త: చిన్న నర్సయ్య	59	93	52	54	
			0.04		మొత్తం					
9	54/A	పట్టా	0.22	ములుగు పెద్దరాజయ్య తండ్రి: మల్లయ్య	ములుగు పెద్దరాజయ్య తండ్రి: మల్లయ్య	55	73	53	54/2	1 బోర్ 5 వేపచెట్లు 3 వేపచెట్లు
10	54/B	పట్టా	0.11	ములుగు సాయిలు తండ్రి: పోచయ్య	ములుగు సాయిలు తండ్రి: పోచయ్య	55	73	53	54/2	4 కొబ్బరి చెట్లు 1 బోర్ 3 వేపచెట్లు
11			0.11		ములుగు బాల మల్లు తండ్రి:పోచయ్య					
12	54/C	పట్టా	0.21	3.ములుగు బాలకిష్టయ్య తండ్రి: కిష్టయ్య	3.ములుగు బాలకిష్టయ్య తండ్రి: కిష్టయ్య	55	73	53	54/2	1. బాయి 300 పీట్ల పైప్‌లైన్ 2బోరు చెట్లు
13		పట్టా	0.08 1/2	1.హనుమంత్ భిక్షపతి తండ్రి:మల్లయ్య		55	-	53	54/2	
14		పట్టా	0.08 1/2	2.హనుమంత్ రాజు తండ్రి: మల్లయ్య		55	-	53	54/2	
15		పట్టా	0.03	1.ఈగ యాదయ్య తండ్రి:నర్సయ్య		55	-	53	54/2	
16	54	పట్టా	1.05	1.ములుగు లక్ష్మి భర్త: ఎర్రమల్లయ్య		55	-	53	54/2	కొత్త పంచాయతీ ములుగు గ్రామ సర్వే నంబర్ 54 యందు (1.24) గుంటలు, తండ్రి కిష్టయ్య, మల్లయ్య, నర్సయ్య, యాదగిరి, బాల నర్సయ్య, సాయిలు, పోచయ్య, బాల మల్లు, ఎర్రమల్లయ్య, లక్ష్మి భర్త: ఎర్రమల్లయ్య, శ్రవణ్ తండ్రి: నర్సయ్య, బాబు తండ్రి: నర్సయ్య, యాదగిరి తండ్రి: బాల నర్సయ్య, పెద్దరాజయ్య తండ్రి: మల్లయ్య, సాయిలు తండ్రి: పోచయ్య, బాల మల్లు తండ్రి:పోచయ్య, వజ్రమ్మ భర్త: రామయ్య, లచ్చమ్మ భర్త: చిన్న నర్సయ్య, పెద్దరాజయ్య తండ్రి: మల్లయ్య, యాదగిరి తండ్రి: బాల నర్సయ్య, సాయిలు తండ్రి: పోచయ్య, బాల మల్లు తండ్రి:పోచయ్య, బాలకిష్టయ్య తండ్రి: కిష్టయ్య, బిక్షపతి తండ్రి:మల్లయ్య, రాజు తండ్రి: మల్లయ్య, యాదయ్య తండ్రి: నర్సయ్య, బాబు తండ్రి: నర్సయ్య, లక్ష్మి భర్త: ఎర్రమల్లయ్య, శ్రవణ్ తండ్రి: నర్సయ్య, బాలకిష్టయ్య తండ్రి:కిష్టయ్య, బాబు తండ్రి: నర్సయ్య, యాదగిరి తండ్రి: బాల నర్సయ్య, పెద్దనర్సయ్య తండ్రి: సాయులు, వజ్రమ్మ భర్త: రామయ్య, లచ్చమ్మ భర్త: చిన్ననర్సయ్య, పెద్దరాజయ్య తండ్రి: మల్లయ్య, సాయిలు తండ్రి: పోచయ్య, బాల మల్లు తండ్రి:పోచయ్య, బాలకిష్టయ్య తండ్రి: కిష్టయ్య, బిక్షపతి తండ్రి:మల్లయ్య, ఎర్రమల్లయ్య, లక్ష్మి భర్త: ఎర్రమల్లయ్య, శ్రవణ్ తండ్రి: నర్సయ్య, రాజు తండ్రి: మల్లయ్య, యాదయ్య తండ్రి: నర్సయ్య, బాబు తండ్రి: నర్సయ్య, పెద్దనర్సయ్య తండ్రి: సాయులు, వజ్రమ్మ భర్త: రామయ్య, లచ్చమ్మ భర్త: చిన్ననర్సయ్య, పెద్దరాజయ్య తండ్రి: మల్లయ్య, సాయిలు తండ్రి: పోచయ్య, బాల మల్లు తండ్రి:పోచయ్య, బాలకృష్ణ తండ్రి: కిష్టయ్య, బిక్షపతి తండ్రి:మల్లయ్య, రాజు తండ్రి: మల్లయ్య, యాదయ్య తండ్రి: నర్సయ్య, బాబు తండ్రి: నర్సయ్య, పెద్దనర్సయ్య తండ్రి: సాయులు, వజ్రమ్మ భర్త: రామయ్య, లచ్చమ్మ భర్త: చిన్ననర్సయ్య, పెద్దరాజయ్య తండ్రి: మల్లయ్య, సాయిలు తండ్రి: పోచయ్య, బాల మల్లు తండ్రి:పోచయ్య, బాలకిష్టయ్య

హనీట్రాప్ (4వ పేజీ తరువాయి)

వివిధ మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా ఖాతాల్లో భద్రపరిచేవాడు. ఆ తర్వాత తానే ఆ అమ్మాయికి అన్నయ్యనంటూ బాధితులకు పరిచయం చేసుకునేవాడు. ఫోన్ కాల్స్, వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా సంప్రదించి, కొందరిని నేరుగా కలిసేవాడు. తన చెల్లెలితో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయిస్తానని బెదిరిస్తూ, బాధితుల నగ్న చిత్రాలు, వీడియోలను బయటపెడతానని భయపెట్టి డబ్బులు వసూలు చేసేవాడు.

నిందితుడి హనీట్రాప్‌లో అతడి డిప్లొమా చదివిన స్నేహితుడు కూడా చిక్కుకున్నట్లు పోలీసులు గుర్తించారు. అతడిని బెదిరించి రూ.4 లక్షలు వసూలు చేసినట్లు ప్రస్తుత కేసు దర్యాప్తులో వెల్లడైంది. అంతేకాకుండా పెట్టుబడులపై అధిక లాభాలు వస్తాయని నమ్మించి ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నుంచి సుమారు రూ.7 లక్షలు మోసం చేసినట్లు గుర్తించారు. మరో ఇద్దరు వ్యక్తుల నుంచి వరుసగా రూ.6.8 లక్షలు, రూ.7 లక్షలు వసూలు చేసినట్లు సమాచారం ఉందని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారాలపై మరిన్ని కేసులు నమోదయ్యే అవకాశం ఉంది.బషీర్‌బాగ్‌లోని డిజి లోన్స్ సంస్థలో పనిచేసిన సమయంలో జీతం అడ్వాన్స్‌గా రూ.16 వేలు తీసుకుని, సంస్థకు సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయినట్లు కూడా పోలీసులు పేర్కొన్నారు.

82 మంది బాధితులు.. ఇతర రాష్ట్రాలు, దేశాల వారూ..!

నిందితుడితో వెయ్యి మందికిపైగా వ్యక్తులు చాటింగ్ చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. వారిలో 82 మంది నగ్న చిత్రాలు, వీడియోలు పంపినట్లు గుర్తించారు. బాధితుల్లో ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, కర్ణాటక, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన 24 మంది ఉన్నట్లు వెల్లడించారు. దుబాయ్, టర్కీ, పాకిస్తాన్, కెనడా తదితర ప్రాంతాలకు చెందిన తొమ్మిది మంది బాధితుల వివరాలు కూడా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల్లో వైద్యులు, వ్యాపారవేత్తలు, లెక్చరర్లు, ప్రైవేటు ఉద్యోగులు, డెలివరీ సిబ్బంది, గిగ్ డ్రైవర్లు ఉన్నట్లు వెల్లడించారు

ఫ్రాన్స్ హోంమంత్రి రాజీనామా

- ఆమోదానికి మేక్రాన్ తిరస్కృతి
- కొత్త పోరాటానికి 'ఎల్లోవెస్ట్' ఉద్యమం పిలుపు
- అల్లర్లు, లూటీలు అడ్డుకునేందుకు కర్ఫ్యూ: లెకార్నూ
- 2,400 మంది అరెస్టు: 1000 మంది పోలీసులకు గాయాలు

పారిస్: ఫ్రాన్స్ చరిత్రలో ఎన్నడూలేనివిధంగా జరిగిన హింసాత్మక నిరసన ప్రదర్శనను అదుపుచేయడంలో విఫలమయ్యానని ప్రకటిస్తూ ఆ దేశ హోంశాఖామంత్రి లారెంట్ నూనెజ్ తన పదవికి రాజీనామా చేశారు.పోలీసులు అల్లరిమూకలను అదుపుచేయలేకపోయారని, పూర్తిగా పరిస్థితి వారి అదుపు తప్పిపోయి సంక్షోభానికి దారితీసిందని పేర్కొన్నారు. అల్లరిమూకలు, దోపిడీదారులు, అల్ట్రా లెఫ్ట్ ఈ హింసకు కారణమని ఆయన ఆరోపించారు.

హోంమంత్రి రాజీనామా పత్రాన్ని ఆమోదించేందుకు దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తిరస్కరించారు. ఈ సంక్షోభ పరిస్థితుల్లో పోలీసులకు అందుబాటులో ఉండేందుకు పదవిలో కొనసాగాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో అల్లరిమూకల అణచివేతకు కఠినమైన చర్యలు తీసుకోవాలని,వారిని అణచివేసేందుకు, లూటీలు అదుపు చేసేందుకు క్షేత్రస్థాయిలో సరికొత్త వ్యూహాలు అనుసరించాలని పిలుపు ఇచ్చారు. ఆదివారం రాత్రి ఆయన జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. అంతకు ముందు ప్రధానమంత్రి లెకార్నూతో కలిసి ఉన్నత స్థాయీ అధికారులతో అత్యవసర సమీక్షా సమావేవఃనిర్వహించారు. ఈ విధమైన అలవికాని హింసాకాండను ఎవ్వరూ సమర్థించబోరని మేక్రాన్ స్పష్టం చేశారు. రాబోయేకాలం లో దేశంలో కొన్ని ప్రాం తాలలో ర్యాలీలను, నిరసనలను నిషేధిస్తామని చెప్పారు. పోలీసు వ్యవస్థ ఈసారి మరింత బల ంగా సమైక్యంగా నిలబడి శాంతి భద్రతలను పరిరక్షిస్తుందని అన్నారు.

ఇదిలా ఉండగా, ఫ్రాన్స్‌వ్యాప్తంగా గడచిన శనివారం హింసాకాండ తర్వాత ఆదివారం సాయంత్రం కూడా పారిస్, లియోన్, మార్సెలియిన్ ఇతర నగ రాలలో అల్లరిమూకలు దోపిడీలకు పాల్ప డ్డాయి. 2,400 మందిని అరెస్టు చేశారు. మరోవైపు అల్లర్లను అదుపుచేయడంతో విద్యా ర్థులు,యువకులతో జరిగిన ఘర్షణల్లో 1000 మంది పోలీసులు గాయపడ్డారని భద్రతాధికారులు చెప్పారు. శనివారం మొదటివిడత నిరసనలో పాఠశాలల విద్యా ర్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్న తర్వాత ''ఎల్లో వెస్ట్'' ఉద్యమకారులు రెండో విడత నిరసన ప్రదర్శనలకు పిలుపు ఇచ్చారు. ఫ్రా న్ చరిత్రలో అత్యంత సుదీర్ఘకాలం పోరాటం చేసిన 2018 నాటి ఎల్లోవెస్ట్ ఉద్యమం మళ్ళి పురుడుపోసుకుని ఈ పిలుపు ఇచ్చిం ది. శనివారంనాటి ఆందోళనలో ఎల్లోవెస్ట్ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా శనివారం జరిగిన హింసాకాండలో అనేక భవంతులు దగ్ధమయ్యాయి.పారిస్‌లో ప్రతివీధీ ఒక చెత్త కుప్పలా మారిపోయింది. అనేక భవంతులు, టౌన్‌హాల్స్‌ను ప్రదర్శకులు ధ్వంసంచేశారు. దగ్ధం చేశారు. ఆస్తులు లూటీ చేశారు. మార్సెయిల్లీలో అత్యధికంగా 30 వేలమంది లూటీల్లో పాల్గొన్నారు. కొన్ని ప్రాంతాలలో సోమవారం నుండి పాక్షికంగా కర్ఫ్యూ విధించాలని ఫ్రాన్స్ ప్రధానమంత్రి సెబాస్టియన్ లెకార్నూ ఆదేశించారు. కాగా నేషనల్ ర్యాలీ నాయకురాలు లీపెన్ ఒక ప్రకటనలో అధ్యక్షుడు మేక్రాన్ రాజీనామాకు డిమాండ్ చేశారు.వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఫ్రాన్స్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతాయి. దేశంలో శాంతి భద్రతలను అదుపుచేయడంలో మేక్రాన్ ప్రభుత్వం విఫలమైందని లీపెన్ విమర్శించారు.

మేక్రాన్ గల్ఫ్ పర్యటన

దేశంలో శాంతిభద్రతల సంక్షోభం ఏర్పడినప్పటికీ ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ మూడురోజుల గల్ఫ్ దేశాల పర్యటనను సోమవారం ప్రారంభించారు. మొదట ఆయన కువైత్ వెళ్ళారు. ఆ తర్వాత యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బహ్రైన్, ఖతార్ దేశాలను సందర్శించి ఆ దేశాల నాయకులతో సంప్రదింపులు చేస్తారు. 17 సంవత్సరాల తర్వాత కువైత్‌లో పర్యటిస్తున్న మొట్టమొదటి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ మాత్రమే. గల్ఫ్ దేశాలతో గ్యాస్, ఇంధన సమస్యల గురించి ఆయన ప్రధానంగా చర్చిస్తారు.

జాప్యం వద్దు
(4వ పేజీ తరువాయి)

పద్దుల తరహాలోనే ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక పద్దుల కింద కేటాయించిన నిధులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. నిధుల ఖర్చులో ఉన్న అంతరాలను గుర్తించి, వాటిని అధిగమించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నిధుల వినియోగంలో వెనుకబడిన శాఖలతో ఆర్థిక శాఖ అధికారులు ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించి, ఖర్చుల పురోగతిని వేగవంతం చేయాలన్నారు. ఈ మేరకు ముందుగా ఖర్చులో ఎక్కువ గ్యాప్ ఉన్న మొదటి ఐదు శాఖలు వ్యవసాయం, వైద్యం, ఇంధనం, పురపాలక, పంచాయతీరాజ్, సాంఘిక సంక్షేమం, పరిశ్రమలు, గిరిజన సంక్షేమ, తరువాత క్రమంలో ఇతర శాఖల కార్యదర్శులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖలకు కేటాయించిన నిధులు, ఇప్పటివరకు జరిగిన వ్యయం, మిగిలిన నిధుల వినియోగానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించి, నివేదిక రూపొందించాలని డిప్యూటీ సిఎం సూచించారు.

ఆర్థిక సంస్కరణలతో ఆదాయ వనరుల పెంపు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసేందుకు అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవడంతోపాటు, అదనపు ఆదాయ మార్గాలను గుర్తించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బడ్జెట్ రూపకల్పనలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూ, వ్యయ నియంత్రణ, నిధుల సద్వినియోగం, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక వనరుల లభ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆర్థిక శాఖలో అమలు చేస్తున్న సంస్కరణలు, ప్రభుత్వ ఆదాయ వనరుల సమీకరణకు చేపడుతున్న చర్యలు, రుణాల పునర్వ్యవస్థీకరణపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ దీర్ఘకాలిక ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేలా పటిష్టమైన ప్రణాళికలు రూపొందించాలని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు.

నిపుణుల సలహాలతో మెరుగైన ఆర్థిక నిర్వహణ

ఆర్థిక నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించేందుకు అనుభవజ్ఞులైన కన్సల్టెంట్లు, ఆర్థిక రంగ నిపుణుల సేవలను వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. నిపుణుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలని సంబంధిత ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులు, నిధుల వ్యయం, అభివృద్ధి కార్యక్రమాల అమలు మధ్య సమన్వయం ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు. సంక్షేమానికి కేటాయించిన నిధులు అర్హులైన వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా వినియోగం కావడంతోపాటు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం, అభివృద్ధి లక్ష్యాల సాధనకు సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ అవసరమని స్పష్టం చేశారు. సమావేశంలో ఆర్థిక, ప్రణాళిక శాఖ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్‌తో పాటు ఇతర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ!
(4వ పేజీ తరువాయి)

బియ్యం అవసరమవుతోంది. వార్షిక అవసరం 28.56 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. అక్టోబర్ 16 నాటికి రాష్ట్ర గోదాముల్లో 9.64 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వ ఉండగా, మరో 18.39 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉంది. ఈ నిల్వలు, రావాల్సిన బియ్యం కలిపి మొత్తం 28.03 లక్షల మెట్రిక్ టన్నుల లభ్యత ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఇది ప్రస్తుత అవసరాలకు సుమారు 11.7 నెలలపాటు సరిపోతుందని వివరించారు. పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్)తోపాటు ఇతర వనరుల నుంచి రావాల్సిన బియ్యాన్ని నిర్దిష్ట గడువులోగా గోదాములకు చేర్చాలని మంత్రి ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్నా పేద కుటుంబాలకు ఆహార కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

రేషన్‌లో నిత్యావసరాల పంపిణీపై కసరత్తు..

ధరల పెరుగుదలతో పేద కుటుంబాలపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు రేషన్ దుకాణాల ద్వారా గోధుమ పిండి, కందిపప్పు, పామాయిల్, చక్కెర, చింతపండు, కారం పొడి వంటి నిత్యావసరాలను సబ్సిడీ ధరలకు అందించే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. వీటి సేకరణ, పంపిణీ వ్యయం, లబ్ధిదారులకు అందించాల్సిన పరిమాణాలు, ప్రభుత్వంపై పడే ఆర్థిక భారంపై సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రతిపాదనలు సమర్పించిన అనంతరం పంపిణీపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. సమీక్షలో పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉపసంఘం
(4వ పేజీ తరువాయి)

సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మంత్రివర్గ ఉపసంఘం ఎల్‌నినో పరిస్థితులు సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలు, సూచనలు ఇస్తుంది. రానున్న రోజుల్లో ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆశా శాఖలకు పలుఆదేశాలు, సూచనలను ఇవ్వనుంది. అలాగే ఎప్పటికప్పుడు నివేదికలను కూడా ప్రభుత్వానికి సమర్పించనుంది. రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం నేతృత్వంలోనే అఖిలపక్ష , అన్ని ప్రజా, కార్మిక సంఘాలతో సమావేశాన్ని నిర్వహించనుందని సిఎం రేవంత్ రెడ్డిస్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే త్వరలోనే అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్ష పాతం తగ్గి, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో తాగునీటి సరఫరా, నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

దక్షిణ యెమెన్‌లో హౌతీల దాడి

53 మంది ప్రభుత్వ సైనికులు మృతి

కైరో: దక్షిణ యెమెన్‌లో హౌతీ తిరుగుబాటు సైన్యాలు సోమవారం చేసిన దాడిలో 53 మంది యెమెన్ ప్రభుత్వ సైనికులు మరణించారు. సౌదీఅరేబియా మద్దతు ఉన్న, అంతర్జాతీయ గుర్తింపు పొందిన యెమెన్ ప్రభుత్వ దళాలకు, హౌతీ తిరుగుబాటు సైన్యానికి మధ్య అంతర్యుద్ధం ఇటీవలికాలంలో ఉద్ధృతస్థాయిలో చేరుకుంది.పలు ప్రాంతాలను స్వాధీనం చేసుకునేందుకు హౌతీలు భారీ పోరాటం చేస్తున్నారు. ఇందులోభాగంగా షాబ్వా రాష్ట్రం అల్–అలమ్ సైనిక శిబిరంపై బాలిస్టిక్ క్షిపణులతో హౌతీ సైన్యాలు దాడి చేశాయి. ఈ దాడిలో 53 మంది ప్రభుత్వ సైనికులు మరణించగా, మరో రెండు వందల మందికి పైగా గాయపడ్డారు. మరణించినవారు, గాయపడిన వారంతా కొత్తగా సైన్యంలో చేరినవారేనని అధికారులు అసోసియేటెడ్ ప్రెస్‌కు చెప్పారు. హౌతీలు మూడు బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించినట్లు యెమెన్ మిలిటీ అధికార ప్రతినిధి కల్నల్ మాజెద్ అల్–నాజిలి ధృవీకరించారు.ఈ శిబిరాన్ని గతంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మద్దతుగల మిలీషియా ఉపయోగించుకుంది. ఇరాన్–అమెరికా మధ్య యుద్ధ విస్తృతిలో భాగంగా ఇరాన్ మద్దతుగల హౌతీలు, అమెరికా మద్దతుగల సౌదీఅరేబియా పెంచిపోషిస్తున్న యెమెన్ ప్రభుత్వ దళాలకు మధ్య కొత్త యుద్ధరంగంలో ఈ దాడులు జరుగుతున్నాయి. హౌతీలు–సౌదీ అరేబియాకు మధ్య 2015 నుండీ ఘర్షణలు జరుగుతున్నాయి. 2022లో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని సౌదీ మద్దతుగల యెమెన్ ప్రభుత్వంతోపాటు హౌతీలు కూడా ఉల్లంఘించడంతో యుద్ధం విస్తరించింది. హౌతీల అధీనంలో ఉన్న సాదా రాష్ట్రంలో సౌదీ కూటమి దళాల నాయకత్వాన ఆదివారం జరిగిన గగనతల దాడుల్లో తొమ్మిది మంది మరణించారు. వీరిల్లో పిల్లలు, మహిళలు ఉన్నారు. గడచిన వారంలో చేసిన పలు దాడుల్లో 53 మంది మరణించారని హౌతీలు చెప్పారు.

పోలీస్ కమిషనరేట్
(4వ పేజీ తరువాయి)

శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో శాంతిభద్రతల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రతకు పోలీస్ కమిషనరేట్ కీలకంగా నిలవనుంది. అనంత రంకమిషనరేట్ ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపి లు వేం నరేందర్ రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్ల పల్లి శంకర్, ప్రకాష్ గౌడ్,కాలె యాదయ్య, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తెలంగాణ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి,రాష్ట్ర డిజిపి సివి ఆనంద్,రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ ఎండి కె శశాంక పోలీస్ శాఖ ఉన్నతాధికారులు,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రూ.200 కోట్లతో ఎన్ఐయూఎం నూతన ప్రాంగణం

భారత్ ఫ్యూచర్ సిటీలో పట్టణ నిర్వహణ, పరిశోధన, అధికారుల సామర్థ్యాభివృద్ధికి జాతీయ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఎన్ఐయూఎం నూతన ప్రాంగణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సుమారు రూ.200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాంగణం కోసం రాష్ట్ర ప్రభుత్వం 20 ఎకరాల భూమిని ఉచితంగా కేటాయించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన 2028 జూన్ 2 నాటికి నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు.

16 ఏళ్ల నాటి హామీకి కార్యరూపం

జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధరణ మిషన్ (జెఎన్ఎన్‌యూఆర్ఎం) కింద 2009లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీ ప్రక్రియ ద్వారా ఎన్ఐయూఎం ఎంపికైంది.అదే ఏడాది డిసెంబర్ 30న జరిగిన కేంద్ర మంజూరు, పర్యవేక్షణ కమిటీ 75వ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయించాలనే షరతుతో రూ.50 కోట్ల కేంద్ర సహాయం అందించేందుకు హామీ ఇచ్చారు. అయితే భూకేటాయింపు ప్రక్రియ దశాబ్దానికి పైగా పెండింగ్‌లో ఉంది. ప్రస్తుత ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీలో 20 ఎకరాల భూమిని ఉచితంగా కేటాయించడంతో ప్రాజెక్టు కార్యరూపం దాల్చుతోంది.

పట్టణాభివృద్ధిలో ఎన్ఐయూఎం కీలక పాత్ర

2013 జూలై 29న స్థాపించబడిన ఎన్ఐయూఎం తెలంగాణలో పట్టణ విధానాల రూపకల్పన, కార్యాచరణ ఆధారిత పరిశోధనలో కీలక సంస్థగా పనిచేస్తోంది. ఇప్పటివరకు 6,000 మందికి పైగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ అందించింది. 54 పట్టణ స్థానిక సంస్థలకు జీఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్లు, 57 పట్టణ స్థానిక సంస్థలకు ఘన వ్యర్థాల నిర్వహణపై సమగ్ర ప్రాజెక్టు నివేదికలు రూపొందించింది. రాష్ట్రంలో ఆన్‌లైన్ భవన అనుమతుల సింగిల్ విండో వ్యవస్థ రూపకల్పన, నిర్వహణలోనూ భాగస్వామ్యమైంది.

మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ, 26 పట్టణ స్థానిక సంస్థల కోసం కృత్రిమ మేధ ఆధారిత సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వంటి కార్యక్రమాలకు సంస్థ సహకారం అందిస్తోంది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, కేఎఫ్‌డబ్ల్యూ, జైకా,జీఐజెడ్, యూనిసెఫ్ తదితర సంస్థలతో కలిసి పనిచేస్తోంది.

డిసెంబర్‌లో గ్లోబల్ సమిట్

ఇదిలా ఉండగా, డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న ఛేంజ్‌స్టెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ పెట్టుబడులకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానం, పట్టణ ప్రణాళిక, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించనున్నారు.

పోలీస్ కమిషనరేట్ ప్రారంభం, ఎన్ఐయూఎం నూతన ప్రాంగణానికి శంకుస్థాపన వంటి కార్యక్రమాలు ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో భద్రత, పట్టణ పాలన, పర్యావరణహిత మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని చాటుతున్నాయి. 2028 జూన్ 2 నాటికి ఎన్ఐయూఎం ప్రాంగణాన్ని పూర్తి చేయడం ఈ ప్రాజెక్టులో కీలక మైలురాయిగా నిలవనుంది.

ఇష్టం లేదు
(4వ పేజీ తరువాయి)

పట్టించుకోవడంలేదు,యుద్ధాన్ని ముగించాలనుకోవడంలేదు,బహుశా ఎప్పటికీ అలా కోరుకోరు కూడా...'' అని విమర్శించారు.''రెండేళ్ళక్రితమే ఆయన మెరుగైన ఒప్పందం చేసుకునేవారు, ఇప్పుడు ఆయన దేశం చిన్నాభిన్నమైంది,భూభాగాన్ని కోల్పోయారు,సైన్యాన్ని కోల్పోయారు,ఆయన ప్రాదేశిక సముద్రజలాలను కోల్పోయారు,ఉక్రేన్‌లో పురుష జనాభా తగ్గిపోయింది,గాయపడినవారిసంఖ్య ఎక్కువగా ఉంది, ఈ యుద్ధం ఇప్పటికైనా ముగిసిపోవాలని నేను కోరుకుంటున్నాను'' అని రాశారు. ఇంధన ధరల పెరుగుదలకు ఉక్రేన్ కారణమని నిందించే ప్రయత్నం చేశారు.

రష్యాపై 1000కిపైగా డ్రోన్లతో ఆదివారం ఉక్రేన్ దాడులు చేసింది. దీంతోపాటు సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని ఇంధన కేంద్రాన్ని కూడా మంటల్లో ఆహుతి చేసింది.ఈ పరిణామం తర్వాత ట్రంప్ తీవ్రంగా స్పందించారు.జెలెన్‌స్కీ కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని,రష్యాలోని చమురు శుద్ధి కేంద్రాలపై దాడుల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని ఈ విషయం తెలిసికూడా రష్యా ఇంధన కేంద్రాలపై జెలెన్‌స్కీ దాడులు చేస్తున్నారని విమర్శించారు.మొత్తంగా చూస్తే ప్రపంచంలో చమురు ధరల పెరుగుదలకు ఉక్రేన్ దాడులు కారణమని నింద జెలెన్‌స్కీపై మోపేందుకు ట్రంప్ ప్రయత్నం చేశారు.గడచిన ఎనిమిది నెలలుగా ఇరాన్‌పై ట్రంప్ యుద్ధం కారణంగా హోర్మూజ్ జలసంధి మూత పడింది. ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదలకు ట్రంప్ కారణమని ఆయన నిందలు ఎదుర్కొంటున్నారు.ఇప్పుడు అమెరికాలో మధ్యంతర ఎన్నికల తరుణంలో తప్పుతోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.రష్యాపై కొత్తగా విధించిన ఆంక్షలను నిలిపివేయడం,రష్యా నుండి చమురు కొనుగోలుచేసే భారత్ వంటి దేశాలకు మేలు చేయడంతోపాటు రష్యాతో డీజిలు సరఫరా ఒప్పందం చేసుకోవడంతో ట్రంప్–జెలెన్‌స్కీ మధ్య వైరుధ్యాలు ఏర్పడ్డాయి.ఉక్రేన్‌పై యుద్ధాన్ని ప్రోత్సహించేవిధంగా ట్రంప్ రష్యాకు ఆర్థికపరమైన ప్రయోజనం చేకూరుస్తున్నారని జెలెన్‌స్కీ విమర్శిస్తున్నారు.శాంతి యత్నాలకు తాము వ్యతిరేకం కాదని,రష్యా అధ్యక్షుడు పుతిన్ శాంతి చర్యలను అడ్డుకుంటున్నారని,ఈ ప్రయత్నం జరిగిన ప్రతిసారీ దాడులతో ఆయన సమాధానం చెబుతున్నారని జెలెన్‌స్కీ ఆరోపించారు.కాగా సోమవారం రష్యా మరిన్ని క్షిపణులు,డ్రోన్లతో ఉక్రేన్ ఇంధన వనరులపై దాడులు చేసిందన్నారు.తమకు మిత్రదేశాల నుండి ఎలాంటి ముందస్తు గూఢచర్య సమాచారం రాలేదని అన్నారు.వదికిపైగా ఇంధన కేంద్రాలపై రష్యా దాడులు చేసిందని,ఈ దాడుల్లో ఒక మహిళ మరణించిందని చెప్పారు.

పల్లెల్లో దసరా సందడి!
(4వ పేజీ తరువాయి)

ఆలపిస్తూ ఆడిపాడారు. చెరువులు, కుంటలు, ప్రధాన కూడళ్లు బతుకమ్మ వేడుకలకు వేదికలయ్యాయి. సద్దుల బతుకమ్మ సందర్భంగా సామూహిక వేడుకలు నిర్వహించి, అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తూ గౌరమ్మకు వీడ్కోలు పలికారు. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయం తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో ముడిపడిన జీవన విధానానికి ప్రతీకగా నిలిచింది.

అమ్మవారి ఆలయాల్లో భక్తుల రద్దీ..

దేవీ నవరాత్రుల సందర్భంగా రాష్ట్రంలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దుర్గాదేవిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయాల్లో భక్తి గీతాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి. విజయదశమి రోజున కుటుంబ సమేతంగా ఆలయాలకు చేరుకుని మొక్కులు చెల్లించుకోనున్నారు.

సొంతూళ్లకు పయనం.. రవాణా కేంద్రాల్లో రద్దీ..

దసరా సెలవులతో హైదరాబాద్ సహా ప్రధాన పట్టణాల్లో నివసించే ప్రజలు సొంతూళ్లకు తరలివెళ్లడంతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో రద్దీ పెరిగింది. కుటుంబాలతో కలిసి ప్రయాణించే వారి సంఖ్య పెరగడంతో ఆర్‌టిసి బస్సులు, రైళ్లకు డిమాండ్ నెలకొంది. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడిపేందుకు ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని నియంత్రించేందుకు రైల్వే స్టేషన్లలో అదనపు టికెట్ కౌంటర్లు, భద్రతా సిబ్బంది, ప్రయాణికులకు మార్గనిర్దేశం చేసే ఏర్పాట్లు చేపట్టింది.

చెడుపై మంచి విజయానికి ప్రతీక..

పురాణాల ప్రకారం మహిషాసురుడిపై దుర్గాదేవి సాధించిన విజయానికి, రావణుడిపై శ్రీరాముడి విజయానికి ప్రతీకగా విజయదశమిని జరుపుకుంటారు. ఈ పండుగ చెడుపై మంచి, అన్యాయంపై న్యాయం, చీకటిపై వెలుగు సాధించిన విజయాన్ని గుర్తుచేస్తుంది. కొత్త ఆశలు, సంకల్ప

ప్రజాపక్షం
దసరా శుభాకాంక్షలు

ప్రజాపక్షం
Telugu National Daily
హైదరాబాద్
మంగళవారం
20-10-2026
www.prajapaksham.in

ప్రజాపక్షం 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

రామాలయ విరాళాల చోరీపై

ఇంకా మోదీ మౌనమేల?

చందా దొంగలను శిక్షించాల్సిన బాధ్యత దేశ పౌరులదే : కాంగ్రెస్

న్యూఢిల్లీ : ఆయోధ్యలోని రామాలయ విరాళాల దొంగతనం కేసుపై కాంగ్రెస్ తీవ్ర విమర్శ లు చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్ర దేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ల మౌనాన్ని నిలదీసింది. అధికార అహంకారంతో కళ్లు మూసు కుపోయిన చందా దొంగలను శిక్షించాల్సిన బాధ్యత దేశ పౌరులదేనని స్పష్టం చేసింది. ఆల యానికి వచ్చిన కానుకల పూర్తి లెక్కలను బహిరం గపరచాలని, బాధ్యులందరి పాత్రలపై విచారణ జరపాలని, ఏ అధికారినీ జవాబుదారీతనం నుండి తప్పించకూడదని కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి జైరామ్ రమేశ్ డిమాండ్ చేశారు. నిందితు లకు అనుకూలంగా ఉండే విధంగానే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారని జైరామ్ రమేశ్ సోమవారం ట్విట్టర్‌లో ఆరోపిం చారు. 'అయోధ్యలోని శ్రీరామ ఆలయంలో జరి గిన భారీ దొంగతనం 2026 జూన్ 4న వెలుగు లోకి వచ్చింది. తొమ్మిది రోజుల తర్వాత, 2026 జూన్ 13న, ట్రస్ట్ అభ్యర్థన మేరకు యుపి ప్రభుత్వం ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సి టడ్) ఏర్పాటు చేసింది. ఆగస్టు 17న, హోం శాఖ అదే ట్రస్ట్‌కు తుది నివేదికను సమర్పించింది. ఊహించినట్లుగానే, అది చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలకు క్లీన్ చిట్ ఇచ్చింది' అని రమేశ్ అన్నారు. ఈ దొంగతనం 105 సార్లు కెమెరాలో రికార్డ్ అయిందని, 2026 ఏప్రిల్ 27 నుండి జూన్ 5 మధ్య రికార్డ్ చేయబడిన ఫుటేజ్‌లో, నిధు లను లెక్కించే బాధ్యత అప్పగించబడిన సిబ్బంది కరెన్సీ నోట్ల కట్టలను దాచిపెడుతున్నట్లు కనిపి స్తుందని ఆయన గుర్తుచేశారు. దొంగతనం పరి మాణాన్ని రహస్యంగా ఉంచారని, దొంగిలించబ డిన మొత్తం డబ్బు లేదా విలువైన వస్తువుల విలువ గురించి ఈ రోజు వరకు దేశానికి తెలియజేయలే దని రమేశ్ ఆరోపించారు. 2024 లోక్‌సభ ఎన్నిక లలో ఆ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థి ఓట మిని ప్రస్తావిస్తూ, 'అయోధ్యలో బిజెపి ఓటమికి కారణమై శ్రీరాముడు తన అసంతృప్తిని సంకేతమి చ్చాడు ఈ హెచ్చరికను పార్టీ గ్రహించడంలో విఫ లమై, ఆలయ నైవేద్యాల దొంగతనాన్ని కొనసాగని చ్చింది' అని ఆ కాంగ్రెస్ నాయకుడు అన్నారు. 'ఈ నైవేద్యాల దొంగతనంలో పాలుపంచుకున్న సంఘ్ పరివార్‌తో సంబంధం ఉన్న వారిపై బిజెపి ప్రభుత్వం విచారణ జరుపుతుందని ఆశించలేము. అందువల్ల, అయోధ్యలోని శ్రీరాముని ఆల యంలో జరిగిన నైవేద్యాల దొంగతనం మొత్తం వ్యవహారాన్ని సుప్రీంకోర్టు పర్యవేక్షణలో స్వతం త్రంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారిం చాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది' అని ఆయన అన్నారు. అందిన అన్ని కానుకల పూర్తి వివరా లను బహిరంగపరచాలి, బాధ్యులందరి పాత్రలను పరిశీలించాలి, ఏ అధికారిని కూడా జవాబుదారీ తనం నుండి తప్పించకూడదని రమేశ్ డిమాండ్ చేశారు. అయోధ్యలోని శ్రీరాముని ఆలయంలో విరాళాల దొంగతనం వెలుగులోకి వచ్చి నాలుగు న్నర నెలలకు పైగా గడిచినా, ముఖ్యమంత్రి అజయ్ సింగ్ బిష్ట్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనంగానే ఉన్నారని మండిపడ్డారు. అధికార అహంకారంతో కళ్లు మూసుకుపోయి విరాళాలు దొంగిలించిన ఈ వ్యక్తులను జవాబుదారీగా నిల బెట్టి, వారికి శిక్ష పడేలా చూడాల్సిన బాధ్యత ఇప్పుడు ఈ దేశ పౌరులపై ఉందన్నారు.

మణిపూర్‌లో మళ్లీ ఘర్షణలు

తౌబల్ జిల్లాలో ఇరువర్గాల మధ్య అల్లర్లు : ఒకరు మృతి

ఇంఫాల్ : మణిపూర్‌లోని తౌబల్ జిల్లాలో రెండు వర్గాల మధ్య ఘర్ష ణలు చెలరేగాయి. ఈ ఘట నలో ఒకరు మరణించగా, పలువురు గాయపడ్డా రని పోలీసులు సోమవారం తెలిపారు. ఈ ఘర్ష ణల్లో కొన్ని ఇళ్లు, వాహనాలు కూడా తగలబడ టంతో, ప్రభావిత రెండు ప్రాంతాల్లో ప్రజలు తమ నివాసాల నుండి బయటకు రాకుండా జిల్లా అధి కారులు నిషేధాజ్ఞలు విధించారు. ఇంఫాల్‌కు దక్షి ణంగా దాదాపు 25 కిలోమీటర్ల దూరంలో, తౌబల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖంగాబోక్ గ్రామంలో ఆదివారం రాత్రి ఒక మైదానంలో సంగీత కచేరీ జరుగుతుండగా, కొందరు వ్యక్తులు సమీపంలోని మైదానంపై రాళ్లు విసరడం ప్రారం భించడంతో ఉద్రిక్తత మొదలైందని పోలీసులు తెలి పారు. ఈ ఘటన ఖంగాబోక్, సంగైయుఫమ్‌లలో రెండు వర్గాల సభ్యుల మధ్య రాళ్ల దాడికి, కొన్ని ఇళ్లు, వాహనాలు తగలబడటానికి దారితీసింది. గుర్తుతెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో ఒక వ్యక్తి తలకు బుల్లెట్ గాయమైంది. అతడిని సమీ పంలోని ఆసుపత్రికి తరలించగా, అక్కడ గాయా లతో మరణించాడు. మృతుడిని లైష్రామ్ రాకేష్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. రాళ్ల దెబ్బలకు స్వల్ప గాయాలైన మరికొందరిని కూడా ఆసుప త్రిలో చేర్చారు. రెండు గ్రామాలకు అదనపు రాష్ట్ర, కేంద్ర బలగాలను పంపగా, సోమవారం ఉదయా నికి పరిస్థితి అదుపులోకి వచ్చిందని పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి తౌబల్ జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన నిషేధాజ్ఞలలో, 'కొందరు సంఘవి ద్రోహ శక్తుల చట్టవిరుద్ధ కార్యకలాపాల కార ణంగా శాంతిభద్రతలకు భంగం, ప్రజాశాంతికి విఘాతం, మానవ ప్రాణాలకు, ఆస్తులకు ఆసన్న ప్రమాదం పొంచి ఉంది' అని పేర్కొన్నారు. బిఎన్ ఎస్ఎస్‌లోని సెక్షన్ 163 కింద, ఖంగాబోక్, సంగై యుఫమ్ ప్రాంతాలలో ఆదివారం రాత్రి 11 గంటల నుండి ప్రజలు తమ ఇళ్ల నుండి బయటకు రాకూడదని జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశించారు.

ఉగ్రవాదుల కాల్పుల్లో ముగ్గురు మృతి

మణిపూర్‌లో సోమవారం అడవిలో కట్టెలు సేకరిం చేందుకు వెళ్లిన ముగ్గురు అనుమానిత మిలిటెంట్లు జరిపిన కాల్పుల్లో మరణించారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు మృతదేహాలను ముఖ్యమంత్రి నివాసం ఎదుట ఉంచి నిరసన వ్యక్తం చేశారు. ఇంఫాల్ తూర్పు, కాంగ్‌పోక్పి జిల్లాల సరిహద్దుల్లో కట్టెలు సేకరిస్తున్న బృందంపై మిలిటెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మరో ముగ్గురు గాయపడగా, ఇంకో ముగ్గురు కని పించకుండా పోయినట్లు అధికారులు తెలిపారు. మృతులను అరుబమ్ రోనిల్ (35), లైరెన్‌లాక్ పామ్ ఇనాయిబో(51) అక్కడికక్కడే మరణిం చగా, క్షేత్రిమయూమ్ సుశీల్(32) ప్రైవేట్ ఆసు పత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు వెల్ల డించారు. గాయపడిన ఎన్.సూరజ్(19), మేయి స్మమ్ సోమెన్‌డ్రో(53), కె.బోసమ్(45) చికిత్స పొందుతున్నారు. గ్రామానికి దగ్గరలోని కొండ ప్రాంతంలో ఉదయం సమయంలో సుమారు 16 మంది కట్టెలు సేకరించడానికి వెళ్ళినపుడు వీరిపై దాడి జరిగినట్లు తెలిపారు. కాగా తమ నివాసం ఎదుట ఆందోళన చేపట్టిన నేపథ్యంలో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ముఖ్య మంత్రి పరామర్శించారు. అనంతరం మీడియాకు ఎటువంటి వివరాలు వెల్లడించలేదు. మే, 2023 నుంచి రాష్ట్ర రాజధానిలో చెలరేగుతున్న హింసా కాండకు వ్యతిరేకంగా బబుపురాలోని ముఖ్య మంత్రి నివాసం ప్రధాన గేటు ఎదుట మృతదేహా లతో నిరసన వ్యక్తం చేశారు. ఆ సమయంలో ముఖ్యమంత్రి తన నివాసంలో ఉన్నారో లేదో తెలి యదు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు పలుమార్లు భాష్పవాయు ప్రయోగం చేశారు. అనంతరం మృతదేహాలను జవహర్‌లాల్ నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు తర లించారు. ముఖ్యమంత్రి నివాసం వద్ద కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్లు ఏర్పాటు చేశారు. ఆందోళ నకారులు ఖురాయి ల్యామ్‌లాంగ్ రోడ్‌ను దిగ్బం ధనం చేశారు. మరో వైపు ఇంఫాల్‌లోని ఖైతెల్‌లో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా మార్కెట్, దుకాణాలు మూసివేశారు.

అద్వానీ డిశ్చార్జ్

న్యూఢిల్లీ : మాజీ ఉప ప్రధాని, బిజెపి సీనియర్ నాయకుడు ఎల్.కె. అద్వానీ ఆరోగ్యం మెరుగుప డటంతో సోమవారం ఢిల్లీలోని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఛాతీ ఇన్ఫెక్షన్‌తో ఈనెల 16న ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రిలో చేరిన అద్వానీ, న్యూరాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వినీత్ సూరి పర్యవేక్షణలో ఉన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని ఆసుపత్రి విడు దల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. 98 ఏళ్ల అద్వానీ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసియు)లో ఉన్నారని, అక్కడ ఆయన పరిస్థితి నిలకడగా ఉందని, నిశిత వైద్య పర్యవేక్షణలో ఉన్నారని తెలి పాయి. వర్గాల సమాచారం ప్రకారం అద్వానీ శుక్రవారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఆసుపత్రిలో చేరారు. అద్వానీ పలుమార్లు బిజెపి అధ్యక్షుడిగా పనిచేశారు. 2002 నుండి 2004 వరకు భారతదేశ ఉప ప్రధానిగా ఉన్నారు. పార్టీ ఒక ప్రధాన జాతీయ రాజకీయ శక్తిగా ఎదగ డంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

నేహా బోరాకు పోలీసులు నోటీసులు

హైకోర్టును ఆశ్రయించిన ఐసా అధ్యక్షురాలు...

నోటీసులు వెనక్కి తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ : ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియే షన్ (ఐసా) అధ్యక్షురాలు నేహా బోరా ఢిల్లీ హైకో ర్టును ఆశ్రయించారు. శాంతిభద్రతలను కాపాడేం దుకు స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (ఎస్ఇఎం) ఎదుట బాండ్ సమర్పించాలని బోరాకు ఢిల్లీ పోలీ సులు జారీ చేసిన నోటీసులు జారీ చేశారు. అయితే వాటిని నిలివేయాలని కోరుతూ సోమ వారం ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఎన్ని కల సంఘం ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో జరిగిన అవకతవకలకు వ్యతిరే కంగా ఇటీవల జరిగిన నిరసనలలో పాల్గొన్న బోరా, దసరా సెలవుల కారణంగా ఈ వార మంతా హైకోర్టుకు సెలవులు ఇచ్చివ్వగా, అత్యవ సర విచారణ కోరే అవకాశం ఉంది. కాగా, పోలీ సులు ఇచ్చిన నోటీసును రద్దు చేయాలని, తనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీ సులను ఆదేశించాలని ఆమె తన పిటిషన్‌లో కోరారు. ఈనెల 17న బిఎన్ఎస్‌లోని సెక్షన్ 126 కింద జారీ చేసిన ఈ నోటీసులో విచారణ జరి గేంత కాలం శాంతిభద్రతలను కాపాడేందుకు ఒక పూచీకత్తుతో రూ. 10,000 వ్యక్తిగత బాండ్‌ను ఎందుకు సమర్పించకూడదో కారణాలు చూపడా నికి ఈనెల 19న ఎస్ఇఎం ఎదుట హాజరు కావా లని ఆ విద్యార్థి నాయకురాలిని కోరారు. ఒక వ్యక్తి శాంతిభంగానికి పాల్పడతారని, ప్రజాశాంతికి భంగం కలిగిస్తారని, లేదా అటువంటి అలజడికి కారణమయ్యే తప్పు పని చేస్తారని విశ్వసనీయ మైన సమాచారం ఉన్నట్లయితే, శాంతిభద్రతలను కాపాడతామని హామీ పత్రంపై సంతకం చేయ మని కోరే అధికారాన్ని సెక్షన్ 126 ఎస్ఇఎంకు కల్పిస్తుంది. కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) నిర్వ హించిన 'లెహ్రా దో త్రివర్ణ' మార్చ్‌లో పాల్గొనేం దుకు వెళ్తుండగా, 16న బోరాను ముందుజాగ్ర త్తగా నిర్బంధించారు. ఆమెను 17న విడుదల చేశారు. న్యాయవాది అభిక్ చిమ్నీ ద్వారా వేసిన తన పిటిషన్‌లో, పోలీసుల నోటీసు అస్పష్టంగా, వాస్తవాలకు విరుద్ధంగా ఉందని, శాంతిభంగం జరిగే 'సంభావ్యత'ను నిరూపించడానికి ఎటు వంటి ఆధారాలు లేదా సమాచారం అందులో లేదని బోరా పేర్కొన్నారు. 'ఉల్లంఘన జరగవచ్చని భావిస్తున్న కాలం, సందర్భం లేదా సంఘటనను' ఇది వెల్లడించలేదని పిటిషన్‌లో వాదించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 19(1)(ఎ), 19(1)(బి), 21లను ఉల్లంఘిస్తూ, శాంతియుత నిరసనను అణచివేయడానికి నివారణ అధికారా లను దుర్వినియోగం చేయడమే ఈ విచారణ అని పేర్కొంది. ఈనెల 16న మండి హౌస్ వద్ద నినా దాలు చేయడం, బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ జంతర్ మంతర్ చుట్టూ పదేపదే నిరసనలు చేయడం, 16న కన్నాట్ ప్లేస్‌లో నిరసనలో పాల్గొనాలంటూ ప్రజలను రెచ్చ గొట్టడం వంటి ఆరోపణల ఆధారంగా ఎస్ఇఎం ముందు విచారణ జరుగుతోందని పిటిషన్‌లో తెలి యజేశారు.

ట్రైగర్ ష్రాఫ్‌పై కాల్పుల ఘటన

అదుపులోకి ముగ్గురు నిందితులు

జైపూర్ : నటుడు ట్రైగర్ ష్రాఫ్‌పై కాల్పుల ఘటన తో సంబంధాలున్నాయన్న అభియోగాలపై ఒక మైనర్‌తో సహా ముగ్గురిని సోమవారం రాజస్థాన్ లోని కోటా నగరంలో పుణె–జైపూర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ నుండి అదుపులోకి తీసుకున్నట్లు పోలీ సులు తెలిపారు. నిందితులలో ఒకరు లారెన్స్ బిష్ణోయ్ ముఠా అనుచరుడిగా ఆరోపణలు ఎదు ర్కొంటున్న అనిల్ పండిట్‌తో సంప్రదింపులు జరు పుతున్నారని కోటా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తేజస్వని గౌతమ్ విలేకరుల సమావేశం లో తెలిపారు. ఆదివారం జరిగిన దాడికి తామే బాధ్యులమని అనిల్‌పండిట్ ధృవీకరించని సోషల్ మీడియా పోస్ట్‌లో ప్రకటించాడు. సుమారు 15 నిమిషాల పాటు సాగిన ఆపరేషన్‌లో కోటా నగర పోలీసులు రైల్వేస్టేషన్‌లో ఈ ముగ్గురు అనుమాని తులను పట్టుకున్నారు. నిందితులలో ఇద్దరిని బిహార్‌లోని బెగుసరాయ్‌కు చెందిన రితిక్ అలి యాస్ రోషన్‌గా, హర్యానాలోని సోనిపట్‌కు చెందిన రెహాన్‌గా గుర్తించారు. మూడోనిందితుడు మైనర్ అని ఎస్పి గౌతమ్ తెలిపారు. నిందితులు పుణె–జైపూర్ రైలులో ప్రయాణిస్తుండగా, ఆ రైలు ఉదయం కోటా స్టేషన్‌కు చేరుకుంది. ముంబయి పోలీసులు గౌతమ్‌కు సమాచారం అందించగా, ఆమె వెంటనే జిల్లా ప్రత్యేక బృందాన్ని అప్రమత్తం చేశారు. రైలులోని జనరల్ కోచ్‌లో ముగ్గురు నింది తులు పట్టుబడ్డారని తెలిపారు. నిందితులను ఎస్పి కార్యాలయానికి తీసుకువచ్చి ప్రాథమిక విచారణ జరిపినట్లు గౌతమ్ తెలిపారు. 'నేరం చేసిన తర్వాత' తాము రైలు ఎక్కినట్లు అనుమాని తులు పోలీసులకు తెలిపారు. వారు జైపూర్ నుంచి ఢిల్లీకి బస్సులో వెళ్లి, ఆ తర్వాత సరిహద్దు దాటి నేపాల్ చేరుకోవాలని ప్రణాళిక వేసుకున్నా రని ఎస్పి తెలిపారు. ఆదివారం సాయంత్రం ముంబయిలోని జుహూ ప్రాంతంలో ముగ్గురు దుండగులు ష్రాఫ్ కారుపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నటుడు సురక్షితంగా బయటప డగా, అతని డ్రైవర్, మరో వ్యక్తి గాయపడ్డారు.

చక్కెర రైతుల డిమాండ్లు పరిష్కరించండి

ప్రధాని నరేంద్ర మోదీకి కర్నాటక సిఎం డికె లేఖ



బెంగళూరు : ఉత్తర కర్ణాటకలో కొనసాగుతున్న ఆందోళనను ముగించి, క్రషింగ్ సీజన్ ప్రారంభా నికి వీలు కల్పించేందుకు, చెరకు రైతుల డిమాండ్ల ను తక్షణమే పరిష్కరించాలని ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ ప్రధానమంత్రి నరేంద్రమోదీని కోరా రు. ఈ మేరకు సోమవారం ఆయన లేఖ రాశారు. ఆందోళన కారణంగా ఉత్తర కర్ణాటకలో క్రషింగ్ సీజన్ ప్రారంభం ఆలస్యమైందని, దీనివల్ల పండిన చెరకు పొలాల్లోనే ఉండిపోయిందని, చెరకు బరువు, చక్కెర శాతం తగ్గడం వల్ల రైతులు నష్టాల కు గురవుతున్నారన్నారు. కేంద్ర ఆహార, వినియో గదారుల వ్యవహారాలు, ప్రజాపంపిణీ శాఖమంత్రి ప్రహ్లాద్‌జోషి నివాసాన్ని ముట్టడించేందుకు రైతు లు వివిధ ప్రదేశాలలో నిరసనలు తెలుపుతూ, హుబ్బళ్లి వైపు పాదయాత్రలు చేస్తున్నారని ఆయన తెలిపారు. అనేకచోట్ల రోడ్లను దిగ్బంధించినట్లు సమాచారం అందగా, మంత్రి నివాసం వద్ద నిరస నను నిరోధిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తాను అక్టోబర్ 17న బెళగావి జిల్లాలోని కిత్తూ రును సందర్శించి నిరసన చేస్తున్న రైతులను తమ పాదయాత్రను విరమించుకోవాలని విజ్ఞప్తి చేసి నట్లు శివకుమార్ తెలిపారు. తమ ప్రధాన డిమాండ్లు భారత ప్రభుత్వ పరిధిలోని అంశాలకు సంబంధించినవని, భారత ప్రభుత్వం నుంచి హామీ లభించే వరకు ఆందోళనను విరమించబో మని రైతులు స్పష్టం చేశారు అని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. పరిస్థితి తీవ్రంగా ఉందని వర్ణిస్తూ, కొనసాగుతున్న రోడ్ల దిగ్బంధనాలు ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్నాయని, సాధా రణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. రైతుల ఆందోళనలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో చర్యలు తీసుకుందని, ఇందులో భాగంగా పనిచే స్తున్న 81 చక్కెర మిల్లులన్నింటిలో డిజిటల్ లోడ్ సెల్స్‌ను ఏర్పాటు చేయడం, చక్కెర రికవరీ, చెరకు బరువును పర్యవేక్షించడం, అలాగే రికవరీ పరీక్షా ప్రయోగశాలల కోసం నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ (ఎన్ ఎబిఎల్) నుండి అక్రిడిటేషన్ పొందాలని మిల్లు లను ఆదేశించడం వంటివి ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ చర్యల ఫలితంగా సగటు చక్కెర రిక వరీ 2022–23లో 9.91 శాతం నుండి 2025 –26 నాటికి 11.09శాతానికి పెరిగింది. 2025– 26 సంవత్సరంలో మిల్లులు అంగీకరించి న ధరకు అదనంగా టన్నుకు రూ.100 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధుల నుండి టన్నుకు రూ. 50 భరిస్తుందని ఆయన తెలిపారు. సుమారు రూ. 290 కోట్లు నేరుగా రైతులకు చెల్లించామని ఆయన అన్నారు. చెరకు రైతులు, చక్కెర రంగా నికి సంబంధించిన సమస్యలను పరిశీలించేం దుకు నీతి ఆయోగ్ మాజీ సభ్యుడు రమేష్ చంద్ అధ్యక్షతన అక్టోబర్ 14న కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీని ముఖ్యమంత్రి స్వాగతించారు. ప్రధాన డి మాండ్లలో భాగంగా, చెరకు టన్నుకు సరసమైన, లాభదాయకమైన ధర రూ. 2,750 నుండి రూ. 3,650కి పెరిగినప్పటికీ, ఫిబ్రవరి 2019 నుండి కిలోకు రూ. 31 వద్దే నిలిచిపోయిన చక్కెర కనీస విక్రయ ధర ను పెంచాలని కోరారు. 2026–27 ఇథనాల్ సరఫరా సంవత్సరం కోసం అక్టోబర్ 16న ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు జారీ చేసిన సేకరణ టెండర్ నుండి చెరకురసం, చక్కెర సిరప్, బిహెవి మొలాసిస్ నుండి ఉత్పత్తి అయ్యే ఇథనా ల్‌ను మినహాయించడాన్ని సమీక్షించాలని శివకు మార్ కేంద్రాన్ని కోరారు. కర్ణాటకకు చెరకు ఆధా రిత ఇథనాల్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 225 కోట్ల లీటర్లు ఉందని, ఈ ఫీడ్‌స్టాక్‌లను మినహా యించడం వల్ల చక్కెర మిల్లుల ఆదాయంపై ప్రతి కూల ప్రభావం పడుతుందని, రైతులకు సకా లంలో చెల్లింపులు చేసే వారి సామర్థ్యం దెబ్బతిం టుందని ఆయన హెచ్చరించారు. ఎఫ్ఆర్‌పిని లెక్కించడానికి ఉపయోగించే బేస్ రికవరీ రేటును ప్రస్తుత 10.25 శాతం నుండి 9.50 శాతానికి పునరుద్ధరించాలని డికె పిలుపునిచ్చా రు. డిమాం డ్లపై కేంద్రం స్పష్టమైన, సకాల ప్రకటన చేస్తే, రైతు లను తమ ఆందోళనను విరమించుకునేలా ఒప్పిం చడానికి , మరింత ఆలస్యం లేకుండా క్రషింగ్ సీజన్‌ను ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సహాయపడుతుందని శివకుమార్ అన్నారు.

తప్పుదోవ పట్టించే కంటెంట్ అదుపు చేయండి

శాంతి భద్రతల ఆడియో, విజువల్స్‌పై జాగ్రత్త వహించాలి

ఫేస్‌బుక్ – ఇన్‌స్టాగ్రామ్ యాజమాన్యానికి కేంద్రం అడ్వైజరీ

ఒకే రకం కంటెంట్‌కు ప్రాధాన్యత ఇవ్వకుండా చూడాలి

ఐటి నిబంధనలు పాటించి తీసుకున్న చర్యలేంటో చెప్పాలని హుకుం

అడ్వైజరీ ఉపసంహరించాలి : ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ డిమాండ్

న్యూఢిల్లీ: ప్రజలను తప్పుదోవ పట్టించే ఒకే విధ మైన కంటెంట్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి ప్రచారం చేయవద్దని, అసందర్భమైన కంటెంట్‌ను అదుపు చేయాలని, ఐటి నిబంధనలను, చట్టాలను పాటించాలని ఫేస్‌బుక్ – ఇన్‌స్టాగ్రామ్‌లను నిర్వ హిస్తున్న యాజమాన్య సంస్థ ''మెటా''కు భారత కేంద్ర ఎలక్ట్రానిక్స్–ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎంఇ ఐటివై) మంత్రిత్వశాఖ సోమవారం అడ్వైజరీ జారీ చేసింది. శాంతి భద్రతలకు వ్యతిరేకంగా ఉండే రెచ్చగొట్టే కంటెంట్‌ను తాము గుర్తించామని పేర్కొంది. అసందర్భమైన కంటెంట్‌కు ఎక్కువ ప్రచార విలువ ఇస్తున్నారని, శాంతిభద్రతలు, తప్పుతోవ పట్టించే కంటెంట్, పాతకాలపు వీడి యోలను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసే వీడియోల విషయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రచారంలోకి వస్తున్న కంటెంట్ ఐటి నిబంధనలకు అనుగుణంగా ఉందా? లేదా? అనే విషయాన్ని గుర్తించాలని, తారుమారు చేసిన కంటెంట్, అవాస్తవిక కంటెంట్, అనేక రూపాలలో కనిపించే ఒకేవిధ మైన కంటెంట్‌ను ప్రచారం చేసి ప్రజలకు పదే పదే వినియోగదారులకు సిఫార్సులు చేయకుండా, భిన్నరకాల కంటెంట్‌లో సమానత్వం దెబ్బతిన కుండా పరిష్కార చర్యలు తీసుకోవాలని మంత్రి త్వశాఖ హెచ్చరికలాంటి అడ్వైజరీ జారీ చేసింది. సందర్భానికి సంబంధం లేకుండా ఉన్న కంటెం ట్‌ను పదే పదే ప్రచారం చేస్తుంటే చర్యలు తీసుకో వాలని,ఈ విషయంలో మెటా తీసుకున్న చర్యలు ఏమిటో కూడా వెంటనే తమకు తెలియజేయాలని మంత్రిత్వశాఖ కోరింది. అదేసమయంలో చట్టబద్ధ మైన భావప్రకటనా స్వేచ్ఛను గౌరవిస్తూ, వివిధ కంటెంట్‌లపై ప్రజలు చేసే చర్చను గౌరవిస్తూ, సమాచారాన్ని బాధ్యతాయుతంగా పంపిణీ చేయా లనే ఉద్దేశంతోనే ఆరు నిర్దిష్ట అభ్యర్థనలతో కూడిన అడ్వైజరీ పత్రాన్ని జారీ చేసినట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. 2000 సంవత్సరంలో చేసిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, 2021 ఐటి నిబంధ నలు,సంబంధిత వర్తించే ఇతర చట్టాలకు అనుగు ణంగా ఫేస్‌బుక్ – ఇన్‌స్టాగ్రామ్‌లు వ్యవహరిం చేలా చూసుకోవాలని మెటాకు ఈ సలహాపత్రం జారీ చేసినట్లు పేర్కొంది. సందర్భానికి ఎంత మాత్రం తగినట్టుగా లేని శాంతి భద్రతల పరిస్థితికి సంబంధించిన ఆడియో, విజువల్ మెటీరియల్ ,కంటెంట్ హింసను రెచ్చగొట్టే అవకాశం ఉంటుం దని, లేదా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను రెచ్చ గొట్టే అవకాశాలు ఉంటాయని, చాలా బలంగా ప్రజల్ని తప్పుతోవ పట్టించే వివాదాలను ప్రచారం చేసే కంటెంట్ ఉండవచ్చునని, ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించింది.

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని, ఎన్నికల సంఘంలో సంస్కరణలు తీసుకురావాలని, ఓటు హక్కును కాపాడాలని కోరుతూ దేశవ్యాప్తంగా నిర సన ప్రదర్శనల ఉద్యమం తీవ్రరూపం దాలుస్తున్న తరుణంలో కేంద్ర మంత్రిత్వశాఖ ఈ ఆదేశాలు ఇచ్చింది. ఒకే విధమైన కంటెంట్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని, అన్ని రకాల కంటెంట్‌ను సమానంగా ప్రచారం చేయడంలేదని హెచ్చరిం చింది. ఇది చట్టబద్ధమైన సలహాకు కట్టుబడి ఉండాల్సిన అవసరం లేనప్పటికీ, ఇది ''ప్రస్తుతం కొనసాగుతున్న సెన్సార్‌షిప్ ఆదేశం'' లాంటిదని డిజిటల్ హక్కుల బృందమైన ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ వ్యవస్థాపక సంచాలకుడు అపర్ గుప్తా వ్యాఖ్యానించారు. ఈ సలహాలను కేంద్ర ఎంఇఐ టివై తక్షణం ఉపసంహరించుకోవాలని, అదేవి ధంగా ఈ హక్కులను పలుచన చేస్తూ మెటా తీసు కుంటున్న ప్రతి చర్యనూ కూడా ప్రజలకు బహిరం గంగా వెల్లడించాలని కోరారు. ఈ అడ్వైజరీలో ప్రజా భద్రత, అసందర్భమైన కంటెంట్ అనే పద జాలం ఉపయోగించినప్పటికీ ఐటి నిబంధనలతో ఇవన్నీ ముడిపడి లేవని ఆయన చెప్పారు.

ప్రజా భద్రత కంటే ఆర్భాటానికే ప్రాధాన్యతా?

చోర్‌బగన్ సర్బోజనిన్‌కు 'బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ దుర్గా పూజ' పురస్కారాన్ని ప్రదానం చేయడంపై మమతా బెనర్జీ ఫైర్

కోల్‌కతా : తొక్కిసలాటలో 19 మంది మరణిం చిన కోల్‌కతాలోని చోర్‌బగన్ సర్బోజనిన్‌కు 'బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ దుర్గా పూజ' పురస్కారాన్ని ప్రదానం చేయడంలో ప్రజా భద్రత కంటే ఆర్భాటానికే ప్రాధాన్యత ఇచ్చారా

ప్రజాపక్షం
Telugu National Daily
హైదరాబాద్
మంగళవారం
20-10-2026
www.prajapaksham.in

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ॥శే॥ కె.ఎస్.వ్యాస్ I.P.S.
కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S.
కీ॥శే॥ పరదేశి నాయుడు I.P.S.
ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, సంఘ విద్రోహ శక్తులను తద ముట్టించడంలో ప్రాణాలు భణంగా పెట్టి విధి నిర్వహణలో అనువులు బాసిన పోలీస్ అమరవీరులకు మా శ్రద్ధాంజలి
ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్

ONE STOP MEGA MART
STEEL PALACE | HOME APPLIANCES
NEAR GANDHI STATUE, MAIN ROAD UPPAL
PH : 9676823234

పోలీసు అమరవీరులకు జోహార్లు
కీ॥శే॥ కె.ఎస్.వ్యాస్ I.P.S.
కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S.
కీ॥శే॥ పరదేశి నాయుడు I.P.S.
ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, సంఘ విద్రోహ శక్తులను తద ముట్టించడంలో ప్రాణాలు భణంగా పెట్టి విధి నిర్వహణలో అనువులు బాసిన పోలీస్ అమరవీరులకు మా శ్రద్ధాంజలి
ఉప్పల్ ట్రాఫిక్ & పోలీస్ స్టేషన్
మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్
Pista House
Pista House
BAKERY, RESTAURANT & BANQUET HALL
Meher Garden Rd, Prashanthinagar, Uppal, Hyderabad, Telangana 500039

ప్రజాపక్షం దినపత్రికకు 8వ వార్షికోత్సవ మరియు దసరా & దీపావళి శుభాకాంక్షలు
Boini Vinod
Aradhya
Photography
99898 04374
PHOTOGRAPHY AND Videography
Birthday Pre Shoot, Candid,
Baby Shoot, Cinematic, Pre & Post Wedding,
Corporate, Parties & All Functions

ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రజల గొంతుకగా పనిచేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య
వారధిగా ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా
అక్షరమే ఆయుధంగా వెలువడుతున ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ మరియు మండల ప్రజలకు విజయదశమి
శుభాకాంక్షలు.....
ప్రజల ప్రతికగా మరింతగా ఆధారాభిమానాలు పొందాలని
ఆకాంక్షిస్తూ...
శ్రీమతి శ్రీ సాప్వరి ధనలక్ష్మి, రామకృష్ణ
(కోనాయపల్లి గ్రామ సర్పంచ్)

షాద్‌నగర్ నియోజకవర్గంతో పాటు ఫరూఖ్‌నగర్ మండల మరియు
ఉప్పరిగడ్డ గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు,
మిత్రులకు నాయకులకు మరియు శ్రేయోభిలాషులందరికీ...
HAPPY Dussehra
దసరా
శుభాకాంక్షలు
వడ్త్యావత్ చందు నాయక్
సర్పంచ్ ఉప్పరిగడ్డ గ్రామం
ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా.
వడ్త్యావత్ సుమిత్ర చందు నాయక్
లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు
మాజీ సర్పంచ్ ఉప్పరిగడ్డ గ్రామం, ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా.

ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రజల గొంతుకగా పనిచేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య
వారధిగా ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా
అక్షరమే ఆయుధంగా వెలువడుతున ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ మరియు మండల ప్రజలకు విజయదశమి
శుభాకాంక్షలు.....
ప్రజల పత్రికగా మరింతగా ఆధారాభిమానాలు పొందాలని
ఆకాంక్షిస్తూ...
బర్కం యాదయ్య
సర్పంచ్ గ్రా॥ నంతాపూర్ మం॥ కేశంపేట

ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రజల గొంతుకగా పనిచేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య
వారధిగా ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా
అక్షరమే ఆయుధంగా వెలువడుతున ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ మరియు మండల ప్రజలకు విజయదశమి
శుభాకాంక్షలు.....
ప్రజల పత్రికగా మరింతగా ఆధారాభిమానాలు పొందాలని
ఆకాంక్షిస్తూ...
సభావట్ రూప్లా నాయక్
ఆదివాసి గిరిజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, కేశంపేట
మాజీ సర్పంచ్, ఖైర్తాపల్లి
గుండెగళ్ల ఆంజయ్య
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు
ఖైర్తాపల్లి

పోలీస్ అమరవీరులకు జోహార్లు
కీ॥శే॥ ఉమేష్ చంద్ర IPS
కీ॥శే॥ కె.ఎస్.వ్యాస్ IPS
కీ॥శే॥ పరదేశి నాయుడు IPS
తమ జీవితాలలోని ప్రతీక్షణాన్ని ప్రజల కోసమే వినియోగించి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు భాష్పాంజలి
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (అక్టోబర్ 21) విధి నిర్వహణలో అమరవీరులైన పోలీస్ వీరులకు ఇదే మా భాష్పాంజలి
పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ & సిబ్బంది
Ad Space Donated by
Lalithaa
లలితా జ్యూవెల్లరి
మార్ట్ లిమిటెడ్
Customer Care : 90 99 999 916 www.lalithaajewellery.com
హైదరాబాద్
సుచిత్రా సర్కిల్ — ఏ సర్కిల్, థ్రీవ్ పార్క్ అవెన్యూ, సుచిత్రా రోడ్. ఫోన్: 040 - 2703 5555
సోమాజిగూడ — SBR సెంటర్, రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదురుగా, రోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677.
కూకట్‌పల్లి — PNR ఎంపైర్, కళామందిర్ వద్దన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040 - 2384 2277.
దిల్‌సుఖ్‌నగర్ — అర్చన కాంప్లెక్స్, కమలా నగర్ రోడ్, మెట్రో పిల్లర్ 1558 కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 040 29334505.
చందానగర్ — ఖజానిటి మాల్ ఫోన్: 040 - 29343501
సికింద్రాబాద్ — 3-3-14, కింగ్స్ వే, ఆర్ పి రోడ్. ఫోన్: 8925990417 / 18
వరంగల్ • ఖమ్మం • మిర్యాలగూడ • నిజామాబాద్
బంగారం ధర మన చేతిలో లేదు
కానీ తక్కువ తరుగులో నగలు కొనడం మన చేతిలోనే ఉంది.
కష్టపడి సంపాదించిన డబ్బులను, తరుగులో వృధా చేయకండి. ఏ నగ అయినా కానీ, మా ధరలతో పోల్చి చూడండి. మనసారా ఆహ్వానిస్తున్నా.
COMPARE price with us before buying any jewellery.

అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలి

రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి

ప్రజాపక్షం/రంగారెడ్డి : అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి(డిఆర్ఒ) ఎన్.శారదాదేవి అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 33 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారికి వివరించి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ శారదాదేవి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సు కోసం సంక్షేమ పథకాలు అమలు

మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ

ప్రజాపక్షం/కొత్తూరు : ప్రజా శ్రేయస్సు కోసం కేంద్రప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని ఎంపి డికె అరుణ అన్నారు. సోమవారం కొత్తూరు మున్సిపాలిటి పరిధి, షాద్‌నగర్ మున్సిపాలిటిలో ప్రతిష్టించిన దుర్గా మాతకు ఎంపి డికె అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాంతో మండపాలా నిర్వాహకులు ఎంపి డికె అరుణను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపి డికె అరుణ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని షాద్‌నగర్ డివిజన్‌లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఇచ్చాన హామీలను ప్రాణాళికబద్ధంగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నేతలు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబాయ్యతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వమత సమ్మేళనానికి నిదర్శనం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్ : సర్వమత సమ్మేళనానికి నిదర్శనం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవడం తెలంగాణ సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం షాద్‌నగర్ మున్సిపాలిటి పరిధిలోని వివిధ వార్డుల్లో ప్రతిష్టించిన అమ్మవారికి ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా వర్గా భేదాలు లేకుండా ప్రజలందరు ఒకే చోట చేరి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను నిదర్శమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వాణి పాండురంరెడ్డి, నందారం అశోక్ యాదవ్, నాయకులు దినేష్ సాగర్, వెంకటరెడ్డి, మల్లేష్ ముదిరాజ్, రాఘవేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, మహేష్ గౌడ్, విక్రమ్‌రెడ్డి, పేపర్ శివ, వంశీరెడ్డి, శశిధర్‌రెడ్డి, నాని, చందు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయం పేరుతో పక్షులను బంధించడం చట్టవిరుద్ధం

రంగారెడ్డి జిల్లా అటవీ అధికారి శివ ఆశీష్ సింగ్

ప్రజాపక్షం/రంగారెడ్డి: తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్ట (ఇండియన్ రోలర్) కు విజయదశమి పండుగలో విశిష్ట స్థానం ఉందని, అయితే సంప్రదాయం పేరుతో వాటిని బంధించడం, ప్రదర్శనకు ఉంచడం చట్టవిరుద్ధమని రంగారెడ్డి జిల్లా అటవీశాఖ అధికారి శివ ఆశీష్ సింగ్ తెలిపారు. దసరా రోజున పాలపిట్టను దర్శిస్తే శుభం కలుగుతుందనే ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తూనే, ఈ పక్షుల సంరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విజయదశమి సందర్భంగా కొందరు వేటగాళ్లు పాలపిట్టలను పట్టుకుని పంజరాల్లో బంధించి, దేవాలయాలు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లో ప్రదర్శనకు ఉంచుతున్నారని, పక్షులు ఎగరకుండా రెక్కలను కత్తిరించడం, జిగురు పూయడం వంటి క్రూరమైన చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యల వల్ల పక్షులు తీవ్ర ఒత్తిడికి గురవడంతో పాటు గాయాలు, ఆకలి, దాహంతో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. సహజంగా స్వేచ్ఛగా ఎగరాల్సిన పక్షులను వినోదం లేదా దర్శనం కోసం బంధించడం అమానవీయమని పేర్కొన్నారు. పాలపిట్టలు పంటలకు హాని కలిగించే కీటకాలు, మిడతలను ఆహారంగా తీసుకుంటూ రైతులకు మేలు చేస్తాయని ఆయన వివరించారు. పాలపిట్టలను పట్టుకోవడం, విక్రయించడం, అక్రమంగా బంధించడం లేదా ప్రదర్శించడం వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హమైన చర్యలని జిల్లా అటవీ శాఖ అధికారి స్పష్టం చేశారు. ఎక్కడైనా పాలపిట్టలను బంధించినా, విక్రయించినా అటవీ శాఖ హెల్ప్‌లైన్ 1800425 5364కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

చైనా నిఘావర్గాలకు సైనిక రహస్యాల చేరవేత?

తెలంగాణ మహిళపై జమ్ము కశ్మీర్ పోలీసులు కేసు
కృత్రిమ మేధ, పరిశోధనాత్మక కథనాల ముసుగులో సమాచార సేకరణ?
ఫోరెన్సిక్ పరీక్షకు సైనికాధికారి భార్యగా ఉన్న మహిళ మొబైల్ ఫోన్

ప్రజాపక్షం/హైదరాబాద్: కృత్రిమ మేధ (ఎఐ), పరిశోధనాత్మక కథనాల ముసుగులో భారత రక్షణ రంగానికి సంబంధించిన కీలక సమాచారాన్ని సేకరించి, చైనా నిఘా వర్గాలకు చేరవేశారనే ఆరోపణలపై తెలంగాణకు చెందిన ఓ మహిళపై జమ్మూ కశ్మీర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సికింద్రాబాద్‌కు చెందిన ఆమె సైన్యంలో మేజర్‌గా పనిచేస్తున్న అధికారికి భార్య కావడం ఈ వ్యవహారంలో ప్రాధాన్యం సంతరించుకుంది. జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలపై ఆమె రాసిన విశ్లేషణలు, విదేశీయులతో జరిపిన సంభాషణలు, మొబైల్ ఫోన్‌లో లభించినట్లు చెబుతున్న సమాచారం ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆమెను అదుపులోకి తీసుకుని విచారించిన అనంతరం అరెస్టు చేసినట్లు సమాచారం వెలువడింది.పోలీసుల కథనం ప్రకారం.. సదరు మహిళ రక్షణ, భద్రత, భౌగోళిక రాజకీయ పరిణామాలు, జమ్ము కశ్మీర్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి పరిస్థితులు, అరుణాచల్‌ప్రదేశ్‌లో చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టులు, డ్రోన్ల మోహరింపు వంటి అంశాలపై విశ్లేషణాత్మక కథనాలు రాసేవారు. ఫ్రీలాన్స్ పరిశోధకురాలిగా పనిచేస్తున్న ఆమె, వివిధ అంతర్జాతీయ అంశాలపై సమాచారాన్ని సేకరించేవారని అధికారులు పేర్కొన్నారు. ఈ పరిశోధనల పేరుతో సేకరించిన సమాచారాన్ని విదేశీ నిఘా వర్గాలకు చేరవేశారనే అనుమానంతో విచారణ చేపట్టారు. ఈ నెల 14న పఠాన్‌కోట్ వెళ్లేందుకు జమ్మూ తావి రైల్వే స్టేషన్‌కు వచ్చిన సమయంలో కేంద్ర నిఘా వర్గాల సమాచారంతో ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అనంతరం సమీపంలోని సైనిక స్థావరానికి తరలించి విచారించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఆమె మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు. ఫోన్‌లో లభించిన డేటా, సందేశాలు, ఇతర డిజిటల్ ఆధారాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. 2023లో ఐక్యరాజ్య సమితికి సంబంధించిన ఐటి ఇంటర్న్‌షిప్ చేసిన సమయంలో ఆమె పలువురు విదేశీయులతో వాట్సాప్ ద్వారా సంభాషించినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు. వారిలో చైనీయులు కూడా ఉన్నారని, ఇంటర్న్‌షిప్ అనంతరం సైతం కొందరితో సంప్రదింపులు కొనసాగించినట్లు గుర్తించామని తెలిపారు. 2024లో సామాజిక మాధ్యమాల ద్వారా కన్సల్టెన్సీ నిర్వహిస్తున్న మలేసియా జాతీయులతోనూ ఆమె సంప్రదింపులు జరిపినట్లు పేర్కొన్నారు. వారు చైనా నిఘా



వర్గాల కోసం పనిచేస్తున్నారనే అనుమానాలను కూడా దర్యాప్తు అధికారులు పరిశీలిస్తున్నారు. విచారణ సందర్భంగా ఓపెన్‌ఏఐ, చాట్‌జిపిటి, ఇతర కృత్రిమ మేధ సాధనాల ద్వారా బహిరంగంగా లభించే సమాచారాన్ని సేకరించానని ఆమె చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే బహిరంగ సమాచారం సేకరణకు, రహస్య సైనిక సమాచారాన్ని అక్రమంగా పొందడం లేదా విదేశీ సంస్థలకు చేరవేయడానికి మధ్య ఉన్న సంబంధాన్ని నిర్ధారించాల్సి ఉంది. మహిళ మొబైల్ ఫోన్‌ను ప్రాథమికంగా పరిశీలించగా, భారత్–ఇటలీ రక్షణ సంబంధాలపై మానెక్‌షా కేంద్రంలో జరిగిన సమావేశానికి సంబంధించిన అంశాలు, భారత సైన్యాధిపతి అమెరికా పర్యటన వివరాలు, భారత్–రష్యా రక్షణ ఒప్పందం, అరుణాచల్‌ప్రదేశ్‌లోని కలై2 జలవిద్యుత్ ప్రాజెక్టు, కమలా ప్రాజెక్టు, కోల్ స్టార్ట్ వ్యూహం, భారత్–సీషెల్స్ సంబంధాలు, అస్సాంలోని ప్రాజెక్టులు, భారత్–చైనా సంబంధాలకు సంబంధించిన సమాచారం ఉన్నట్లు పోలీసులు తెలిపినట్లు సమాచారం. ఈ వివరాల్లో ఏవి బహిరంగంగా లభించే సమాచారం, ఏవి రహస్య సమాచారమనే అంశాన్ని దర్యాప్తులో నిర్ధారించాల్సి ఉంది. ఈ వ్యవహారంపై జమ్మూలోని గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో అధికార రహస్యాల చట్టం (ఆఫిషియల్ సీక్రెట్స్ యాక్ట్) తోపాటు భారతీయ న్యాయ సంహితలోని గూఢచర్యం, భద్రతా సమాచారాన్ని కలిగి ఉండటం, నేరపూరిత కుట్ర, దేశ సార్వభౌమత్వానికి వ్యతిరేక చర్యలకు సంబంధించిన నిబంధనల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు దర్యాప్తు కోసం డీఎస్పీ స్థాయి అధికారిని నియమించారు.సదరు మహిళ 2021లో బెంగళూరులోని ఓ విశ్వవిద్యాలయం నుంచి అంతర్జాతీయ సంబంధాల్లో మాస్టర్స్ డిగ్రీ, 2022లో జెనీవాలో యూరోపియన్, అంతర్జాతీయ పాలన అంశాల్లో మాస్టర్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ పూర్తి చేసినట్లు సమాచారం. దిల్లీలోని సెంటర్ ఫర్ ల్యాండ్ వార్‌ఫేర్ స్టడీస్‌లో ఆన్‌లైన్ ఇంటర్న్‌షిప్ కూడా చేసినట్లు తెలుస్తోంది. 2023 అక్టోబరులో సైన్యంలో మేజర్‌గా పనిచేస్తున్న అధికారిని వివాహం చేసుకున్నారు.పరిశోధనల పేరుతో సేకరించిన సమాచారాన్ని విదేశీ నిఘా సంస్థలకు చేరవేశారనే ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మొబైల్ ఫోన్ ఫోరెన్సిక్ నివేదిక, డిజిటల్ సంభాషణలు, విదేశీ వ్యక్తులతో సంబంధాలు, సేకరించిన సమాచారం స్వరూపం ఆధారంగా ఈ కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజాపక్షం/కేశంపేట : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. సోమవారం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ, ఇప్పలపల్లి గ్రామంలో, దేవునిగుడి తండా, దేవునిగుడి తండా గ్రామ పంచాయతీలోని రాగ్యాతండా, వేములనర్వ, కేశంపేట గ్రామ పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలతోపాటు గిరిజన తండాల్లో వెలుగులు నింపేందుకే కొత్తగా హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశామని వివరించారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల్లో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, బీటి రోడ్లు, పంచాయతీ భవనాలు, మహిళా సమాఖ్య భవనాలు వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులను అదుకునేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వివరించారు. విద్యుత్‌ను పోదుపుగా వినియోగించడంతోపాటు తాగునీటికి ఒడిసి పట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీధర్‌రెడ్డితోపాటు సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

షాద్‌నగర్ : అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. సోమవారం షాద్‌నగర్ మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డు చటాన్‌పల్లిలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ భవాని మాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండటంతోపాటు ఆశించిన స్థాయిలో వర్షాలు కురిపించి పాడి పంటలు సంమృద్ధిగా కురిసే విధంగా కురుణించు తల్లి అంటూ వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్ అప్ప, కౌన్సిలర్లు సి.పెంటయ్య, మురళీమోహన్, దిలీప్, మాజీ కౌన్సిలర్ చేగూరి రాజేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, శ్రీశైలంగౌడ్, సిద్ధార్థ, జంగారి రవి, మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, రవిజేత, మాధవులు, రాజు గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, శ్రీనివాస్, విజయ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సీతారాం, చటాన్‌పల్లి శేఖర్ పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో విజయాల వెలుగులు నిండాలి

చల్లా నర్సింహారెడ్డి విజయదశమి శుభాకాంక్షలు

ప్రజాపక్షం/రంగారెడ్డి: చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ప్రజలందరికీ తెలంగాణ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టియుఎఫ్ఐడిసి) చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. విజయదశమి పండుగ ప్రతి ఒక్కరిలో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని విజయపథంలో ముందుకు సాగేందుకు స్ఫూర్తినివ్వాలని చల్లా నర్సింహారెడ్డి అన్నారు. ప్రజలందరికీ మంచి జరగాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, పేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నిండాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రజా సంక్షేమమే అభివృద్ధికి ప్రాతిపదిక

రంగారెడ్డి జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణాలు, గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధం తదితర సదుపాయాలు మెరుగుపడితేనే ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయని తెలిపారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందినప్పుడే సమగ్ర ప్రగతి సాధ్యమవుతుందన్నారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చే దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పండుగలు కేవలం సంప్రదాయాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని, పరస్పర గౌరవాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు.



హైడ్రా అభివృద్ధి చేసిన చెరువుల వద్ద బతుకమ్మ సంబరాలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : నగరంలోని వివిధ ప్రాంతాల్లో హైడ్రా పునరుద్ధరించి, అభివృద్ధి చేసిన చెరువులు బతుకమ్మ వేడుకలకు వేదికలుగా నిలిచాయి. కూకట్‌పల్లి నల్లచెరువు, ఐడిఎల్ చెరువు, మాదాపూర్ సున్నం చెరువు, అంబర్‌పేట్ బతుకమ్మకుంట, ఉప్పల్ నల్ల చెరువుల వద్దకు మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ ఆడారు. కూకట్‌పల్లి నల్లచెరువులోని బేబీ పాండ్‌ను ప్రత్యేకంగా నీటితో నింపడంతో మహిళలు అందులోనే బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఐడిఎల్ చెరువులో గణేశ్ నిమజ్జనాల కోసం తవ్విన ప్రాంతం వద్ద కూడా సంబరాలు సాగాయి. వర్షాలు లేక చెరువుల్లో నీరు తక్కువగా ఉన్నప్పటికీ, హైడ్రా ముందస్తుగా చేపట్టిన ఏర్పాట్లు మహిళలకు ఊరటనిచ్చాయి. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైడ్రా డిఆర్ఎఫ్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ నిమజ్జన ప్రక్రియను సులభతరం చేశారు. గతంలో చెరువుల వద్ద కేవలం నిమజ్జనం మాత్రమే చేసేవారమని, ఇప్పుడు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయడంతో చెరువు ఒడ్డునే బతుకమ్మ ఆడుకోవడం సంతోషాన్ని ఇచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేశారని హైడ్రా అధికారులు చెప్పారు.

పంట చేతికొచ్చే వరకు 24గంటల విద్యుత్ ఇచ్చి రైతులను ఆదుకోండి

బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య డిమాండ్

ప్రజాపక్షం/కొందుర్గు: వరి పంటలు చేతికొచ్చే వరకు లోవోల్టేజీ సమస్య లేకుండా 24గంటల విద్యుత్‌ను అంధించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కొందుర్గు తహసీల్దార్ ఆజాం అలీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుద్దుల జంగయ్య మాట్లాడుతూ ఎల్ నినో కరువు నివారణ చర్యలు చేపట్టడంతోపాటు పేదలందరికీ కరువు భత్యం అందించాలని, నిత్యావసర సరుకులను ప్రభుత్వం సరఫరా చేయాలని కోరారు. బోరు బావుల్లో నీరు ఉన్నా సమయానికి విద్యుత్ రాక పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఒక బోరు నడిస్తే మరో బోరు పని చేయకపోవడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో రైతులు నష్టాలను ఎదుర్కొవడం గ్రామాల్లో సమస్యగా మారిందన్నారు. రైతులు అప్పులు చేసి పంటలను సాగుచేస్తే నీరు అందక కళ్ళ ముందే ఎండిపోతుంటే వారి బాధ వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, పంటలు ఎండిపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, పంటల నష్టాన్ని గుర్తించి నష్టపరిహారం అంధించాలని జంగయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు జిల్లెల వెంకటేష్, డివిజన్ నాయకులు ఎం.కృష్ణ, మండల కార్యదర్శి భూపాల్, నాయకులు యాదయ్య, పద్మమ్మ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాపక్షం/నిజాంపేట : శక్తి స్వరూపిని, ఆదిపరాశక్తి దుర్గామాతా ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్, నిజాంపేట్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాతా మండపాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బాచుపల్లి కౌసల్య కాలనీలోని శ్రీ వెంకట శివ రామాలయంలో ఆలయ ధర్మకర్త, మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే కెపి వివేకానంద, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలోనాగరాజు యాదవ్, మిద్దెల బాల్‌రెడ్డి, దన్‌రాజ్ యాదవ్, ప్రణయ, చందు ముదిరాజ్, దేవి ముదిరాజ్, రవికిరన్ పాల్గొన్నారు.

చర్లపల్లి : దేవి శరన్నవరాత్రులు సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాలధారణ వేసిన భవాని స్వాములు, భక్తులకు తొమ్మిది రోజులు రుద్రగోని వెంకటేష్ గౌడ్, కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జె.సత్తిరెడ్డి, ఆర్.రాం చందర్‌గౌడ్, పి.వెంకట్ రెడ్డి, కె.నర్సింగ్‌రావు, డి.నాధం, ఆర్. నర్సింహ, జి.రమేష్, కె.బాల్‌రాజ్, కె.రవి, కె.రాజు, నర్సింహచారి, పి.విజయ్ ,పి.బాబు, తేజ, సన్నీ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన కాలనీ డివిజన్‌లో టీమ్ రుద్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం దుర్గామాత పూజలు నిర్వహించారు. శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి గరికపాటి మోహన్‌రావు, ఎం.రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై, దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కె.దుర్గాప్రసాద్, రామరాజు, నర్సింగ్ యాదవ్, కేశవులు, మణిభూషణ్, ఏ.గోపాల్‌రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పక్షం 8 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
ప్రజలందరికీ , రైతులకు, మహిళలకు,ఆయా శాఖల అధికారులకు
బతుకమ్మ, దసరా, దీపావళి
శుభాకాంక్షలు.
జాపు భూమన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు.

ప్రజాపక్షం దినపత్రికకు 8వ వార్షికోత్సవ మరియు దసరా శుభాకాంక్షలు
వడ్లకొండ రమేష్ యాదవ్
మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి
నాంపల్లి మండలం

ప్రజాపక్షం దినపత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నా ప్రియమైన
బంధు మిత్రులకు మరియు
నా శ్రేయోభిలాషులకు
విజయదశమి
శుభాకాంక్షలు
from
Golden Xerox
and Online service
and DTP center
beside Collectorate Peddapalli
Contact : 9849910012
XEROX PRINTS
ONLINE SERVICES
DTP WORKS
SCANNING
LAMINATION
PHOTO PRINTS
ALL DOCUMENTS SERVICES

సెల్: 9493964472
శ్రీరామ
మీసేవ సెంటర్
CSC సెంటర్
అన్ని రకాల ఆన్‌లైన్ సేవలు నిర్వహించబడును
Aadhaar Services
PAN Services
Passport Services
Ration Card Services
Banking Services
Electricity Bill Payments
Mobile Recharge
Insurance Services
భూభారతి
భూముల రిజిస్ట్రేషన్ నిర్వహించబడును.
సూర్యాపేట రోడ్డు, అర్వపల్లి,
జాజిరెడ్డిగూడెం
సూర్యాపేట జిల్లా - 508224.
ప్రొపైటర్:
దావుల. మల్లికార్జున్

ప్రజాపక్షం దినపత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజలందరికీ
దసర మరియు దీపావళి
శుభాకాంక్షలు
BRS
BRS
కారుకొండ యాదగిరి ముదిరాజ్
బి.ఆర్.ఎస్ కొండూరు గ్రామ కమిటీ అధ్యక్షులు
మాజీ వైస్ ఎం.పి.పి. రాజేష్ పటేల్

ప్రజాపక్షం దినపత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
YOUR SAFETY OUR PRIORITY
9391689546
SREE LAXMI
CCTV SOLUTIONS
SALES | INSTALLATION | SERVICE
శ్రీ లక్ష్మి సీసీటీవీ
సొల్యూషన్స్
షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా
B. Gopal Goud
విజయదశమి
శుభాకాంక్షలు
తెలంగాణా రాష్ట్ర ప్రజలకు,
మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు
దసరా శుభాకాంక్షలు
CCTV CAMERAS
DVR / NVR
CP CAMERAS
SOLAR CAMERAS
HD CAMERAS
IP CAMERAS
INVERTER & UPS
BATTERIES
INTERCOM SYSTEMS
FREE SITE VISIT & BEST SUPPORT
CP PLUS enhancing vision
HIKVISION
alhua
HOME
OFFICE
GODOWNS
INDUSTRIAL
FARMS
MULTI BRAND CAMERAS
MAHABOOBNAGAR | SHADNAGAR | RANGAREDDY (DISTRICT)

ప్రజాపక్షం దినపత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ పీర్లపల్లి శంకరన్న గారు
షాద్‌నగర్ శాసన సభ్యులు
తెలంగాణా రాష్ట్ర ప్రధాన రంగ సంస్థల చైర్మన్
ప్రజలందరికి
దసర మరియు దీపావళి
శుభాకాంక్షలు
చక్కని ప్రమోష్ యాదవ్
ఉప సర్పంచ్ చిన్నఎల్కిచర్ల
మురారి. రాజ్ కుమార్
సర్పంచ్ చిన్నఎల్కిచర్ల

తెలుగు జాతీయ దినపత్రిక
ప్రజాపక్షం
PRAJAPAKSHAM
ప్రతి బడుగు పక్షం కోసం
ప్రజాపక్షం దినపత్రిక
8వ వార్షికోత్సవం
మరియు
విజయదశమి శుభాకాంక్షలు
లోకేశ్వరం మండల ప్రజలకు,
ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
ప్రజాపక్షం దినపత్రిక పాఠకులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీవేద - ప్రణీత్ రెడ్డి
సర్పంచ్
గ్రామం: బారాపూర్
మండలం: లోకేశ్వరం
దదిగే జయలతిత - భోజన్న
సర్పంచ్
గ్రామం: అబ్బులాపూర్
మండలం: లోకేశ్వరం

ప్రజాపక్షం పాఠకులకు శుభాకాంక్షలు
NAYARA
Ramachendra Filling Station Survey No:- 236/1/2
Madannapet Road, Narsampet Dist Warangal
Cell.No.: 9989584599, 9533237651

పోలీస్ అమరవీరులకు జోహార్లు
విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను
స్మరిస్తూ, అమరవీరులకు జోహార్లు
కుషాయిగూడ పోలీస్ స్టేషన్
అధికారులు, మరియు సిబ్బంది
KORAL HOSPITAL
Dr. AMBATI KARUNA SAGAR
MBBS, DrNB (Paediatric Surgery)
Director and Founder,
SENIOR CONSULTANT
PAEDIATRIC SURGEON AND
UROLOGIST, PAEDIATRIC
LAPAROSCOPIC SURGEON
KORAL HOSPITAL
FOR WOMEN AND CHILDREN
NEAR SUBREGISTRAR OFFICE , ECIL CROSS ROADS, KUSHAIGUDA.
Phone number - 9000430069

దసరా శుభాకాంక్షలు
The centre for creativity, scientific temper and human values
SATYASHODHAK PATASHALA
(Recognised by the Govt. of TG)
MAILARAM, SIRIKONDA, Dist: NIZAMABAD.
Cell: 94414 22194, 94417 88383
Nursery to X Class
English Medium
CO-CURRICULAR ACTIVITIES FOR HOLISTIC DEVELOPMENT
NGC ACTIVITIES
MATHS DAY & SCIENCE DAY CELEBRATIONS
SCOUTS & GUIDES TRAINING
STUDENTS MOCK ASSEMBLY
CULTURAL ACTIVITIES
HUMAN PYRAMID FORMATION
KIDS PLAY ZONE
NURTURING THE YOUNG MINDS TO SHAPE A BRIGHTER FUTURE


ప్రా॥ బొద్దుల గురుప్రసాద్
సెల్: 9989584599
Since :1996
ప్రా॥ బొద్దుల తరుణ్
సెల్: 9533237651
హరిణి జువెల్లర్స్ వర్క్
వెండి, బంగారు నగలు తయారు చేయబడును
మావద్ద: ఆర్డర్‌పై వెండి బంగారు ఆభరణములు 91.6 KDM తో గ్యారంటీగా తయారుచేసి ఇవ్వబడును.
మాధన్నపేట రోడ్ - నర్సంపేట
NAYARA
పెట్రోల్ బంక్ 1 కి॥లో మీ॥ దూరంలో కలదు

KORAL HOSPITAL
FOR WOMEN AND CHILDREN
NEAR SUBREGISTRAR OFFICE , ECIL CROSS ROADS, KUSHAIGUDA.
Phone number - 9000430069

ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రజల గొంతుకగా పనిచేస్తూ,ప్రభుత్వానికి , ప్రజలకు మధ్య
వారిధిగా ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా
అక్షరమే ఆయుధంగా వెలువడుతున ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ మరియు మండల ప్రజలకు విజయదశమి
శుభాకాంక్షలు.....
ప్రజల ప్రతికగా మరింతగా ఆధారాభిమానాలు పొందాలని
ఆకాంక్షిస్తూ....
హనుమంత్ నాయక్
ఉప్పర్‌పల్లి గ్రామ సర్పంచ్

ప్రజాపక్షం
8 HAPPY ANNIVERSARY
HAPPY DIWALI
ఎండపెల్లి మండల
మరియు పరిసర ప్రాంత ప్రజలకు
విజయదశమి (దసరా)
దీపావళి
శుభాకాంక్షలు
ప్రజాపక్షం దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజల గొంతుకగా పనిచేస్తూ, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారిధిగా
ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా అక్షరమే ఆయుధంగా
వెలువడుతున్న ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎండపెల్లి మండల ప్రజా ప్రతినిధులు
అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు
జగిత్యాల జిల్లా

పోలీసు అమర వీరులకు జోహార్లు
ప్రజాపక్షం దినపత్రికకు
వార్షికోత్సవ
శుభాకాంక్షలు...
కీ॥శే॥ కె.ఎస్. వ్యాస్ I.P.S.
కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S.
కీ॥శే॥ పరదేశి నాయుడు I.P.S.
దేశ సమగ్రతకు సమాజ శ్రేయస్సుకు త్యాగాల బాటలో నడిచి
కార్యనిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు జోహార్లు.
వసంతలిపురం పోలీసులు & సిబ్బంది
AYUSHMAN
REHABILITATION CENTRE
NEURO REHAB | ORTHO REHAB | CARDIO REHAB
LONG TERM ACUTE CARE | ONCOLOGY & PALLIATIVE CARE
Plot No.97, FCI Colony-7, Vanasthalipuram, Hyd-500070.
Cell: 9010105108

పోలీసు అమర వీరులకు జోహార్లు
ప్రజాపక్షం దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు...
కీ॥శే॥ కె.ఎస్. వ్యాస్ I.P.S.
కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S.
కీ॥శే॥ పరదేశి నాయుడు I.P.S.
దేశ సమగ్రతకు సమాజ శ్రేయస్సుకు త్యాగాల బాటలో నడిచి
కార్యనిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు జోహార్లు.
వసంతలిపురం పోలీసులు & సిబ్బంది
NSR NEW SANKALPA
Rehabilitation and De Addiction Centre
For Alcohol Abuse & Drug Addiction
Plot No. 1, Sri Sai Nilayam, Telangana Chowrasta,
BN Reddy Nagar, Hyderabad.
Managing Director : Rakesh Vemula - 9381135446

పోలీసు అమర వీరులకు జోహార్లు
ప్రజాపక్షం దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు...
కీ॥శే॥ కె.ఎస్. వ్యాస్ I.P.S.
కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S.
కీ॥శే॥ పరదేశి నాయుడు I.P.S.
దేశ సమగ్రతకు సమాజ శ్రేయస్సుకు త్యాగాల బాటలో నడిచి
కార్యనిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు జోహార్లు.
వసంతలిపురం పోలీసులు & సిబ్బంది
మణిశ్రీ
మహిళా
కాంగ్రెస్ పార్టీ
నాయకురాలు

పోలీసు అమర వీరులకు జోహార్లు
ప్రజాపక్షం దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు...
కీ॥శే॥ కె.ఎస్. వ్యాస్ I.P.S.
కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S.
కీ॥శే॥ పరదేశి నాయుడు I.P.S.
దేశ సమగ్రతకు సమాజ శ్రేయస్సుకు త్యాగాల బాటలో నడిచి
కార్యనిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు జోహార్లు.
వసంతలిపురం పోలీసులు & సిబ్బంది
PRAGMA HOSPITALS
LIVE MORE. LIVE HEALTHIER.
Laalityam HOSPITALS
MOTHER & CHILD CARE
A UNIT OF PRAGMA HOSPITALS

పోలీసు అమర వీరులకు జోహార్లు
ప్రజాపక్షం దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు...
కీ॥శే॥ కె.ఎస్. వ్యాస్ I.P.S.
కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S.
కీ॥శే॥ పరదేశి నాయుడు I.P.S.
దేశ సమగ్రతకు సమాజ శ్రేయస్సుకు త్యాగాల బాటలో నడిచి
కార్యనిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు జోహార్లు.
వసంతలిపురం పోలీసులు & సిబ్బంది
కేతావత్ రమేష్ నాయక్
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
సాహెబ్‌నగర్ డివిజన్

ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
8 HAPPY ANNIVERSARY
HAPPY DIWALI
మల్యాల మండల
మరియు పరిసరా ప్రాంతా ప్రజలకు
విజయ దశమి (దసరా)
దీపావళి
శుభాకాంక్షలు
ప్రజాపక్షం దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజల గొంతుకగా పనిచేస్తూ, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా
ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా అక్షరమే ఆయుధంగా
వెలువడుతున్న ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మల్యాల మండల ప్రజా ప్రతినిధులకు
అధికారులు, సర్పంచులు, కార్యదర్శులకు
శుభాకాంక్షలు
జగిత్యాల జిల్లా

తెలుగు జాతీయ దినపత్రిక
ప్రజాపక్షం
PRAJAPAKSHAM
ప్రతి అక్షరం ప్రజా కోసం
ప్రజా పక్షం దినపత్రిక
8 వార్షికోత్సవం
8వ వార్షికోత్సవం
విజయదశమి
శుభాకాంక్షలు
ముధోల్ మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
ప్రజా పక్షం దినపత్రిక 8వ వార్షికోత్సవ, విజయదశమి శుభాకాంక్షలు
అన్వర్ అలీ
ఈటీ, ముధోల్ గ్రామపంచాయతీ
విజయ్ కుమార్
సీనియర్ అసిసెంట్ (బిసిడిఎస్)
తాటేవర్. రమేష్
బీజేపీ ముధోల్ మండల ఇంచార్జ్
గడ్డం సుభాష్
సామాజిక కార్యకర్త

ప్రజాపక్షం దిన పత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
చెవుల గంగన్న
సర్పంచ్, సోమన్‌పెల్లి, మం॥ జగిత్యాల రూరల్
గోనె మల్లేశం
ఉప సర్పంచ్, సోమన్‌పెల్లి, మం॥ జగిత్యాల రూరల్
గర్ల కుర్తి భూమయ్య
జి.ఆర్.ఎస్. నాయకులు, సోమన్‌పెల్లి
ఎర్ర గంగాసాగర్
ప్రజాపక్షం ఫోటోగ్రాఫర్, జగిత్యాల జిల్లా

శ్రీ జగదాంబ యూత్ వారి ఆధ్వర్యంలో
దుర్గాదేవి నవరాత్రోత్సవములు
కలీంనగర్ మరియు బొమ్మకల్
ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
బతుకమ్మ,
విజయదశమి
శుభాకాంక్షలు
డా॥ చందా శ్రీనివాస్ రావు
Regd. No: 65329 M.S., M.Ch.(Neuro)
డా॥ కలువ లీలా శర్వాణి
Regd. No. 77419 MBBS, MD.
చందా న్యూరో & ట్రామా కేర్ సెంటర్
98489 99905,
98490 39428.
P. Rajesh
Admin

ప్రజాపక్షం దినపత్రికకు 8వ వార్షికోత్సవ మరియు దసరా శుభాకాంక్షలు
పట్టణ ప్రజలు, మిత్రులు, పార్టీ కార్యకర్తలకు, నాయకులు,
అధికారులకు "విజయదశమి" శుభాకాంక్షలు
8 ANNIVERSARY
"ప్రజాపక్షం"
దినపత్రికకు
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
జూలకంటి రంగారెడ్డి
మాజీ ఎంఎల్ఎ, మిర్యాలగూడ.
కోడిరెక్క మల్లయ్య
సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు
మిర్యాలగూడ, నల్లగొండ.

దుర్గ దేవి ట్రేడర్స్
రాచర్ల గొల్లపల్లి, ఎల్లారెడ్డిపేట మం॥
పెంజర్ల దేవయ్య
మద్దివేడి శ్రీధర్
ఎల్లారెడ్డిపేట మండల ప్రజలకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా
పేద ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా
అక్షరమే ఆయుధంగా వెలువడుతున్న
ప్రజాపక్షం దినపత్రికకు...
ప్రజాపక్షం
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కొండ్లెపు జగదీశ్వర్
ప్రజాపక్షం ఎల్లారెడ్డిపేట మండల రిపోర్టర్.
శీలక్ష్మీ ఫుట్‌వేర్
కొత్త బస్టాండ్ ఎదురుగా, ఎల్లారెడ్డిపేట.

పోలీసు అమరవీరులకు జోహార్లు
TELANGANA STATE POLICE
కీ॥శే॥ కె. ఎస్. వ్యాస్ I.P.S
కీ॥శే॥ పరదేశ నాయుడు. I.P.S
కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S
శాంతి భద్రతల పరిరక్షణలో జీతాన్ని ఆవిరి చేశారు.
దేశానికి ఊపిరి పోశారు. విధి నిర్వహణలో
వీర మరణం పొందిన పోలీసు ఉన్నతాధికారులకు,
సిబ్బందికి ఇవే మా జోహార్లు....
కుక్కల పద్మ గోపాల్ ముదిరాజ్
కొమరబండ గ్రామ సర్పంచ్
కొమరబండ గ్రామం, షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా


ప్రజా పక్షం 8 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
మండల మహిళ సమాఖ్య ముఖ్కాల్.
ముఖ్కాల్ మండల ప్రజలందరికి, రైతులకు, మహిళలకు, ఆయా శాఖ ల అధికారులకు
బతుకమ్మ, దసరా, దీపావళి
శుభాకాంక్షలు.

దసరా శుభాకాంక్షలు
నోవా లైఫ్ హాస్పిటల్
Dr. NAVEEN MALU
KNEE & HIP
ROBOTIC SURGEON
ఉత్తర తెలంగాణలో మొట్టమొదటి సారిగా
రోబోటిక్ మోకాళ్ల మార్పిడి కేంద్రం
WORLD'S BEST & MOST
ADVANCED ROBOT FOR
KNEE REPLACEMENT
WITH
Johnson & Johnson
TECHNOLOGY
With Best Compliments from
డా॥ దీప్ మాలు
యం.డి. (OBGY), ఎఫ్.ఆర్.ఎం కన్సల్టెంట్ అబ్స్టెట్రిషియన్
మరియు గైనకాలజిస్ట్ ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్
హైరిస్క్ ప్రెగ్నెన్సీ | నార్మల్ డెలివరీ |
ఇన్‌ఫెర్టిలిటీ | సిసెక్షన్
డీలక్స్ రూమ్స్ సౌకర్యం కలదు
నగదు రహిత నేవ & TPA ప్రభుత్వ ఉద్యోగుల కోసం రీయంబర్స్‌మెంట్ సౌకర్యం
Saraswathi Nagar, Nizamabad - Telangana - 503 001
96400 33311, 9392552845

పోలీసు అమరవీరులకు జోహార్లు
TELANGANA STATE POLICE
కీ॥శే॥ కె. ఎస్. వ్యాస్ I.P.S
కీ॥శే॥ పరదేశ నాయుడు. I.P.S
కీ॥శే॥ ఉమేష్ చంద్ర I.P.S
శాంతి భద్రతల పరిరక్షణలో జీతాన్ని ఆవిరి చేశారు.
దేశానికి ఊపిరి పోశారు. విధి నిర్వహణలో
వీర మరణం పొందిన పోలీసు ఉన్నతాధికారులకు,
సిబ్బందికి ఇవే మా జోహార్లు....
SREE VEKATESHWARA FUEL STATION SHABAD
Pro. S.ASHOK
షాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
దినపత్రిక
ప్రజాపక్షం దినపత్రిక
ఎనిమిదవ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
8th Anniversary
ముక్కెర శశిధర్ రెడ్డి
చిల్వర గ్రామ సర్పంచ్
ప్రతినిత్యం ప్రజల మన్ననలు పొందుతూ
ప్రజల పక్షాన నిలుస్తున్న ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవం, దసరా పండుగ సందర్భంగా
యాజమాన్యానికి పాలకులకు
ఆర్ధిక శుభాకాంక్షలు.
బానన్నగారి అనురాధ బలరాం
పిపిసిఎస్ మాజీ డైరెక్టర్ అల్లాదుర్గం
మెదక్ జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు

ఎయిర్‌బస్‌కు బాంబు బెదిరింపు

బల్గేరియాలో అత్యవసర ల్యాండింగ్

సోఫియా: ఇజ్రాయెల్ రాజధాని నగరం టెల్‌అవీవ్ నుండి ఆస్ట్రియా రాజధాని వియన్నాకు వెళుతున్న ఆస్ట్రియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎయిర్ బస్‌కు బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో ఈ విమానాన్ని ఆత్యవసరంగా బల్గేరియా రాజధాని సోఫియాలో ల్యాండింగ్ చేశారు.ప్రయాణికులు సురక్షితంగా కిందకు దిగి వెళ్ళారు.ఇజ్రాయెల్ నగరం టెల్‌అవీవ్‌కు వెళుతున్న ఫ్లయ్ దుబాయ్ విమానాన్ని సెప్టెంబరు 30వ తేదీన హైజాక్ చేసేందుకు కో–పైలట్ హమ్మామీ విఫలయత్నం చేసిన ఘటన మరువకముందుగానే ఈసారి టెల్ అవీవ్ నుండి వెళుతున్న విమానానికి బాంబు బెదిరింపు వచ్చిందిఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ఆస్ట్రియన్ ఎయిర్‌బస్‌ను పైలట్లు సోఫియాలో ల్యాండింగ్ చేశారు..ఈ విమానంలో 51 మంది ప్రయాణికులతోపాటు ఆరు గురు విమాన సిబ్బంది ఉన్నారు.పైలట్లకు బాంబు బెదిరింపు సమాచారం అందగానే అత్యవసరంగా సోఫియాకు మళ్ళించి ల్యాండింగ్ చేశారని, విషయం తెలిసిన వెంటనే ఒక మిగ్–29 యుద్ధ విమానాన్ని ఈ ఎయిర్‌బస్‌కు రక్షణగా పంపినట్లు బల్గేరియా రవాణామంత్రిత్వశాఖ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ ఘటనపై తక్షణం దర్యాప్తు ప్రారంభించినట్లు కూడా తెలియజేసింది.విమానానికి బాంబు బెదిరింపు వచ్చిన సమయంలో ఈ విమానం రుమేనియా మీదుగా ప్రయాణం చేస్తోంది.

ఆ తర్వాత 30 నిమిషాలకే సోఫియాలో దించేశారు.భద్రతాసిబ్బంది విమానంలోకి వెళ్ళి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.ఎలాంటి ప్రమాదకరవస్తువులు వారికి కనిపించలేదు.ఫ్లయిట్ డేటా ప్రకారం,ఆదివారం టెల్‌అవీవ్‌లో విమానం బయలుదేరింది. బెదిరింపులతో మూడు గంటల ప్రయాణం తర్వాత సోఫియాలో దిగింది.

ప్రజాపక్షం
Telugu National Daily
హైదరాబాద్
మంగళవారం
20-10-2026
www.prajapaksham.in

ప్రజాపక్షం
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శివ ప్రతాప్ శుక్లా ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/చర్లపల్లిః శంకర్ మఠం శృంగేరి శారదా పీఠం శ్రీ విజయ గణపతి ఆలయంలో త్వరలో రాజసూయ యాగం నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని సైనిక్ పురి కందిగూడ శ్రీ విజయ గణపతి ఆలయంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆయన ప్రత్యేక అతిథులుగా పాల్గొని పూజలు చేశారు. శృంగేరి శారద పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హోమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రతినిత్యం హోమాలు,అభిషేకాలు,పారాయణాలు లక్షల సంఖ్యలో నిర్వహిస్తూ లోక కల్యాణం కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు పండరీనాథ్ తెలిపారు. అడిషనల్ డిసిపి వెంకటరమణ ఆధ్వర్యంలో కుషాయిగూడ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, సిఐ భాస్కర్‌రెడ్డి, డిఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి : కొలను శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/ నిజాంపేట్ : దుర్గామాత అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి వేడుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ గ్రామంలోని శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహిషాసుర మర్థినిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి, లీడర్ నర్సింహా రెడ్డిలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ చేశారు. మాజీ సర్పంచ్ కొలను తేజ శ్రీనివాస్ రెడ్డి దంపతులు పూర్ణాహుతి, హోమం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు శ్రీనివాస్ రెడ్డి చీరలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుభిక్షంగా జీవించాలని, పిల్లలకు విద్యాబుద్ధులు రావాలని, పెద్దలందరూ వ్యాపారాలలో, ఉద్యోగాలలో ఉన్నత స్థితికి ఎదగాలని ప్రార్థించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

బతుకమ్మ వేడుకల్లో పిఎసి చైర్మన్ ఆరెకపూడిగాంధీ

ప్రజాపక్షం/కూకట్‌పల్లిః తెలంగాణ ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శివమ్మ కాలనీలో మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో, యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్ పర్యవేక్షణలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో ఆటపాటలతో వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజులపాటు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తూ మహిళలు ఈ పండుగను జరుపుకోవడం ఆనందకరంగా ఉందన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల జీవన విధానానికి, ప్రకృతితో ముడిపడిన సంప్రదాయాలకు ప్రతిబింబమని గాంధీ అన్నారు. ప్రపంచంలో పూలతో దేవుళ్లను పూజించే సంప్రదాయాలు ఉన్నప్పటికీ, పూలనే బతుకమ్మ రూపంలో దేవతగా భావించి ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో విశిష్టమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి స్ఫూర్తితో విజయాలు సాధించాలి : ఎమ్మెల్యే మాధవరం

ప్రజాపక్షం/కూకట్‌పల్లిః విజయానికి, ధర్మానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినం సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, పల్లెలు పచ్చదనంతో కళకళలాడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధిస్తూ విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. విజయదశమి పండుగ సమాజంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం, పరస్పర ప్రేమాభిమానాలను మరింత పెంపొందించాలని, అమ్మవారి కృపతో ప్రతి ఒక్కరికీ విజయాలు చేకూరాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

పేద విద్యార్థులకు

నాణ్యమైన విద్యే లక్ష్యం

మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్



ప్రజాపక్షం/దుండిగల్ः పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా 9 ముందుకు రావడం అభినందనీయమని మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ అన్నారు.

దుండిగల్ సర్కిల్ కార్యాలయం ముందు నిర్మించనున్న ఏరియా 9 ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహమ్మద్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఇందులో భాగంగా దుండిగల్ సర్కిల్‌లో సుమారు మూడు కోట్ల యాభై లక్షలతో చేపట్టనున్న ఏరియా 9 ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా 9 ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. విశాలమైన తరగతి గదులు, సైన్స్ మరియు స్టీమ్ ల్యాబ్‌లు, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, గ్రంథాలయం, సురక్షితమైన తాగునీరు, ఆధునిక మరుగుదొడ్ల వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ బోర్డు సభ్యురాలు జోస్నా శివారెడ్డి, ఇమేజ్ ఆసుపత్రి చైర్మన్ సి.వి.రావు, వనజ సోంపల్లి, అనిరుద్ సోంపల్లి, బి.లోకేశ్వర్ రెడ్డి, అభినేక్ అగర్వాల్, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ శాశ్వత ఎత్తివేతకు జెఎసి వినతి

ప్రజాపక్షం/జవహర్ నగర్ ः జవహర్ నగర్‌లోని రాంకీ చెత్త డంపింగ్ యార్డును శాశ్వతంగా ఎత్తివేసి, ఆ ప్రాంత ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి, కన్వీనర్ ఉమా మహేశ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వివిఎస్ బోస్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసిన నాయకులు, యార్డు వల్ల స్థానిక ప్రజలు పడుతున్న దారుణమైన ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

30 లక్షల మందిపై ప్రభావం: గత 20 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ డంపింగ్ యార్డు వల్ల కాప్రా, యాప్రాల్, దమ్మాయిగూడ, చెర్లపల్లి, నాగారం, ఘట్‌కేసర్, కీసర తదితర ప్రాంతాల్లో ప్రత్యక్షంగా 10 లక్షల మంది, పరోక్షంగా 30 లక్షల మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని 10,000 టన్నుల చెత్తను ఇక్కడ డంప్ చేయడం వల్ల నిత్యం వెలువడే దుర్గంధం, పొగ, భూగర్భ జలాల కాలుష్యంతో శ్వాసకోశ, చర్మ వ్యాధులు, క్యాన్సర్, కిడ్నీ సమస్యలు పెరుగుతున్నాయి. దురదృష్టవశాత్తూ వారంలో ఇద్దరు ముగ్గురు అకాల మరణం చెందుతున్నారు.

శాశ్వత పరిష్కారానికై డిమాండ్: డంపింగ్ యార్డును శాస్త్రీయ పద్ధతిలో బయోమైనింగ్ ద్వారా శుభ్రపరిచి మూసివేయాలని, బాధిత ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి జేఏసీ గౌంతుకగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే: జెఎసి విజ్ఞప్తిపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి సానుకూలంగా స్పందించారు. డంపింగ్ యార్డు దుష్ప్రభావం తీవ్రంగా ఉందని, సమస్య పరిష్కారానికి తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెఎసి కోశాధికారి పి.శివబాబుతో పాటు వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాల నాయకులు గడ్డం సదానందం, ఆంజనేయులు, బిర్రు యాకస్వామి, మహ్మద్ పాషా మియా, గడిపే సునీత, తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/జవహర్ నగర్ः మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు జవహర్ నగర్ డివిజన్, చంద్రాపూర్ పరిధిలోని డివిజన్లలో అత్యంత ఘనంగా నిర్వహించారు. జవహర్ నగర్ మాజీ మేయర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ చంద్రపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వజ్రేష్ యాదవ్‌కు నాయకులు హార్దికంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, ఈ ప్రత్యేక రోజును ప్రజా సంక్షేమ దినంగా మలుస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా మున్సిపల్ మహిళా కార్మికులకు నూతన చీరలను పంపిణీ చేసి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్, శారద మనోధర్ రెడ్డి, గజ్వల్ శంకర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, శాగంటి వెంకటేష్, వివిధ డివిజన్ల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘటకేసర్‌లోः మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోచారం డివిజన్ అధ్యక్షుడు కరె రాజేష్, కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరుకున్నారు.

శామీర్‌పేటలోः బోడుప్పల్‌లోని దేవి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్ జన్మదిన వేడుకలకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి హాజరై తోటకూర వజ్రేష్‌యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్, అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కమతం శిరీషా కృష్ణారెడ్డి, తూంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్‌లు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లి డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ప్రజావాణికి 49 ఫిర్యాదులు స్వీకరణ

కలెక్టర్ దీపక్‌తివారి

ప్రజాపక్షం /వికారాబాద్ ः జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ప్రజావాణిలో 49దరఖాస్తులు స్వీకరించామని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యల వివరాలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, జిల్లా అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

21నుంచి ఆర్థిక సమ్మిళిత ప్రచారంः కేంద్రా ఆర్థిక శాఖ, ఆర్థిక సేవల విభాగం ఆదేశాలతో ఈనెల 21 నుంచి డిసెంబర్ 31వరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో, ఆర్థిక సమ్మిళిత సంతృప్తి ప్రచారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ దీపక్‌తివారీ తెలిపారు. ప్రధానమంత్రి జనధన్ యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతిబీమ యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాల కవరేజీని పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్, సామాజిక భద్రత సేవలు అందేలా చూస్తామని తెలిపారు. లీడ్ బ్యాంకింగ్ సామాజిక భద్రతా సేవలు అందేలా చూస్తామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ఆర్మీ జవాన్ ఆత్మహత్య

ప్రజాపక్షం/తాండూరుः దేశానికి సేవలు అందించాల్సిన ఓ ఆర్మీ జవాన్ ఆత్మహత్య చేసుకున్న ఘటన యాలాల మండలంలో చోటు చేసుకుంది. పండగ పూట ఉల్లాసంగా గడపాల్సిన ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. దసరా పండగ కోసం సెలవులపై స్వగ్రామానికి వచ్చిన ఆర్మీజవాన్ బోయిని మల్లేశం ఉన్నట్లుండి ఆత్మహత్య చేసుకోవడంతో యాలాల మండల పరిధి లక్ష్మినారాయణపూర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. సెలవులకు ఇంటికి వచ్చిన ఆర్మీ జవాన్ మల్లేశం సోమవారం రోజంతా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపినట్లు తెలిపారు. రాత్రికి బెడ్‌రూమ్‌లో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. కుటుంబానికి అండగా ఉంటాడని భావించిన జవాన్ అకాల మరణంతో కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగారు.

హక్కుల సాధన కోసం బిసిలందరూ పోరాటానికి సన్నద్ధం కావాలి

బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ దశరథ్ పిలుపు

ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి : బిసిలందరూ తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాటానికి సన్నద్ధం కావాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ దశరథ్ పిలుపిచ్చారు. మల్కాజిగిరి నియోజకవర్గం వినాయక్‌నగర్ డివిజన్‌లోని సిపిఐ కార్యాలయంలో సోమవారం మండల కార్యదర్శి కాసర్ల నాగరాజు అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల ఐక్యతే బిసిల భవిష్యత్ పునాదిగా మారుతుందని, దీన్ని బలమైన ఆయుధంగా మార్చుకొని పాలకులకు బిసిల గొంతుక ఒక్కటిగా వినిపించేలా ముందుకు కదలాలన్నారు. 1931లో బ్రిటిష్ పాలకుల హయాంలో జనాభా లెక్కలతో పాటు బిసి కులాల లెక్కలు తీసారే తప్ప నాటి నుండి నేటి వరకు బిసిలు ఏ మేరకు ఉన్నారన్న లెక్కలు తీయక పోవటం అత్యంత శోచనీయమన్నారు. పదేళ్లకోసారి బిసి కులాల జనాభా లెక్కల మేరకు అన్ని రంగాల్లో సమాన వాటా బిసిలకు ఇవ్వాల్సి వస్తుందన్న పాలకుల దురుద్దేశమే దీనికి కారణమన్నారు. హిందువుల్లో 60 శాతానికి పైగా ఉన్న బిసిలను కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న మోదీ ప్రభుత్వం బిసిలను ఏ మాత్రం లెక్క చేయక పోవటం హిందువులకు ద్రోహం చేసినట్లేనన్నారు. సిపిఐ మండల కార్యదర్శి కాసర్ల నాగరాజు మాట్లాడుతూ బిసిలందరిని కులాల వారీగా లెక్కలు తీసి ఒక్కో కులానికి ఒక్కో యానిక్ నంబర్ ఇవ్వాలని, లేనిపక్షంలో బిసిలందరూ ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమించని పరిస్థితులు ఎదురవుతాయన్నారు. సకల జనుల ప్రయోజనాల కోసం సిపిఐ ముందుండి పోరాడుతుందన్నారు. కొంగ ప్రభాకర్, కె.అశోక్, జెఎన్ యూసూఫ్, వెంకటరమణ, కె.పవన్, బి.కళమ్మ, ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో బిసి హక్కుల సాధన సమితి మల్కాజిగిరి కన్వీనర్‌గా పి.సత్యనారాయణను ఎన్నుకొన్నారు.

ఆడ పిల్లల పరిరక్షణ, హక్కులపై అవగాహన

గోడ పత్రిక ఆవిష్కరణలో గాయని మధుప్రియ

ప్రజాపక్షం/చర్లపల్లిః ఆడ పిల్లల పరిరక్షణ, విద్య, సమాన హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జన విజ్ఞాన వేదిక(జెవివి) మేడ్చల్ జిల్లా కమిటీ రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. నాగారం బతుకమ్మ సంబరాల్లో ప్రముఖ గాయని మధుప్రియ, చర్లపల్లి ఇసీనగర్, ఏఎస్ రావు నగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, కోశాధికారి జెన్నీ, జెవివి కాప్రా, కీసర సభ్యులు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



కొండాపూర్ ఆనందనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయంలో మహర్నవమి సందర్భంగా, 'విప్రైమ్ సర్వీసెస్' ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు. అమ్మవారి దేవాలయ నిర్మాణం దాదాపు పూర్తికావచ్చిందని, శ్రీచక్ర స్థాపన వంటి కొన్ని గర్భగుడి అంతర్గత కార్యక్రమాలు జరగాల్సి ఉందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

చెట్టును ఢీకొన్న బైక్... ఇద్దరు కార్మికులు దుర్మరణం

ప్రజాపక్షం/శామీర్‌పేట ः ఓ కంపెనీలో పనిచేస్తున్న ఇద్దరు యువ కార్మికులు అర్ధరాత్రి బైక్‌పై వెళ్తు ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొని దుర్మరణం చెందారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం ఆదివారం అర్ధరాత్రి అలియాబాద్ సమీపంలోని బ్రిందా కన్వెన్షన్ హాల్ సమీపంలో జరిగింది. బాధితుల, పోలీసుల కథనం ప్రకారం ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన కాస్మోస్ మార్కి (22), సుమిత్ కుళ్లు (23) అనే ఇద్దరు యువకులు కొన్నేళ్లుగా అలియాబాద్ మున్సిపాలిటి పరిధిలోని డైనమిక్ కంపెనీ లో కార్మికులుగా పనిచేస్తున్నారు. కాగా ఈ నెల 18 న ఆదివారం రాత్రి వీరు యథావిధిగా సెకండ్ షిఫ్ట్‌లో పనిచేసి, ఆ రోజు రాత్రి ఆ కంపెనీలో నిర్వహించిన దసరా ఉత్సవాల దావత్‌లో పాల్గొని జల్సా చేశారు. అనంతరం అదే రాత్రి ఆ ఇద్దరు కాస్మోస్, సుమీత్‌లు (టిజి 08 బిఎ 0904) నెంబర్ గల బైక్‌పై డైనమిక్ కంపెని నుంచి బయల్దేరి అలియాబాద్ చౌరస్తా నుంచి ఆర్‌అండ్‌బి రోడ్డులో అలియాబాద్ గ్రామం వైపునకు అతి వేగంగా వస్తున్నారు. రాత్రి దాదాపు 11.30 నిమిషాల సమయంలో అలియాబాద్ సమీపంలోని ఆర్‌అండ్‌బి రోడ్డులోని బ్రిందా కన్వెన్షన్ సమీపంలోకి రాగానే బైక్ ప్రమాదవశాత్తు ఆ రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు బలంగా ఢీకొట్టింది. ఇద్దరూ అక్కడిక్కడే దుర్మరణం చెందారు. వారి బైక్ ప్రమాదంలో రెండు ముక్కలైంది. ఈ సంఘటన స్థలానికి జీనోమ్‌వ్యాలీ ఇన్స్పెక్టర్ గురువయ్య వెంటనే వెళ్లి ఆ రోడ్డు ప్రమాద ఘటనపై పూర్వాపరాలను పరిశీలించి విచారణ జరిపారు. కార్మికుల మృత దేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టంకి తరలించారు.

పోలీసు అమరవీరులకు జోహార్లు !
సమాజ సంక్షేమం కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం
విధి నిర్వహణలో ప్రాణాలకు పణంగా పెట్టి
అమరులైన పోలీస్ అమరవీరులకు జో హార్లు...
మేడిపల్లి పోలీస్ స్టేషన్ & సిబ్బంది మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్
AAI BHAVANI JEWELLERS
916 BIS Halmark Gold, Silver Ornaments, Pearls
Cell: 9052670102
RAJURAM CHOUDHARY
Proprietor
Jetta malaiah Complex, Sai Ram Colony, Uppal Depot, Hyd - 92

Linga PEARLS
మన పోలీసు సిబ్బందికి గర్వంగా మద్దతు తెలుపుతున్నాం!
అక్టోబర్ 21
పోలీస్ కమెమోరేషన్ డే
శుభాకాంక్షలు
జై హింద్!
మార్కెట్ పోలీస్ స్టేషన్, సికింద్రాబాద్
7-1-622, మార్కెట్ స్టేట్, సికింద్రాబాద్ – 500 003
(0): 040-27703443, 27705155, 66312566
జి.రామకృష్ణ, సిఐ
పోలీసు కుటుంబాలకు మా హృదయపూర్వక ధన్యవాదాలు
లింగా పెర్ల్స్

ప్రజాపక్షం
ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ
మరియు
దసరా, దీపావళి శుభాకాంక్షలు
EDUVEDAM
తాండూరి గోపి
అసిస్టెంట్ టెరిటరి సేల్స్ మేనేజర్
వరంగల్ జిల్లా
సెల్: 9948865304


ప్రజాపక్షం
ప్రజాపక్షం దినపత్రికకు
8వ వార్షికోత్సవ మరియు
దసరా, దీపావళి శుభాకాంక్షలు
గ్రామ ప్రజలకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
పాత్రికేయులకు, దసరా,
దీపావళి శుభాకాంక్షలు
గంగిళ్ళ వెంకట్ రెడ్డి
బిజేపీ యువ నాయకులు
65వ డివిజన్, ఎల్లాపూర్ గ్రామం
హసన్‌పర్తి మం॥, హనుమకొండ జిల్లా

ప్రజాపక్షం
దినపత్రికకు 8వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
Aduri Infra Pvt. Ltd.
A strong foundation for tomorrow
అమ్మలాంటి నమ్మకం, నాన్న లాంటి భరోసా....
OPEN PLOTS & VILLAS PLOTS AVAILABLE
IN PRIME LOCATION
SHADNAGAR (BANGALORE HIGHWAY)
YADAGIRIGUTTA (WARANGAL HIGHWAY)
SADASHIVAPET (MUMBAI HIGHWAY)
RAMOJI FILM CITY (VIJAYAWADA HIGHWAY)
BANK LOANS AVAILABLE
EMI AVAILABLE
SITE VISITS & BOOKINGS OPEN
ADURI GROUP
KANTLAMGOUD
85019 54740
CLEAR TITLE & LEGAL
GATED COMMUNITY
WIDE ROADS & PARKS
SECURE INVESTMENT
HIGH APPRECIATION POTENTIAL

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి లక్ష్యం ప్రజల కోసం
దినపత్రికకు 8వ వార్షికోత్సవ మరియు దసరా శుభాకాంక్షలు
NAVATHA E/M SCHOOL
పత్తిపాక నాగరాజు
కరస్పాండెంట్ నవత విద్యాలయం, చందుర్తి
NAVATHA E/M SCHOOL
CHANDURTHI, RAJANNA SIRCILLA DIST

ప్రజాపక్షం
ప్రజాపక్షం దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సిద్దిపేట రూరల్ మండల ప్రజలకు
కాంగ్రెస్ పార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, అధికారులకు
బతుకమ్మ దసరా
శుభాకాంక్షలు
కేదారి సదాశివరెడ్డి
మాజీసర్పంచ్, గ్రా॥ బుస్సాపూర్
మం॥ సిద్దిపేట రూరల్, జి॥ సిద్దిపేట

ప్రజాపక్షం దినపత్రికకు 8వ వార్షికోత్సవ మరియు దసరా శుభాకాంక్షలు
Our SSC Results for the Academic Year 2025-26
CELESTIAL
HIGH SCHOOL E/M
Nursery to X Class
Ashoknagar, SIRCILLA, Dist: Rajanna Sircilla, Cell: 9963575173, 8309599700
STUDENT ACHIEVEMENT FILE

పోలీసు అమరవీరులకు జోహార్లు
ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, సంఘ విద్రోహ శక్తులను తద ముట్టించడంలో ప్రాణాలు భణంగా పెట్టి విధి నిర్వహణలో అనువులు బాసిన పోలీస్ అమరవీరులకు మా త్రద్ధాంజలి
ఉప్పల్ పోలీస్ స్టేషన్
మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్

దసరా శుభాకాంక్షలు &
ఆరోగ్య బీమా సందేశం
విజయ దశమి శుభాకాంక్షలు!
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక
ఈ దసరా పండుగ.
అలాగే, మీ కుటుంబానికి ఏ ఆపద రాకుండా
అడ్డుపడే రక్షణ కవచం హెల్త్ ఇమ్యూరెన్స్.
ఆనందంగా జీవించడం మీ హక్కు...
ఎలాంటి ఆరోగ్య సమస్యలైనా ఆర్థికంగా
ఇబ్బంది పడకుండా
కాపాడుకోవడం మా బాధ్యత!
ఆరోగ్యానికి, భవిష్యత్తుకు భరోసా
కావాలంటే
నేడే సరైన నిర్ణయం తీసుకోండి.
ఎలాంటి సందేహాలకైనా, సూచనలకైనా సంప్రదించగలరు:
మండ వేణు
స్పెషలిస్ట్ ఇన్ క్లైమ్ హ్యాండ్లింగ్
హెల్త్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లానర్
ఫోన్: 9642147143

పోలీస్ అమరవీరులకు
అశ్రు నివాళి
దేశం కోసం, ప్రజల కోసం
తమ ప్రాణాలను త్యాగం చేసిన
సాహసవంతులైన పోలీసు అమరవీరులకు
మన హృదయపూర్వకంగా
అశ్రు నివాళి.
దేశ సేవలో అమరులైన వీరులకు వందనం
నారాయణగూడ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్
అధికారులు & సిబ్బంది

ప్రజాపక్షం దినపత్రికకు 8వ వార్షికోత్సవ మరియు దసరా శుభాకాంక్షలు
కోల సైదులు
చల్లని తల్లి శ్రీ ముత్యాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు,
రాష్ట్ర కార్యనిర్వాహక కార్యాదర్శి తెలంగాణ ముదిరాజ్ మహాసభ,
మిర్యాలగూడ, నల్లగొండ.

ప్రజాపక్షం దినపత్రికకు 8వ వార్షికోత్సవ మరియు దసరా శుభాకాంక్షలు
పాఠకులకు,
పాత్రికేయులకు,
యాజమాన్యానికి,
సిబ్బందికి
"ప్రజాపక్షం"
దినపత్రికకు
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
పోగుల సైదులు గౌడ్
మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
బి.సి. విభాగం,
అడ్‌హక్ కమిటీ సభ్యులు
నల్లగొండ జిల్లా పార్లమెంట్.

స్నేహ కుమార్ వెల్డింగ్ వర్క్
WELDING WORKS
Grill Works
Gate Works
Shed Works
Fabrication Works
MS & SS Works
All Type Welding Works
శ్రీ బాలాజీ షట్టర్ మోల్డింగ్
మరియు తయారుచేసి
ఫిటింగ్ చేయబడును
వాహిని వాటర్ ప్లాంట్
RO WATER
RO Drinking Water
Safe & Healthy Water
Home & Office Supply
నెక్కొండ రోడ్, నర్సంపేట
9848243039

ప్రజాపక్షం
ప్రజాపక్షం దినపత్రిక
8వ వార్షికోత్సవం
మరియు
విజయదశమి
శుభాకాంక్షలు
రాజారాం
పి.ఆర్.టి.యు. లోకేశ్వరం మండల అధ్యక్షులు
ప్రభాకర్ (టీచర్)
పి.ఆర్.టి.యు. లోకేశ్వరం మండల ప్రధాన కార్యదర్శి
లోకేశ్వరం మండల ఉపాధ్యాయులకు,
ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
ప్రజాపక్షం దినపత్రిక పాఠకులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

విజయదశమి
శుభాకాంక్షలు
లిటిల్ ఫ్లవర్
హై స్కూల్
కరస్పాండెంట్
గట్టి కొప్పుల విజేందర్
వి. రేకంపల్లి, మం. దుగ్గొండి, జిల్లా వరంగల్

బతుకుచిత్రం ఆవిష్కరణ

ప్రజాపక్షం/అమీర్‌పేట్ : బతుకు చిత్రానికి అద్దం పట్టే బతుకమ్మను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తొమ్మిదిరోజుల పాటు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకు చిత్రాన్ని ఆవిష్కరించారు. ఈ మేరకు ఆదివారం రాత్రి నెక్లెస్ రోడ్‌లోని కర్బలా మైదానంలో జరిగిన వేడుకల్లో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాస్ డ్యాన్స్‌తో అదరగొట్టారు. వేడుకల్లో మాజీ కార్పొరేటర్లు అత్తిలి మల్లికార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, టి.మహేశ్వరి, బిఆర్ఎస్ నేతలు అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, ఆకుల హరికృష్ణ, వెంకటేషన్ రాజు, నాయకులు తలసాని స్కయిలాబ్ యాదవ్, గందే నాగులు, కిషోర్, శ్రీహరి, కోటేశ్వర్ గౌడ్, భువనగిరి కిరణ్ గౌడ్, రాంమోహన్ యాదవ్, ధరం చౌదరి, శ్రీకాంత్, టీనా గౌడ్, ఆరిఫ్, కొత్తూరు వెంకట్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయదశమి వేడుక

ప్రజాపక్షం/తార్నాక : ప్రపంచ మానవాళికి సనాతన ధర్మం శిరోధార్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. విజయదశమి పురస్కరించుకుని ఉప్పల్ నగర్, ఉప్పల్ భాగ్ ఆధ్వర్యంలో సూర్యానగర్ కమ్యూనిటీ హాల్లో ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్‌నగర్, సూర్యానగర్, విజయపురి కాలనీ, లక్ష్మారెడ్డి బస్తీవాసులు, ముఖ్యఅతిథిగా విచ్చేసిన జర్నలిస్ట్ కోడికంటి శ్రీనివాస్, డాక్టర్ కుమారస్వామి గుళ్లపల్లి ప్రసంగించారు. దేశం కోసం, ధర్మం కోసం యువత పనిచేయాలని పిలుపునిచ్చారు.దేశాన్ని ప్రపంచ పటంలో అగ్ర స్థానంలో నిలిపేందుకు యువత తమవంతు సహకారం అందించాలన్నారు.

ముగిసిన బతుకమ్మ వేడుకలు

ప్రజాపక్షం/వెంగళరావునగర్ : తొమ్మిది రోజుల పాటు జరిగిన బతుకమ్మ వేడుకలు అర్ధరాత్రి తరువాత ముగిశాయి. ఈ మేరకు వెంగళరావునగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, కాలనీ యూత్ ఆధ్వర్యంలో ఓల్డ్ వాటర్ ట్యాంక్ హనుమాన్ గ్రౌండ్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కాలనీకి చెందిన మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలు, ఆటలతో సందడి చేశారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు చిలకల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి డి. ధనంజయరెడ్డి, సునీత, అజయ్, శివకుమార్, రాజశేఖర్, పిహెచ్ఎన్ ప్రసాద్, భాస్కర్, పూదోట శౌరిరాజు, శ్రీనివాస్, అర్జున్, తిరుమలేష్, ముత్తయ్య, సోమా తదితరులు పాల్గొన్నారు. కాలనీ యూత్ సభ్యులు వినయ్‌కుమార్, శరత్, సతీష్, చంటి, గౌస్, రవికిరణ్, కార్తీక్, రఘు, హేమంత్, స్వరూప్ తదితరులు ఏర్పాట్లలో పాలుపంచుకున్నారు.

ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/సికింద్రాబాద్ : ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం చేపట్టేందుకు రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా 9 ముందుకు వచ్చింది. ఏడు వేల మంది నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఆధునిక విద్యా మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డీ పోచంపల్లిలో నిర్మించనున్న భవన పనులను ఎంఎయుడి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద పిల్లలకు ప్రమాణాలతో కూడిన విద్యను చేరువ చేయడంతో పాటు వారికి విస్తృత అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ చేపట్టిన రౌండ్ టేండ్ ఇండియా ఏరియా 9 ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా 9 చైర్మన్ అనిరుధ్ సోంపల్లి, ఇమేజ్ హాస్పిటల్స్, సివిఆర్ న్యూస్ చైర్మన్ సివి.రావు, ప్రెస్టీల్స్ ఫ్యాబ్రికేషన్స్ డైరెక్టర్ వనజ సోంపల్లి పాల్గొన

ప్రజాపక్షం
Telugu National Daily
హైదరాబాద్
మంగళవారం
20-10-2026
www.prajapaksham.in

హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'సంబరాల ఏటి గట్టు' (ఎస్వీజీ) షూటింగ్ విజయవంతంగా పూర్తయింది. దర్శకుడు రోహిత్ కెపి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్న క్రమంలో కీలక మైలురాయిని చేరుకుంది.

'సంబరాల ఏటి గట్టు' షూటింగ్ పూర్తి

హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'సంబరాల ఏటి గట్టు' (ఎస్వీజీ) షూటింగ్ విజయవంతంగా పూర్తయింది. దర్శకుడు రోహిత్ కెపి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్న క్రమంలో కీలక మైలురాయిని చేరుకుంది. బ్లాక్‌బస్టర్ 'హనుమాన్' చిత్రాన్ని నిర్మించిన ప్రైమ్షో ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. 160 రోజులకు పైగా చిత్రీకరణ జరిపారు. 10కి పైగా భారీ షూటింగ్ షెడ్యూల్స్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న అంబిషన్, టీమ్ కమిట్మెంట్‌ను ఈ ఇంటెన్స్ షూటింగ్ తెలియజేస్తోంది. సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో నే బిగ్గెస్ట్ మూవీగా రూపొందుతున్న 'ఎస్వీజీ' ఆయన కెరీర్‌లో ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలవనుంది. ఈ చిత్రంలో బాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ నటుడు కీలక పాత్రలో నటిస్తుండగా, కన్నడ నటుడు ధనంజయ ఓ కీలక పాత్రను పోషిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మి, జగపతిబాబు, నరేష్ వి. కృష్ణ, సాయి కుమార్, శ్రీకాంత్ మేక, అనన్య నాగళ్ల తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వెట్రివేల్ పలనిసామి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూరుస్తున్నారు. నవీన్ విజయ్ కృష్ణ ఎడిటింగ్, గాంధీ నడికుడికర్ ప్రొడక్షన్ డిజైన్ను పర్యవేక్షిస్తున్నారు. 2027 జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు.

'రౌడీ అల్లుడు' 35 ఏళ్ళు

మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో 'రౌడీ అల్లుడు' చిత్రానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. తెలుగు సినిమా చరిత్రలోనే చిర స్మరణీయమైన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో ఒకటైన ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ నిర్మించిన సంగతి తెలిసిందే. 'రౌడీ అల్లుడు' 35 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గీతా ఆర్ట్స్ సంస్థలో ప్రత్యేకంగా వేడుకలను నిర్వహించారు. 1991లో విడుదలైన 'రౌడీ అల్లుడు' చిరంజీవి కామెడీ టైమింగ్, స్టైల్, స్వాగ్, డ్యాన్స్‌లోకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. ఆయన ద్విపాత్రాభినయం, చిత్రంలోని ఆసక్తికరమైన కథనం, గుర్తుండిపోయే సంగీతం కలసి 'రౌడీ అల్లుడు' ప్రేక్షకుల అభిమాన చిత్రంగా నిలిచిపోయింది.కె. రాఘవేంద్ర రావు దర్శకత్వంలో సత్యానంద్ రచనతో రూపొందిన ఈ చిత్రం తెలుగు సినిమా చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంది. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ నిర్మించిన ఈ చిత్రంలో శోభన, దివ్య భారతి నటించగా.. బప్పి లహిరి సంగీతం అందించారు. 'రౌడీ అల్లుడు' 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ మైలురాయి భారతీయ సినిమాకు ఆ నిర్మాణ సంస్థ అందిస్తున్న నిరంతర సేవకు, మరపురాని సినీ అనుభవాలను అందించడంలో దానికున్న వారసత్వానికి నిదర్శనంగా నిలుస్తుందని గీత ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ గుర్తు చేశారు. మూడున్నర దశాబ్దాలు గడిచినా 'రౌడీ అల్లుడు' మెగాస్టార్ చిరంజీవికి ఉన్న అప్రతిహతమైన ఆదరణకు, తెలుగు సినిమా కాలాతీత మాయాజాలానికి నిదర్శనంగా నిలుస్తూనే ఉందని అరవింద్ పేర్కొన్నారు.

'డ్యూడేట్'లో లాయర్‌గా సునీల్

లోమేష్ పుడిపెద్ది హీరోగా, జయశ్రీ హీరోయిన్‌గా, ప్రణీత పట్నాయక్, విజ్ఞానిలు ముఖ్యపాత్రల్లో రూపొందుతున్న చిత్రం 'డ్యూ డేట్' వరిష్ స్టూడియోస్ పతాకంపై పవన్ తరిగోపుల, ఏలూరు శ్రీను నిర్మాతలుగా ఆనంద్.కె. దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఇటీవల ఘనంగా పూజా కార్యక్రమాలు జరుపుకున్న సంగతి తెలిసిందే. కాగా ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో ఏకధాటిగా జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో పలు కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. కాగా ఇటీవల కమెడియన్ కృష్ణభగవాన్ 'డ్యూ డేట్' షూటింగ్‌లో జాయిన్ అయిన సంగతి తెలిసిందే. చాలా కాలం విరామం తరువాత కృష్ణ భగవాన్ ఈ చిత్రంలో ఓ మంచి పాత్రను పోషిస్తున్నాడు. ఆయన పాత్ర ప్రేక్షకులకు మంచి వినోదాన్ని పంచుతుంది. కాగా తాజాగా ఈ సినిమా షూటింగ్‌లో నటుడు సునీల్ జాయిన్ అయ్యాడు. ఈ చిత్రంలో సునీల్ ఓ లాయర్ పాత్రలో నటిస్తున్నాడు. ఆయన కెరీర్‌లో ఇదొక డిఫరెండ్ పాత్రగా ఎప్పటికీ నిలిచిపోతుంది.. ఆయన పాత్ర సినిమా పెద్ద ఎస్సెట్‌గా ఉంటుంది. ప్రజెంట్ బర్నింగ్ ఇష్యూ ఆధారంగా అల్లుకున్న ఈ కమర్షియల్ కోర్ట్ రూమ్ డ్రామా ఆద్యంతం ఎంతో ఆసక్తికరంగా ఉత్కంఠభరితంగా ఉంటుంది. ప్రతి మనిషి, ప్రతి నెలా గుర్తుపెట్టుకునే డ్యూ డేట్ చుట్టు పూర్తి వాణిజ్య అంశాలతో అల్లుకున్న కథ ఇది. టైటిల్ దగ్గర నుంచి సినిమాలోని ప్రతి అంశం ప్రేక్షకులకు కొత్తదనంతో పాటు పూర్తి సంతృప్తిని కలిగించే కథ, కథనాలు ఈ చిత్రంలో ఉంటాయి. ఈ సినిమా ప్రేక్షకులకు ఎంటర్‌టైన్‌మెంట్‌ను పాటు అందర్ని ఆలోచింపజేస్తుంది. హృదయాలకు హత్తుకుంటుంది' అన్నారు. లోమేష్ పుడిపెద్ది, జయశ్రీ, ప్రణీత పట్నాయక్, సునీల్ కృష్ణ భగవాన్,అక్షర గౌడ నటిస్తున్న ఈ చిత్రానికి ఆర్ట్: జవ్వాడి నాయుడు, మాటలు: హరీష్ మీనన్, ఎడిటర్: సత్య గిడుటూరి, డిఒపి: చెంచు జింక, నిర్మాతలు పవన్ తరిగోపుల, ఏలూరు శ్రీను, దర్శకత్వం: ఆనంద్.కె.

గ్లోబల్ కంటెంట్‌గా 'కట్ట'

ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో విశ్వక్సేన్

విశ్వక్సేన్ 'కట్ట' చిత్రంతో డార్క్ వరల్డ్ లోకి అడుగు పెడుతున్నారు. హీరోగా నటించడంతో పాటు ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే అందించి, దర్శకత్వ బాధ్యతలు కూడా చేపట్టారు. తారక్ సినిమాస్ బ్యానర్‌పై సందీప్ కాకరాల నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని, వాస్తవ జీవితంలో చోటుచేసుకున్న భయానక ఘటనల స్ఫూర్తితో రూపొందించిన భారతదేశపు తొలి స్లాషర్ థ్రిల్లర్. సినిమా థియేట్రికల్ రిలీజ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. గోవాలోని ఒక నిర్మానుష్య ఐలాండ్ ఎస్టేట్‌లో 300 మందికి పైగా చిక్కుకుపోవడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఆ ప్రాంగణం చుట్టూ ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ ఉండటంతో పాటు, ఎంట్రీ గేట్ వద్ద ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలను అమర్చడంతో అక్కడి నుంచి తప్పించుకోవడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తుంది. ప్రాణాలతో బయటపడాలంటే ప్రాణాంతకమైన గేమ్స్‌లో పాల్గొని ప్రాణాలతో బయటపడాలి. ఈ గేమ్స్‌లో ఎవరు నిలబడతారు? ఎవరు ప్రాణాలు కోల్పోతారు? అనే ఉత్కంఠ నెలకొంటుంది. ఈ భయానక పరిస్థితుల్లో చిక్కుకున్న వారిలో డీఎస్పీ సంకల్ప్ నాయక్ కూడా ఒకరు. పరిస్థితులు మరింత ప్రమాదకరంగా మారుతున్న కొద్దీ ఆయన తనదైన రీతిలో ఈ సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది.గాయత్రి భరద్వాజ్, తారక్ పొన్నప్ప, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్ పోషించిన కీలక పాత్రలను కూడా ట్రైలర్‌లో పరిచయం చేశారు. ఈ పాత్రలన్నీ కలిసి ఉత్కంఠభరితమైన కథను ముందుకు నడిపిస్తున్నాయి. అక్టోబర్ 30న తప్పకుండా ఈ సినిమాని మీరందరూ థియేటర్లలో చూడాలని కోరుకుంటున్నాను అని హీరో విశ్వక్ సేన్ అన్నారు.

'ఓ యెల్లమ్మ' పాట రిలీజ్

హీరో తిరువీర్, యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ ఫరియా అబ్దుల్లా నటిస్తున్న తాజా చిత్రం భగవంతుడు. ఈ సినిమాలో కన్నడ నటుడు రిషి కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రవి పనస ఫిలిం కార్పొరేషన్ (పనస మీడియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 1గా నిర్మాత రవి కుమార్ పనస నిర్మిస్తున్నారు. విద్యా శ్రీ పనస సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాతో జి.జి. విహారి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రొమాంటిక్ పీరియడ్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న భగవంతుడు సినిమా త్వరలోనే ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. భగవంతుడు సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'ఓ యెల్లమ్మ' పాటను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పాటను ఎస్. కృష్ణ ప్రసాద్ డివైన్ ట్యూన్‌తో కంపోజ్ చేయగా అద్దల జంగిరెడ్డి పాడారు. ఈ పాటకు మూవీ డైరెక్టర్ జి.జి.విహారి లిరిక్స్ రాయడం విశేషం. 'ఓ యెల్లమ్మ' పాట ఎలా ఉందో చూస్తే 'యెల్లమ్మ అంటే ఎవరనుకున్నరు? సూర్య వంశ రాజులింట రేణుకమ్మ పుట్టెరా, దుర్గమ్మే వరమిచ్చిన ఆదిశక్తి అంశరా, అగ్గిలోంచి పుట్టినట్టి అయోనిజ తల్లిరా, జమదగ్నే మనువాడిన అమ్మరా, తల్లి సేయి తాకి ఇసుక కడవయ్యి నిలునురా, నాగుపాము తలనెక్కి తల పాగా సుట్టురా, నదులన్నీ ఒదిగొచ్చి కడవ నిండిపోవురా, వనవాసం కోసమని రాణీ వాసం వదిలేసిన ధర్మపత్ని రేణుకమ్మరా...' అంటూ మనసునిండా భక్తిభావం నింపేలా పాట సాగుతుంది .తిరువీర్, ఫరియా అబ్దుల్లా, రిషి, వినయ్ వర్మ, రవీందర్ విజయ్, షెల్లీ కిషోర్, కాలకేయ ప్రభాకర్, బలగం సంజయ్, హర్షిణి, రవీందర్ రెడ్డి, మైమ్ మధు, నటిస్తున్నారు.

ప్రేమికుల కథ 'హైకూ'

ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యాన్స రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాధ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ ఈ సినిమా నా హార్ట్‌కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్‌లో ఉన్నా, రిలేషన్ షిప్‌లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. 23న థియేటర్‌లో ఎంజాయ్ చేయండి అన్నారు.ముందే ఓటీటీకి అమ్మేసి అప్పుడు ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ చేయడం నిజంగా గ్రేట్. ఈ హైకూ తీశారంటే వాళ్ళని ఈ స్క్రిప్ట్ ఎంత మెప్పించిందో అర్థం చేసుకోవచ్చు. ఇది ఒక సిన్సియర్ లవ్ స్టోరీ. ఈ సినిమాలో కాలేజ్ లైఫ్ లోని బ్యూటిఫుల్ థింగ్స్ చూపించారు. మనల్ని మళ్ళీ కాలేజీ రోజుల్లోకి తీసుకెళ్లే సినిమా ఇది. స్పెషల్‌గా ఈ సినిమాను శ్రీదేవి కోసం చూడాలి. ఏగన్ వెల్ కమ్‌టు తెలుగు ఇండస్ట్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామ్ జగదీశ్, హీరోఏగన్ పాల్గొన్నారు.

భారత్ తరపున 77 ఏళ్ల తర్వాత క్వాడ్రపుల్ సెంచరీ..

భారత దేశవాళీ క్రికెటర్, మిజోరం బ్యాటర్ చిన్మయ్ సుతార్ చరిత్ర సృష్టించాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీలో 77 ఏళ్ల తర్వాత క్వాడ్రపుల్ సెంచరీ(400 పరుగులు) నమోదు చేశాడు. రంజీ ట్రోఫీ 2026–27 సీజన్‌లో భాగంగా సోమవారం నాగాలాండ్‌తో జరుగుతున్న ప్లేట్ గ్రూప్ మ్యాచ్‌లో చిన్మయ్ సుతార్ ఈ ఫీట్ సాధించాడు. తద్వారా రంజీ క్రికెట్ చరిత్రలోనే క్వాడ్రపుల్ సెంచరీ బాదిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. సోవిమాలోని నాగాలాండ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో చిన్మయ్ సుతార్ 46 ఫోర్లు, 7 సిక్సర్లతో బౌలర్లను ఊచకోత కోసాడు. తన కెరీర్‌లో రెండో ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లోనే ఈ ఆల్‌టైమ్ రికార్డ్‌ను అందుకున్నాడు. మొత్తం 517 బంతుల్లో 400 పరుగులతో అజేయంగా నిలిచాడు.

రంజీ క్రికెట్ చరిత్రలోనే..

ఈ అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో రంజీ ట్రోఫీ చరిత్రలోనే రెండో అత్యధిక స్కోర్ నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో పృథ్వీ షా పేరిట ఉన్న రికార్డ్‌ను అధిగమించాడు. గతంలో పృథ్వీ షా 379 పరుగులు చేశాడు. ఈ జాబితాలో మహారాష్ట్ర మాజీ బ్యాటర్ నింబాల్కర్ 443 నాటౌట్ పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. 1948–48 సీజన్‌లో అతను ఈ ఫీట్ సాధించాడు. సుతార్ క్వాడ్రాపుల్ సెంచరీతో మిజోరం తమ తొలి ఇన్నింగ్స్ 581/9 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఈ మ్యాచ్‌లో ఓ దశలో మిజోరం 391 పరుగులకే 9 వికెట్లు కోల్పోయి ఆలౌట్ దిశగా సాగింది. కానీ చివరి బ్యాటర్ బ్యాటర్‌తో కలిసి చిన్మయ్ సుతార్ పోరాడాడు. ఆఖరి వికెట్‌కు అజేయంగా 190 పరుగులు జోడించారు.

దిగ్గజాల సరసన..

ఈ ఇన్నింగ్స్‌తో బ్రియన్ లారా (501 నాటౌట్), హనీఫ్ మహ్మద్ (499) డాన్ బ్రాడ్‌మన్ (452) వంటి క్రికెట్ దిగ్గజాల సరసన చిన్మయ్ సుతార్ నిలిచాడు. ఓవరాల్‌గా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 400కు పైగా పరుగులు చేసిన పదో బ్యాటర్‌గా అతను నిలిచాడు.

ఎవరీ చిన్మయ్ సుతార్..

ముంబైకి చెందిన చిన్మయ్ సుతార్.. గతంలో ఆ జట్టు తరపున విజయ్ హజారే ట్రోఫీ ఆడాడు. అక్కడ పోటీ ఎక్కువగా ఉండటంతో ఈ సీజన్‌కు ముందే ముంబై క్రికెట్ అసోసియేషన్ నుంచి ఎన్ఓసీ తీసుకొని మిజోరంకు మారాడు. ఈ సీజన్ తొలి మ్యాచ్‌లోనే 35, 99 (రనౌట్) చిన్మయ్ సుతార్ ఆకట్టుకున్నాడు. చిన్మయ్ సుతార్ తండ్రి రాజేష్ జనార్థన్ సుతార్ కూడా క్రికెటరే. అతను ముంబై తరపున దేశవాళీ క్రికెట్ ఆడాడు. కుడిచేతి వాటం బ్యాటర్, కుడిచేతి వాటం ఆఫ్ స్పిన్నర్ అయిన రాజేష్ సుతార్.. ముంబై తరపున 7 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు.. 30 లిస్ట్ ఏ మ్యాచ్‌లు ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 33.60 సగటుతో 168 పరుగులు చేసిన అతను.. ఐదు వికెట్లు పడగొట్టాడు. లిస్ట్‌ఏ క్రికెట్‌లో రెండు సెంచరీలు, 4 హాఫ్ సెంచరీలతో సహా 753 పరుగులు, 26 వికెట్లు తీసాడు.

చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా..



భారత పురుషుల క్రికెట్ టీమ్ చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా ఎంపికయ్యాడు. అజిత్ అగార్కర్ స్థానంలో ఓజా బాధ్యతలు చేపట్టనున్నాడు. ఇప్పటికే తాత్కలిక చీఫ్ సెలెక్టర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఓజా.. ఇక నుంచి పూర్తి స్థాయిలో బాధ్యతలు స్వీకరించనున్నాడు. మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవి కాలం అక్టోబర్ 4న ముగిసిన సంగతి తెలిసిందే. తన పదవి కాలాన్ని పొడిగించుకునేందుకు ఆసక్తి చూపకపోవడంతో బిసిసిఐ దరఖాస్తులను ఆహ్వానించింది. అజిత్ అగార్కర్ నిష్క్రమణతో ఖాళీ అయిన వెస్ట్ జోన్ సెలెక్టర్ పదవికి టీమిండియా మహిళల మాజీ కోచ్ రమేశ్ పవార్తో పాటు వసీం జాఫర్ దరఖాస్తు చేసుకున్నారు. కానీ రమేశ్ పవార్నే బీసీసీఐ ఎంపిక చేసింది. రమేశ్ పవార్ భారత్ తరపున 2 టెస్ట్, 31 వన్డేలు ఆడాడు. భారత మహిళల జట్టుకు కోచ్‌గానూ పనిచేసిన అనుభవం ఉంది. వెస్ట్ జోన్ సెలెక్టర్‌గా పవార్ ఎంపికవ్వడంతో తాత్కలిక చీఫ్ సెలెక్టర్‌గా ఉన్న ప్రజ్ఞాన్ ఓజాకు మార్గం సుముగమైంది. గతేడాది సెప్టెంబర్లోనే ప్రజ్ఞాన్ ఓజా సౌత్ జోన్ నుంచి సెలెక్టర్గా నియమితులయ్యాడు. భారత్ తరపున 24టెస్ట్‌లో, 18 వన్డేలు, 6 టీ20లు ఆడాడు. ప్రజ్ఞాన్ ఓజా సారథ్యంలోని సెలెక్షన్ కమిటీనే 2027 వన్డే ప్రపంచకప్ జట్టును ఎంపిక చేయనుంది. ఇప్పటికే తాత్కలిక చీఫ్ సెలెక్టర్‌గా వెస్టిండీస్‌తో పాటు న్యూజిలాండ్ పర్యటనలకు ప్రజ్ఞాన్ ఓజా జట్లను ఎంపిక చేశాడు.

జీతం రూ.3 కోట్లు..?

బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ జీతానికి సంబంధించి అధికారిక సమాచారం లేకపోయినప్పటికీ.. అజిత్ అగార్కర్ కోటి రూపాయల వార్షిక వేతనం అందుకున్నట్లు వార్తలు వచ్చాయి.ఈ జీతాన్ని ప్రస్తుతం బిసిసిఐ మూడు రెట్లు చేసిందని ప్రచారం జరుగుతోంది. ది టెలిగ్రాఫ్ ఇండియా కథనం ప్రకారం.. బిసిసిఐ చీఫ్ సెలెక్టర్ పదవికి ఏడాదికి రూ. 3 కోట్ల జీతం ఇస్తున్నట్లు సమాచారం. ఈ జీతం గిట్టుబాటు కాదనే పార్థివ్ పటేల్ సెలెక్టర్ పదవికి దరఖాస్తు చేసుకోలేదని తెలుస్తోంది. చీఫ్ సెలెక్టర్ జీతాలకు సంబంధించి బిసిసిఐ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రజ్ఞాన్ ఓజాకు సంబంధించి జీతభత్యాల గురించి కూడా ఎక్కడా ప్రస్తావించలేదు.

పారా ఆసియా గేమ్స్ భారత్ పతకాల జోరు

తొలిరోజు మూడు స్వర్ణాలు, రెండు రజత, ఒక కాంస్యం

నిషిద్ కుమార్



రింకూ హుడా

మోనా

అవని

నగోయా : పాన్‌లోని నగోయాలో 2026 ఆసియా గేమ్స్‌లో భారత్‌కు ఘనమైన ఆరంభం దక్కింది. సోమవారం నగోయాలో జరిగిన ఐచి–నగోయా ఆసియా పారా క్రీడల్లో, భారత పారా ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. మూడు స్వర్ణాలతో సహా ఆరు పతకాలను కైవసం చేసుకున్నారు. లాంగ్ జంపర్ నిషాద్ కుమార్, జావెలిన్ త్రోయర్ రింకు, దృష్టి లోపం ఉన్న మిడిల్ డిస్టెన్స్ రన్నర్ సౌమ్య తమతమ ఈవెంట్లలో విజయం సాధించారు. మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల ప్రారంభ రోజున, భారతీయులు మూడు స్వర్ణాలు, రెండు రజతాలు, ఒక కాంస్యం గెలుచుకొని, ఎనిమిది పతకాలు (3 స్వర్ణాలు, 3 రజతాలు, 2 కాంస్యాలు) గెలుచుకున్న ఆతిథ్య జపాన్ తర్వాత రెండవ స్థానంలో నిలిచారు. పురుషుల లాంగ్ జంప్ టి47 ఈవెంట్‌లో ఆధిపత్య ప్రదర్శనతో అగ్ర స్థానంలో నిలిచి, నిషాద్ భారతదేశ అథ్లెటిక్స్ స్వర్ణాల ఖాతాను తెరిచాడు. గతంలో చైనాలో జరిగిన ఆసియా పారా క్రీడల్లో హై జంప్ టి47 ఈవెంట్‌లో స్వర్ణం గెలుచుకున్న ఈ 27 ఏళ్ల క్రీడాకారుడు, పారాఅథ్లెటిక్స్ పోటీల ప్రారంభ రోజున తన మూడవ, ఐదవ ప్రయత్నాలలో రెండింటిలోనూ 7.11 మీటర్ల దూరం దూకి స్వర్ణం గెలుచుకున్నాడు. గమనించదగ్గ విషయం ఏమిటంటే, లాంగ్ జంప్‌లో అతను పోటీపడటం ఇదే మొదటిసారి. రెండుసార్లు పారాలింపిక్ రజత పతక విజేత అయిన అతను, ప్రస్తుతం జరుగుతున్న క్రీడలలో తనకు అత్యంత ఇష్టమైన హైజంప్ టి47 ఈవెంట్‌లో కూడా పోటీపడనున్నాడు. ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఒమాద్బెక్ ఖనసోవ్, శ్రీలంకకు చెందిన మొహమ్మదు సఫ్రాన్ వరుసగా 6.99 మీటర్లు, 6.55 మీటర్ల ప్రదర్శనతో రజతం,కాంస్యం గెలుచుకున్నారు. టి47 వర్గీకరణ అనేది పై అవయవాల లోపాలు ఉన్న అథ్లెట్ల కోసం ఉద్దేశించబడింది. నిషాద్‌కు కేవలం ఆరేళ్ల వయసు ఉన్నప్పుడు, హిమాచల్ ప్రదేశ్‌లోని అంబ్‌లో ఉన్న వారి కుటుంబ వ్యవసాయ క్షేత్రంలో గడ్డి కోసే యంత్రం కింద పడి అతని కుడి చేయి తెగిపోయింది. సౌమ్య తన తొలి ఆసియా పారా క్రీడలలోనే మహిళల 1500 మీటర్ల టి12/టి13 ఈవెంట్‌లో స్వర్ణ పతకం సాధించగా, ఆమె సహచరి రాధా వెంకటేష్ అదే ఈవెంట్‌లో రజతం కైవసం చేసుకుంది. సౌమ్య 5 నిమిషాల 12.39 సెకన్ల సమయంతో స్వర్ణం గెలుచుకోగా, రాధా 5:30.90 సమయంతో రజతం సాధించి భారత్‌కు 12 స్థానాలు దక్కాయి. ఈ ఏడాది ఆరంభంలో న్యూఢిల్లీలో జరిగిన వరల్డ్ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్‌లో స్వర్ణం గెలుచుకున్న సౌమ్య తన గైడ్ కుమార్ భరత్‌తో కలిసి పరుగెత్తగా, టి12/టి13 ఈవెంట్ దృష్టి లోపం ఉన్న అథ్లెట్ల కోసం ఉద్దేశించినది కావడంతో రాధకు గోవింద్ సోలంకి మార్గదర్శకత్వం వహించారు. జపాన్‌కు చెందిన మానా ససాకి 5 నిమిషాల 12.15 సెకన్ల సమయంతో మూడవ స్థానంలో నిలిచింది, ఇది సౌమ్య, రాధ ఇద్దరి కంటే మెరుగైనది. కానీ తుది ర్యాంకులను సంయుక్త టి12/టి13 పాయింట్ల వ్యవస్థ ఆధారంగా నిర్ణయించారు, దీని ప్రకారం ససాకి సౌమ్య, రాధల వెనుక మూడవ స్థానంలో నిలిచింది. ఒకే ఈవెంట్‌లో తగినంత మంది పోటీదారులు లేకపోతే, దాదాపు ఒకే రకమైన వర్గీకరణ ప్రమాణాలు ఉన్న రెండు ఈవెంట్లను ఒకటిగా కలపవచ్చు. టి11 నుండి టి13 ఈవెంట్లు దృష్టి లోపం ఉన్న అథ్లెట్ల కోసం ఉద్దేశించబడ్డాయి. టి11 పూర్తిగా లేదా దాదాపు పూర్తిగా అంధత్వం ఉన్న అథ్లెట్ల కోసం కాగా, టి13 అతి తక్కువ తీవ్రమైన దృష్టి లోపం ఉన్నవారి కోసం. టి12 అథ్లెట్లకు ఈ రెండింటి మధ్యస్థ దృష్టి లోపం ఉంటుంది. దృష్టి లోపం ఉన్నవారి కోసం ఉద్దేశించిన అత్యంత కఠినమైన టి11 విభాగంలో, దుస్తులు, బూట్లు, బిబ్‌లకు సంబంధించిన నిబంధనలను పాటించనందున సాంకేతిక ఉల్లంఘనకు పాల్పడి, మొదట మూడవ స్థానంలో నిలిచిన రక్షిత రాజును అనర్హురాలిగా ప్రకటించడంతో, భారతదేశానికి చెందిన రవన్నీ వలసనైని కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. పురుషుల జావెలిన్ ఎఫ్ 46 ఈవెంట్‌లో రింకు భారతదేశానికి ఆ రోజు మూడవ పారా అథ్లెటిక్స్ స్వర్ణాన్ని అందించాడు. అతని సహచరుడు అజీత్ సింగ్ రజతంతో సరిపెట్టుకోగా, రింకు దేశానికి ఒకటి, రెండు స్వర్ణాలను అందించాడు. రింకు 65.11 మీటర్ల త్రోతో విసిరి స్వర్ణం కైవసం చేసుకున్నాడు, కేవలం తొమ్మిది సెంటీమీటర్ల తేడాతో అజీత్‌ను అధిగమించాడు. అజీత్ 65.02 మీటర్లు విసిరి రజతం సాధించాడు. ముగ్గురు పోటీదారులున్న ఈ బరిలో ఉన్న ఏకైక మరో పోటీదారు, ఇండోనేషియాకు చెందిన ఆర్. శక్తియోనో, 55.30 మీటర్ల త్రోతో కాంస్యం గెలుచుకున్నాడు. ఎఫ్ 46 వర్గీకరణ అనేది మోచేతికి పైన లేదా కింద ఒక కాలు తొలగించబడిన లేదా దానికి సమానమైన వైకల్యం ఉన్న అథ్లెట్ల కోసం ఉద్దేశించబడింది.